epaper.vaartha.com WWW.VAARTHA.COM fb.com/vaartha

తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

హైదరాబాద్

PUBLISHED FROM HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

5-1-2023 గురువారం సంపుటి : 28
సంచిక : 336, పేజీలు : 10+4 వెల : 6.50

# కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జి

## తాజా వివాదంలో సీనియర్లదే పైచేయి

## మాణికం ఠాగూర్ రాజీనామా.. గోవా కాంగ్రెస్‌కు బదలీ

## రాష్ట్రానికి మాణిక్‌రావు ఠాక్రే

## తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి4:** సీనియర్లు,జూనియర్ల మధ్య వివాదం సద్దుమణగక ముందే తెలంగాణ కాంగ్రెస్‌లో కీలక పరిణామాలు చోటు చేసుకున్నాయి. సీనియర్లు పై చేయి సాధించారు. జూనియర్లపై విజయం సాధించారు. ఆ క్రమంలో కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీగా ఉన్న మాణికం ఠాగూర్ ఆ బాధ్యతల నుంచి తప్పుకున్నారు. ఈ మేరకు తన పదవికి రాజీనామా చేస్తూ ఎఐసిసి జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేకు లేఖ రాశారు. ఆ వెంటనే తెలంగాణ పీసీసీ వాట్సాప్ గ్రూప్ నుంచి ఎగ్జిట్ అయ్యారు. టి కాంగ్రెస్ నేతల వాట్సాప్ గ్రూప్ నుంచి తప్పుకున్నది నిజమేనని స్పష్టం చేశారు. కానీ కారణం చెప్పలేదు. ఈ పరిణామాల నేపథ్యంలో కాంగ్రెస్ అధిష్ఠానం రంగంలోకి దిగి మాణికం ఠాగూర్ సేవలను

≫2




2లో

## దూసుకొస్తున్న కొత్త వేరియంట్

ఎక్స్ బిబి1.5పై గుబులు

## ఫాంహౌస్ కుట్ర కేసు:

# హైకోర్టులో విచారణ షురూ



**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో సంచలనం రేపిన ఫాం హౌస్ కుట్ర కేసుకు సంబంధించి సర్కారు అప్పీలుపై బుధవారం హైకోర్టులో విచారణమొదలైంది. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పిస్తూ సిబిఐకి ఇస్తూ హైకోర్టు ఇటీవలే తీర్పు వెలువరించగా దీనిపై డివిజన్ బెంచ్‌లో సర్కారు అప్పీలు చేయడం తెలిసిం దే. సర్కారు అప్పీలుపై హైకోర్టులో మొదలైన విచారణలో మొదటి రోజు అనేక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఈ సందర్భంగా సర్కారు తరపు న్యాయవాది హై కోర్టులో తన వాదనలు వినిపిస్తూ ఈ కేసులో సింగిల్ జడ్జి అనేక అంశాలను పరిగణలోకి తీసుకోలేదని తెలిపారు. సింగిల్ జడ్జి తన పరిధి దాటి ఆదేశాలు జారీ చేశారని ఆయన విన్నవించారు. ఫాం హౌస్ కుట్ర కేసును సిబిఐకి ఇవ్వడానికి సిఎం కెసిఆర్ మీడియా సమావేశాన్ని సాకుగా చూపడం ఎంతమాత్రం సరికాదని సర్కారు న్యాయవాది వాదించారు. ఒక రాజకీయ పార్టీ నేతగా, సిఎంగా తన ప్రభుత్వాన్ని అస్థిరపరిచేందుకు జరిగిన కుట్ర గురించి మాత్రమే సిఎం కెసిఆర్ మీడియా సమావేశంలో వివరాలు చెప్పారని, ఇందులో ఎలాంటి తప్పు లేదని ఆయన వాదించారు. ఎఫ్ఐఆర్, పబ్లిక్ డొమైన్‌లో వున్న అంశాలపైనే సిఎం మాట్లాడారని, ఇతర విషయాలజో లికి వెళ్లలేదని ఆయన తెలిపారు. కెసిఆర్ మాట్లాడిన మాటలు, వెల్లడించిన వివరాలు జాతీయ పార్టీని ఉద్దేశించిన రాజకీయ వ్యాఖ్యలని సర్కారు తరపు న్యాయవాది హైకోర్టుకు తెలిపారు. కాగా సిఎం కెసిఆర్ మీడియా సమావేశంలో వెల్లడించిన వివరాలు కేసు దర్యాప్తుకు ఎలాంటి సంబంధం లేదని

≫2

## కాంగ్రెస్ ధర్నాకు షరతులతో హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

2లో








బుధవారం రాజస్థాన్‌లో విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తున్న రాష్ట్రపతి ముర్ము

# విచారణ షురూ

≫ ఆయన హైకోర్టుకు విన్నవించారు. సిఎంకు సిడిలు ఎలా చేరాయన్నదనే విషయంలో మిస్టరీగా వుందని సింగిల్ జడ్జి చెప్పడం కేసుతో సంబంధంలేని అంశంగా ఆయన అభివర్ణించారు. సిఎం కెసిఆర్ వీ డియోలను బహిరంగ పరిచారు కాబట్టి సిట్ విచారణ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని అనడం ఊహాజనితని సర్కారు న్యాయవాది వాదించారు. సిఎంకు సిడిలు ఎలా చేరాయనేదానిపై న్యాయవాదులెవరూ వివరించలేదనడం పొరపాటు అని ఆయన పేర్కొన్నారు. కాగా ఈ కేసులో సిఎం కెసిఆర్ ప్రతివాదిగా లేరని, ఈ క్రమంలోనే ఆ యన తరపున ఎవరూ వాదించ లేదని సర్కారు తరపు న్యాయవాది తెలిపారు. పిటిషన్‌లో ప్రతివాదిగా లేని ముఖ్యమంత్రి వ్యాఖ్యలను పరిగణలోకి తీసుకోవడం తగ దని ఆయన అన్నారు. సిట్ ఇప్పటివరకు చేసిన దర్యాప్తును రద్దు చేయాలని పిటిషనర్లే కోరలేదని ప్రభుత్వ న్యాయవాది వాదించారు. అయితే నిందితులకు దర్యాప్తు స ంస్థలను ఎంచుకునే హక్కు వుండదని ఆయన గుర్తు చేశారు. నిందితులు తమకు పలానా దర్యాప్తు సంస్థతోనే విచారణ చేయించాలని కోరితే అలా చేయడం ఎలా కుదు రుతుందని, ఇలాంటివి ఇంతకు ముందు ఎక్కడైనా జరిగిందా అని ఆయన హైకోర్టును ప్రశ్నించారు. ఇక ఈ కేసును సిట్ నుంచి తప్పించి సిబిఐకి ఇవ్వడం అంటే కేసు విచారణ అవసరం లేదన్నట్లుగా భావించాల్సి వుంటుందని ఆయన వాదించారు. సిట్ విచారణను రద్దు చేయడానికి గల తీవ్రమైన కారణాలు, అనుమానాలకు ఎలాంటి ఆధారాలను ఇప్పటి వరకు చూపలేదని ఆయన తెలిపారు. యూ ట్యూబ్‌లో వీడియోలను పరిగణలోకి తీసుకోవడం ఎంతమాత్రం చట్టబద్దం కాదని ఆయన వాదించారు. కేంద్రంలో అధికారంలో వున్న పార్టీ...రాష్ట్రంలో అధికారంలో వున్న పార్టీకి అస్థిరపరిచే కుట్ర చేసిందనేది ఎఫ్ఐఆర్ సారాంశమని సర్కారు తరపు న్యాయవాది తెలిపా రు. ఈ కేసు విచారణను సిట్ నుంచి తప్పించి సిబిఐకి ఇవ్వడం వల్ల రాష్ట్ర పోలీసు వ్యవస్థ ఆత్మవిశ్వాసం దెబ్బతిసేలా తీర్పు వుందని ఆయన తెలిపారు. ఇక యూ ట్యూబ్‌లో వీడియోలు వుండడం వల్ల నిందితులకు నష్టం ఎలాగనేది సింగిల్ జడ్జి వివరించలేదని, కేసు తీవ్రత దృష్ట్యా దీనిపై మీడియాలో వివరంగా వార్తలు రావడం ఆశ్యర్యకరమైనదేమి కాదని, దీనిని కూడా తీవ్రమైన అంశంగా ఎలా పరిగణిస్తారని ఆయన హైకోర్టుకు తెలిపారు. వీడియోలను మీడియా బయట పెట్టడం వల్ల నిందితు లకు నష్టం కలిగిందనేది పొరపాటని ఆయన హైకోర్టుకు వివరించారు, చట్టానికి లోబడే ఈ కేసు విచారణను సిట్ చేబట్టిందని, ఇందులో నిందితులకు ఏమైనా అభ్యం తరాలు వుంటే ఛార్జిషీట్ వేశాక సవాల్ చేసుకోవచ్చని ఆయన వెల్లడించారు. దీనిపై గురువారం కూడా వాదనలు సాగనున్నాయి.

# దూసుకొస్తున్న కొత్త వేరియంట్

## ఎక్స్‌బిబి1.5పై గుబులు

**న్యూఢిల్లీ, జనవరి 4:** అమెరికా, ఇంగ్లండ్‌లలో కరోనా వేవ్‌కు కారణంగా భావిస్తున్న కొవిడ్ సూపర్‌వేరియంట్ ఎక్స్ బిబి1.5 దేశవ్యాప్తంగా విజృంభిస్తున్నట్లు తేలింది. డిసెంబరు జనవరి రెండోతేదీమధ్యలో దేశంలోనే ఈ వేరియంట్ వైరస్‌కేసులు ఆరువరకూ నమోదయ్యాయి. ఇపుడుఈవేరియంట్ తెలంగాణకు కూడా విస్తరిం చినట్లు ఆరోగ్య నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఎక్స్ బిబి1.5 ఉపవేరియంట్‌గా చెపుతున్న ఈ వైరస్ న్యూయా ర్క్‌లో గుర్తించిన జెపివిలాండ్‌సహా ఇతర జన్యుశాస్త్రవేత్తలు చెపుతూ దీనివల్ల కరోనా వేవ్స్ మరింతగాపెరు గుతాయని హెచ్చరించారు. ఎక్స్ బిబి 1.5తో అనేక ముఖ్యమయని పరివర్తనాలు పొందడంవల్ల ఇప్పటివరకూ అత్యంత రోగనిరోధకశక్తి కలిగిన వేరియంట్‌గా మారిందని చెపుతున్నారు. గతంలో ఒమిక్రాన్ వేరియంట్‌కం టే వేగంగా వ్యాప్తిచెందే శక్తివంతమైన ఉపవైరస్‌గా చెపుతున్నారు. ఎక్స్ బిబి1.5వల్ల అమెరికాలో వేలాదిగా ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. వారం వ్యవధిలోనే అమెరికాతోపాటు ఇంగ్లండ్‌లో మొత్తం 40శాతానికిపైగా కొవిడ్ వ్యాప్తికి ఈ వేరియంట్ కారణం అయిందనిశాస్త్రవేత్తలు చెపుతున్నారు. వేగంగాసోకే అవకాశం ఉన్నం దున జన్యుశాస్త్రవేత్తలు దీనిని అనధికారికంగా సముద్ర రాక్షసుడు" క్రాకెన్" అని పిలుస్తున్నారు. ఇప్పటికే చైనాలో లక్షలాదికేసులు నమోదయ్యాయి. వాస్తవ గణాంకాలను ప్రజలకు తెలినీయకపోయినా అంతర్జాతీయ శాస్త్రవిజ్ఞానసర్వేసంస్థలు చైనాలోనే ఈ వేరియంట్లు పుట్టుకు వ స్తున్నాయని నిర్బంధంగా లాక్‌డౌన్ విధించి ఇళ్లకేపరిమితంచేయడంవల్ల కూడా వేరియంట్లు మరింతపెరుగుతున్నట్లు శాస్త్రవేత్తలుగుర్తించారు

**తెలంగాణలో వ్యాప్తి..**

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి4:** అమెరికా,ఇంగ్లండ్‌లో కరోనా వేవ్‌కి కారణమైన కోవిడ్ సూపర్ వేరియంట్ ఎక్స్‌బీబీ 1.5 తెలంగాణకు చేరుకుంది. రాష్ట్రంలో ఇలాంటి కేసులు మూడింటిని గుర్తించినట్లు హైదరాబాద్‌లోని జన్యు ఆధారిత ప్రయోగశాల తెలిపింది. ఇలాంటి కేసులు దేశంలో ఇప్పటికే మహారాష్ట్ర,గుజరాత్,కర్నాటకలో వెలుగు చూడగా, తాజాగా తెలంగాణలో కూడా నమోదు కావడం అందోళన కలిగిస్తోంది. డిసెంబర్-జనవరి 2 మధ్య దేశంలో ఆరు ఎక్స్‌బీబీ 1.5 ఇన్ఫెక్షన్లు నమోదయ్యాయి. తొలిసారి ఎక్స్‌బీబీ 1.5ని న్యూయార్క్‌లో గుర్తించిన జేపీ వీలాండ్ సహా ఇతర జన్యు శాస్త్రవేత్తలు దీని గురించి చెబుతూ... ఇది వైరస్‌ను వేగంగా వ్యాప్తి చేసే వేరియంట్ అని, దీని వల్ల కరోనా వేవ్స్ మరింత పెరిగే అవకాశం ఉందని హెచ్చరించారు. ఎక్స్‌బీబీ 1.5 అనేక ముఖ్యమైన ఉత్పరివర్తనాలను పొందడం వలన ఇది ఇప్పటి వరకు అత్యంత రోగనిరోధక శక్తి కలిగిన వేరియంట్‌గా మారిందని చెబుతున్నారు. మునుపటి ఒమిక్రాన్ వేరియంట్‌ల కంటే చాలా వేగంగా వ్యాప్తి చెందగల సామర్థ్యాన్ని ఇది కలిగి ఉంది. ఎక్స్‌బీబీ 1.5 వల్ల అమెరికాలో చాలా మంది ఆసుపత్రిలో చేరాల్సి వచ్చింది. వారం వ్యవధిలోనే అమెరికాతో పాటు ఇంగ్లండ్‌లో 40శాతానికి పైగా కోవిడ్ వ్యాప్తికి ఈ వేరియంట్ కారణం అయిందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. వేగంగా సోకే అవకాశం ఉన్నందున జన్యు శాస్త్రవేత్తలు దీనిని అనధికారికంగా సముద్ర రాక్షసుడు' క్రాకెన్' అని పిలవడం ప్రారంభించారు.

## కాంగ్రెస్ ధర్నాకు షరతులతో

# హైకోర్టు గ్రీన్‌సిగ్నల్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి4:** గ్రామ పంచాయతీ నిధులు దారి మళ్లింపుపై కాంగ్రెస్ సంకల్పించిన ధర్నాకు హైకోర్టు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సర్పంచుల సమస్యలపైయ ధర్నా చౌక్ వద్ద కాంగ్రెస్ ధర్నాకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. ధర్నాకు పోలీసులు అనుమతి నిరాకరించడంతో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై బుధవారం విచారణ జరిపిన న్యాయస్థానం ధర్నాకు అనుమతి ఇచ్చింది. లంచ్ మోషన్‌లో విచారణను స్వీకరించిన ధర్మాసనం, తీర్పును వెలువరించింది. ఈ సందర్భంగా పలు షరతులను విధించింది. ఈ ధర్నాలో పాల్గొనేవారు 300 మందికి మించి ఉండకూడదని హైకోర్టు స్పష్టం చేసింది. ధర్నాలో ఎలాంటి రెచ్చగొట్టే ప్రసంగాలు చేయొద్దని పేర్కొంది. మళ్లీ సభ ఎప్పుడు నిర్వహిస్తున్నారో పోలీసులకు దరఖాస్తు చేసుకోవాలో టీపీపీసీకి తెలిపింది. సర్పంచుల సమస్యలపై కాంగ్రెస్ పార్టీ సోమవారం ఇందిరా పార్క్ వద్ద ధర్నాకు పిలుపునివ్వగా... పోలీసులు ఆ పార్టీ నేతలను ఎక్కడికక్కడ అడ్డుకున్నారు. ధర్నాకు అనుమతిలేదంటూ రేవంత్‌రెడ్డిని అరెస్ట్ చేశారు. బొల్లారం పోలీస్ స్టేషన్‌కు తరలించారు. అయితే పోలీసుల తీరుపై రేవంత్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తన ఇంటికి వచ్చి అడ్డుకోవడం ఏంటని ప్రశ్నించారు.తనపార్లమెంట్ నియోజకవర్గంలో కూడా తానుతిరగొద్దా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. తాను ధర్నా చౌక్‌కు పోతున్నానని ఎవరు చెప్పరన్న రేవంత్‌రెడ్డి.. రాష్ట్రంలో నిరసన తెలిపే హక్కు కూడా లేదా అనినిలదీశారు.టిపీసీసీహైకోర్టునుఆశ్రయించడంతో విచారణ జరిగింది. హైకోర్టు పచ్చజెండా ఊపింది.

# కాంగ్రెస్‌కు కొత్త ఇన్‌చార్జి

≫ గుర్తిస్తూ ఆయనను గోవా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా బదిలీ చేశారు. ఇదే సమయంలో తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా మాణిక్‌రావు ఠాక్రేను ఏఐసిసి నియమించింది. ఈ మేరకు ఎఐసిసి జనరల్ సెక్రటరీ కేసీ వెణుగోపాల్ ఓ ప్రకటన విడుదల చేశారు. తెలంగాణ కాంగ్రెస్ నేతల తీరుపై మాణికం ఠాగూర్ గత కొంతకాలంగా మనస్తాపంతో ఉన్నట్లు తెలుస్తోంది. నేతల మధ్య ఉన్న విభేదాలను ఆయన పరిష్కరించలేకపోయారు. వివాదం మరింత జఠిలం కావడానికి మాణికం ఠాగూర్ కూడా కారణమని సీనియర్ నేతలు ఆరోపిస్తున్నారు. వివాదం మొదలైనప్పుడు వెంటనే ఆయన స్పందించలేదు. పీసీసీకి అనుకూలంగా ఏకపక్ష నిర్ణయాలు తీసుకుంటారనేది సీనియర్ల ఆరోపణ. ఈ నేపథ్యంలో తెలంగాణ కాంగ్రెస్ పీసీసి అనుకూల,వ్యతిరేక వర్గాలుగా చీలిపోయింది.పరిస్థితి చేయి దాటిపోయే క్రమంలో ఏఐసిసి జోక్యం చేసుకుంది. పీసీసీ,సీనియర్లకు మధ్య సయోధ్య కుదిర్చేందుకు సీనియర్ నేత దిగ్విజయ్ సింగ్‌ను రాష్ట్రానికి పంపించిన విషయం తెలిసిందే. రాష్ట్ర నాయకులతో ఆయన విడివిడిగా మాట్లాడారు. ఏడాదిన్నర క్రితం పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి నియమించడంపై పలువురు సీనియర్లు తమకు ఇష్టం లేదని పేర్కొన్నారు. కానీ అధిష్ఠానం నిర్ణయాన్ని వ్యతిరేకించలేక,సర్దుకుపోలేక సతమతమవుతూ వస్తున్నట్లు వారు తెలిపారు. దీనికి తోడూ ఎఐసిసి ఇన్‌చార్జి మాణికం ఠాగూర్‌పై సీనియర్ నాయకులు భిన్నాభిప్రాయాలు వ్యక్తం చేశారు. పూర్తిగా రేవంత్‌రెడ్డికి అనుకూలంగా వ్యవహరిస్తున్నారని, తాము ఏమి సూచనలు చేసే పరిస్థితి లేదని దిగ్విజయ్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ పరిణామాలపై ఏఐసిసికి దిగ్విజయ్ నివేదిక అందజేశారు. ఈ నేపథ్యంలో గతవారం,పది రోజులుగా మాణికం ఠాగూర్ రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జి బాధ్యతల నుంచి వైదొలుగుతున్నారని ప్రచారం జరుగుతోంది. కానీ,అధికారికంగా ఎలాంటి ధృవీకరణ లేదు. ఎఐసిసి అధ్యక్షుడిగా మల్లిఖార్జున ఖర్గే ఎన్నికైనప్పుడు అన్ని రాష్ట్రాలకు సంబంధించిన రాష్ట్ర వ్యవహారాల ఇన్‌చార్జీలు ఆయనకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చేందుకు రాజీనామా లేఖలు ఇచ్చినట్లుగా తెలుస్తోంది. అయితే తాజాగా మాణికం ఠాగూర్‌ను గోవా కాంగ్రెస్ వ్యవహారాల ఇన్‌చార్జ్‌గా బదిలీ చేశారు. ఆ స్థానంలో మాణిక్‌రావు ఠాక్రేను ఇన్‌చార్జ్‌గా నియమించారు, గతంలో మహారాష్ట్ర మంత్రిగా మాణిక్‌రావు ఠాక్రే పనిచేశారు. నాలుగు సార్లు ఎమ్మెల్యేగా, ఒకసారి ఎమ్మెల్సీగా గెలిచారు.



న్యూఢిల్లీలో బుధవారం కేంద్ర మంత్రి జితేంద్రసింగ్‌తో భేటీ అయిన టాంజానియా మంత్రి జెసా జోకిమ్

# మైరాన్ మోహిత్‌కు ఒక రోజు కస్టడీ

## కృష్ణ కిశోర్ రెడ్డికి బెయిలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** హైదరాబాద్‌లో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులకు పట్టుబడ్డ టాలీవుడ్ హీరోయిన్ నేహ దేశ్‌పాండే భర్త మైరాన్ మో హిత్ ఒక రోజు పోలీసు కస్టడీ ఇస్తూ నాంపల్లి కోర్టు బుధవారం ఆదేశాలు జారీ చేసింది. టాలీవుడ్‌తో పాటు బాలీవుడ్‌కు చెందిన అనేక మంది నటులతో మోహిత్‌కు స ంబంధాలున్నాయని, తెలుగు, హిందీ సినీ రంగాలకు చెందిన అనేక మందికి మోహిత్ మాదకద్రవ్యాలను సరఫరా చేసినట్లు నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసు లకు ఆధారాలు లభించాయి. సోమవారం నాడు మోహిత్‌తో పాటు అతని మిత్రుడుగా వున్న రోడ్ నిర్మాణ కాంట్రాక్టర్ కృష్ణకిశోర్ రెడ్డిని నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వి ంగ్ అరెస్టు చేసి, మూడు గ్రాముల కొకైన్‌ను జప్తు చేయడం తెలిసిందే. అనంతరం ఈ కేసులో మరిన్ని వివరాల కోసం మోహిత్‌ను మరింత లోతుగా విచారణ చేసేందుకు తమ కస్టడీకి ఇవ్వాలని ఇతనిపై కేసు నమోదు చేసిన రాంగోపాల్ పేట్ పోలీసులు నాంపల్లి కోర్టును కోరగా దీనిపై విచారించిన కోర్టు ఇతన్ని కేవలం ఒక రోజు మాత్రమే కస్టడీకి అనుమతించింది. గురువారం ఉదయం పది గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు మోహిత్‌ను రాంగోపాల్‌పేట్ పోలీసులు అదుపులోకి తీ సుకుని విచారించనున్నారు. ఈ విచారణలో నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు కూడా పాల్గొనే వీలుంది. మోహిత్ సెల్‌ఫోన్‌లోని నంబర్ల ఆధారంగా ఇతన్ని గురువారం నాడు పోలీసులు విచారించనున్నారు. మోహిత్‌ను విచారించిన తరువాత మాదకద్రవ్యాల కేసులో మరింత మందిని పోలీసులు విచారించే వీలుంది. గత ఏ డాది గోవాకు చెందిన బడా డ్రగ్స్ స్మగ్లర్ ఎడ్విన్ అరెస్టు తరువాత తొలిసారి మోహిత్ పేరు వెలుగు చూడడం తెలిసిందే. అప్పటి నుంచి పరారీలో వున్న మోహిత్‌ను నార్కోటిక్ ఎన్‌ఫోర్స్‌మెంట్ వింగ్ పోలీసులు వ్యూహాత్మకంగా వ్యవహరించి నూతన సంవత్సర వేడుకల సందర్భంగా ఒక పబ్‌లో పట్టుకున్నారు. మోహిత్ విచారణ త రువాత హైదరాబాద్‌లో మరింత మంది డ్రగ్స్ స్మగ్లర్ల పేర్లు వెలుగు చూసే వీలుంది.

**కృష్ణ కిశోర్‌కు బెయిలు..** ఇదిలావుండగా మోహిత్‌తో పాటు అరెస్టయిన రోడ్ కాంట్రాక్టర్ కృష్ణ కిశోర్ రెడ్డికి నాంపల్లి కోర్టు బుధవారం నాడు షరతులతో కూడిన బెయిలు మంజూరు చేసింది. హైదరాబాద్ విడిచి వెళ్లరాదని, పోలీసుల విచారణకు సహకరించాలని కోర్టు ఆదేశించింది. బెయిలు మంజూరైన తరువాత అతని తరపు న్యాయవాదులు దీనికి సంబం ధించిన ప్రక్రియను వేగంగా పూర్తి చేయడంతో బుధవారం సాయంత్రం కృష్ణ కిశోర్ రెడ్డి చంచల్‌గూడ జైలు నుంచి విడుదలయ్యాడు.

## వారం - వర్జ్యం

**5-1-2023 గురువారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం, పుష్య మాసం, శుక్ల పక్షం, కార్తి పూర్వాషాఢ

చతుర్దశి రా.01-10; మృగశిర రా.09-07

వర్జ్యం తె.06-18 ల

రా.కా.మ.1-30 ల 3-00 వ

యమగండం ఉ.6-00 ల 7-30 వ

దుర్ముహూర్తం ఉ.10-00 ల 10-48 వ

మ.2-48 ల 3-36 వ

## వార్తాఫలం

**మేషం:** కుటుంబ ఖర్చులు పెరుగుతాయి. ఉద్యోగంలో ఒదుదుడుకులుంటాయి.

**వృషభం:** సంతానాభివృద్ధి సంతృప్తికరంగా ఉంటుంది. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** విందు-వినోదాల్లో పాల్గొంటారు. స్త్రీలకు శుభ యోగం.

**కర్కాటకం:** విదేశీ వస్తువులపై మక్కువ ఏర్పడుతుంది. స్త్రీలకు గృహ యోగం.

**సింహం:** శత్రువులు మిత్రులవుతారు. ఆహార, ఆరోగ్య సలహాలు పాటించండి.

**కన్య:** కుటుంబ గౌరవం పెంపొందుతుంది. క్రయ-విక్రయాలు లాభదాయకం.

**తుల:** ధార్మిక కార్యక్రమాల్లో పాల్గొంటారు. హోల్ సేల్ వ్యాపారులకు బాగుంటుంది.

**వృశ్చికం:** చిరు వ్యాపారులకు బాగుంటుంది. దేశాంతర ప్రయాణం చేస్తారు.

**ధనుస్సు:** స్థిరాస్తి కొనుగోలు చేసే సూచన. దేవాలయాలు సందర్శిస్తారు.

**మకరం:** మొండి బకాయిలు వసూలవుతాయి. కుటుంబంలో మనస్పర్థలుంటాయి.

**కుంభం:** బ్యాంకు రుణాలు తీర్చడంలో ఇబ్బందులుంటాయి. చర్చలు వాయిదా.

**మీనం:** అన్ని వ్యవహారాల్లో మీదే పై చేయి. శ్రమకు తగిన ప్రతిఫలం లభిస్తుంది.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# సోనియా గాంధీకి అస్వస్థత

## గంగారామ్ ఆసుపత్రికి తరలింపు



**న్యూఢిల్లీ, జనవరి 4:** కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీ అస్వస్థతకు గురయ్యారు. ఆమెను ఢిల్లీలోకి సర్ గంగారామ్ ఆసుపత్రికి తీసుకెళ్లారు. సోనియా కూతురు ప్రియాంకా గాంధీ ఆమెతో పాటు ఆసుపత్రికి వెళ్లారు. అయితే సాధారణ వైద్య పరీక్షల నిమిత్తమే ఆమె ఆసుపత్రికి వెళ్లారని కాంగ్రెస్ పార్టీకి చెందిన ఒక సీనియర్ నేత చెప్పారు. మరోవైపు 76యేళ్ల సోనియా గాంధీ శ్వాస తీసుకోవడంలో ఇబ్బందితో బాధపడుతున్నారని, మంగళవారం నుంచి ఆమె ఆరోగ్యం బాగోలేదని తెలిపింది. ఇంకోవైపు మంగళవారం సాయంత్రం రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర ఉత్తరప్రదేశ్‌లోకి ప్రవేశించింది. తమ తల్లికి ఆరోగ్యం బాగోలేదనే విషయం తెలిసిన వెంటనే రాహుల్, ప్రియాంక ఢిల్లీకి వచ్చారు. సోనియా అనారోగ్యంపై కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి సిద్ధరామయ్య స్పందిస్తూ, ఆమె త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. సోనియా అనారోగ్యం పాలయ్యారనే వార్తను వినడం బాధాకరమని ఆయన అన్నారు.

# ప్రజా సమస్యల కంటే పార్టీ సమస్యలు పెద్దవి కావు

## పిసిసి పీఠంపై వేరొకరని కూర్చోబెట్టినా నా భుజాలపై

## మోస్తా: పార్టీ శిక్షణా తరగతుల్లో రేవంత్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్,జనవరి4:** తనకు కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం ఆదేశాలే శిరోధార్యమని టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అన్నారు. పార్టీ ఏది ఆదేశిస్తే తాను అదే చేస్తానని చెప్పారు. టీపీసీసీ అధ్యక్ష పదవిలో ఎవరిని కూర్చోబెట్టినా వారిని తాను భుజాలపై ఎత్తుకుని మోస్తానని అన్నారు. ఈ ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు పార్టీని సిద్ధం చేయడమే లక్ష్యంగా బుధవారం బోయిన్‌పల్లిలోని గాంధీ ఐడియాలజీ సెంటర్‌లో శిక్షణా తరగతులు జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. పీసీసీ పదవిని తాను త్యాగం చేస్తే కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తుందంటే తాను ఎలాంటి త్యాగాలకైనా సిద్దమని చెప్పారు. పార్టీలోని అంతర్గత సమస్యల కంటే ప్రజా సమస్యలే తనకు ఎక్కువని అన్నారు. కెసిఆర్ పాలనలో ప్రజలు కష్టాలో కూరుకుపోయారని, పార్టీ నేతలంతా కలహాలు మాని కలిసి పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. పది పనులు చేస్తున్నప్పుడు ఒకటో,రెండో తప్పులు దొర్లడం సహజమేనని చెప్పారు. ఏపీకి వెళతానంటున్న కెసిఆర్ పోలవరం ప్రాజెక్టుపై తన స్టాండ్ ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. పోతిరెడ్డిపాడు రాయలసీమ లిఫ్ట్‌పై కెసిఆర్ ఎటువైపు ఉంటారని ప్రశ్నించారు. కృష్ణా,గోదావరి జలాల విషయంలో కెసిఆర్ ఏ రాష్ట్రానికి అనుకూలంగా ఉంటారని అడిగారు. కెసిఆర్‌కు తెలంగాణ ప్రజల సంక్షేమం ముఖ్యం కాదని, ఆయనకు



బుధవారం కాంగ్రెస్ శిక్షణా తరగతుల్లో రేవంత్, భట్టి తదితరులు

స్వప్రయోజనాలే ముఖ్యమని అన్నారు. ప్రజా సంక్షేమం పట్టని కెసిఆర్‌ను తెలంగాణ ప్రజలు ఎందుకు నమ్మాలని ప్రశ్నించారు. బారత్ జోడో యాత్రకు కొనసాగింపుగా తెలంగాణలో చేపట్టనున్న హాథ్ సే హాథ్ జోడో అభియాన్ ప్రణాళికపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఏ పార్టీలో ఉన్నా కెసిఆర్‌కు వ్యతిరేకంటా పోరాడాను,వందకు పైగా కేసులు పెట్టినా భయపడలేదు. నేను ఏనాడూ కెసిఆర్ నీడను కూడా తాకలేదు అని పేర్కొన్నారు. అధికారం కోసం ప్రజల మధ్య విద్వేషాలు రెచ్చగొడుతున్న బిజెపి పాలనకు వ్యతిరేకంగా రాహుల్ భారత్ జోడో యాత్ర చేస్తున్నారని తెలిపారు.

SINGAM KUIL RED WEDNESDAY
DrawDate on:04/01/23

DAY - SINGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 567865
2nd Prize Rs.7000/- 17689
3rd Prize Rs.3500/-
03441 39614 41233 46868 49793
52500 69260 91150 92347 99156
4th Prize Rs.200/-
0227 1504 2172 4422 4970 5339 5430
6000 7393 9145
5th Prize Rs.100/-
0168 0373 0539 0638 2091 2488 4492
4541 9037 9434
6th Prize Rs.50/-
0004 1195 2716 4285 5980 7942 9078
0120 1294 2754 4362 6281 7969 9147
0121 1321 3090 4374 6562 8065 9270
0160 1562 3191 4766 6573 8095 9320
0288 1592 3251 4901 6761 8280 9506
0576 1683 3388 5039 6977 8499 9583
0626 1816 3404 5162 7040 8517 9669
0673 2050 3412 5224 7067 8556 9754
0721 2053 3418 5445 7070 8591 9776
0780 2306 3584 5693 7299 8636 9917
0910 2355 3738 5704 7497 8644
0924 2427 4020 5734 7675 8667
1088 2548 4133 5762 7719 8695
1106 2645 4182 5826 7856 8847
1188 2702 4229 5920 7874 9034

DAY - KUIL SERIES Dr No:168
1st Prize Rs.100000/- 858892
2nd Prize Rs.7000/- 12733
3rd Prize Rs.3500/-
05939 11864 19761 19918 24599
26111 30274 62104 63132 96718
4th Prize Rs.200/-
2224 2395 2810 3769 4030 7417 8478
9126 9160 9609
5th Prize Rs.100/-
0261 2676 3295 4620 5197 5446 6331
6682 6787 8443
6th Prize Rs.50/-
0013 1910 3364 4578 5938 7214 8876
0147 1998 3452 4591 6079 7334 8933
0358 2016 3525 4597 6115 7732 9235
0594 2171 3624 4722 6151 7788 9290
0596 2321 3752 4734 6239 7793 9602
0862 2454 3817 4826 6295 7797 9684
1251 2467 4032 4930 6382 7905 9830
1438 2640 4036 4932 6610 7988 9853
1532 2742 4076 5252 6633 8097 9856
1654 2805 4127 5295 6823 8474 9985
1661 2807 4237 5715 6837 8607
1676 2859 4274 5822 6930 8623
1750 2870 4359 5849 6961 8721
1805 3270 4467 5857 7040 8723
1868 3304 4483 5924 7059 8743

ROSA DEER PEARL WEDNESDAY
DrawDate on:04/01/23

DAY - ROSA SERIES Dr No:168
1st Prize Rs.100000/- 134753
2nd Prize Rs.7000/- 83707
3rd Prize Rs.3500/-
08012 32339 34925 35875 45318
54036 57084 94270 98586 98847
4th Prize Rs.200/-
0616 0973 0977 0996 2664 3171 3889
4370 5986 6700
5th Prize Rs.100/-
0244 1248 3649 4696 7677 7802 7896
8663 8920 9570
6th Prize Rs.50/-
0029 1086 3160 4524 5790 7686 9063
0085 1273 3309 4548 6003 7818 9145
0090 1314 3391 4570 6072 8200 9147
0149 1515 3551 4652 6122 8366 9247
0204 1543 3611 4756 6359 8390 9263
0285 1640 3634 4860 6531 8412 9278
0456 1849 3636 4988 6701 8488 9431
0711 2302 3696 5073 6723 8495 9647
0712 2373 3743 5196 7078 8540 9837
0760 2529 3858 5354 7174 8632 9885
0787 2680 3923 5496 7240 8687
0826 2739 4271 5574 7355 8816
0898 2933 4279 5620 7559 8851
0928 3047 4357 5681 7643 8903
1080 3144 4506 5743 7648 8959

DAY - DEER SERIES Dr No:168
1st Prize Rs.100000/- 482346
2nd Prize Rs.7000/- 87661
3rd Prize Rs.3500/-
01956 19068 25757 25954 35528
42507 50200 55553 69594 82198
4th Prize Rs.200/-
0774 3402 3844 3993 4347 5525 6445
7110 7767 8778
5th Prize Rs.100/-
0884 1800 1849 2369 2871 4552 6562
6673 7279 8965
6th Prize Rs.50/-
0177 2073 3561 4462 6386 7124 9256
0249 2155 3572 4671 6460 7298 9410
0414 2173 3726 5184 6519 7340 9416
0444 2241 3761 5341 6620 7440 9584
0447 2305 3863 5480 6729 7460 9630
0545 2400 4095 5696 6785 7685 9698
0713 2495 4105 5701 6787 7689 9709
0851 2636 4193 5752 6891 7844 9757
0872 2642 4198 5978 6948 8296 9895
1005 2758 4252 5992 6963 8460 9954
1230 2841 4254 6084 6964 8484
1292 3109 4281 6106 7079 9114
1396 3130 4333 6181 7089 9136
1682 3365 4356 6185 7114 9173
2029 3485 4430 6350 7121 9208

THANGAM VAIRAM FORTUNE WEDNESDAY
DrawDate on:04/01/23

DAY - THANGAM SERIES Dr No:168
1st Prize Rs.100000/- 249639
2nd Prize Rs.7000/- 57130
3rd Prize Rs.3500/-
11605 16486 17327 37632 40209
41249 42179 72084 80908 94480
4th Prize Rs.200/-
0483 0643 0932 1069 2984 3596 6937
7062 7163 7240
5th Prize Rs.100/-
2449 3986 4555 4621 5598 6760 7639
9040 9203 9234
6th Prize Rs.50/-
0035 1388 3154 4379 5339 7471 8963
0124 1410 3165 4416 5347 7550 9133
0136 1542 3244 4629 5502 7620 9246
0179 1568 3530 4751 5575 7631 9287
0198 1639 3550 4951 5774 7721 9571
0218 1703 3569 4957 5922 7818 9595
0233 2145 3634 5015 6138 7917 9675
0871 2163 3735 5031 6338 7986 9691
1049 2241 3937 5077 6548 8086 9913
1057 2403 3945 5127 6593 8177 9936
1110 2413 3949 5181 6612 8312
1168 2507 4071 5221 6690 8357
1188 2654 4088 5258 7009 8485
1298 2732 4221 5272 7060 8791
1383 3016 4248 5279 7232 8872

DAY - VAIRAM SERIES Dr No:27
1st Prize Rs.50000/- 513627
2nd Prize Rs.7000/- 72012
3rd Prize Rs.3500/-
13310 38026 41245 43374 52284
61125 68024 69527 89924 93392
4th Prize Rs.200/-
1281 2807 3151 5078 5350 6854 7863
8548 9425 9434
5th Prize Rs.100/-
0046 0367 3171 3460 4770 4825 7677
7793 8147 8214
6th Prize Rs.50/-
0089 1537 2799 4127 5490 7501 9335
0276 1598 2803 4171 5548 7692 9392
0356 1661 2854 4188 5604 7713 9400
0533 1665 2949 4289 6079 7998 9458
0602 1757 2979 4324 6147 8086 9496
0713 1777 2999 4492 6219 8283 9521
0806 1823 3088 4596 6221 8323 9645
0939 1871 3180 4752 6335 8388 9657
1079 2139 3219 4757 6764 8404 9797
1205 2173 3517 4893 6765 8571 9865
1216 2223 3735 5030 7053 9095
1274 2294 3815 5105 7070 9161
1345 2350 3931 5207 7100 9171
1359 2626 3939 5217 7106 9198
1527 2757 4100 5428 7135 9248

NALLANERAM MANI FORTUNE WEDNESDAY
DrawDate on:04/01/23

DAY - NALLANERAM SERIES Dr No:168
1st Prize Rs.50000/- 678258
2nd Prize Rs.7000/- 23989
3rd Prize Rs.3500/-
03913 35545 36115 41304 47106
65544 66091 74374 76526 77217
4th Prize Rs.200/-
2900 3269 4415 5612 6459 7899 8256
9657 9752 9925
5th Prize Rs.100/-
0643 0864 0980 3901 3991 4091 6437
9171 9508 9602
6th Prize Rs.50/-
0286 1678 2687 4883 6180 7598 8976
0353 1855 2703 5000 6317 7619 8999
0475 2026 2797 5004 6363 7683 9019
0695 2035 2872 5043 6394 7749 9107
1015 2075 3080 5126 6413 7800 9124
1046 2081 3230 5289 6593 7822 9297
1124 2134 3282 5404 6606 7849 9357
1167 2206 3370 5434 6647 8009 9468
1174 2294 3416 5672 6731 8024 9502
1261 2364 4020 5696 6843 8245 9690
1274 2378 4360 5845 6981 8339
1388 2437 4488 5886 7146 8371
1537 2510 4629 5941 7160 8466
1626 2617 4670 6098 7594 8599
1638 2672 4715 6121 7595 8644

DAY - MANI SERIES Dr No:27
1st Prize Rs.50000/- 338564
2nd Prize Rs.7000/- 16348
3rd Prize Rs.3500/-
18072 34413 50980 73531 78562
83747 91437 94629 94917 95186
4th Prize Rs.200/-
2060 2811 3873 4135 5419 6058 7620
8622 9208 9297
5th Prize Rs.100/-
0387 0761 0971 2238 3192 3305 3602
6946 8048 9345
6th Prize Rs.50/-
0017 2075 3130 4958 6064 8035 9453
0092 2352 3137 4983 6391 8084 9564
0094 2424 3331 5167 6541 8333 9619
0190 2468 3360 5208 6765 8385 9636
0304 2511 3389 5378 6893 8407 9662
0421 2593 3486 5421 6925 8415 9736
0696 2610 3583 5562 6931 8788 9760
0705 2641 3755 5589 7155 8794 9818
0781 2787 3840 5603 7230 8937 9876
0868 2796 3856 5625 7299 9020 9902
1053 2860 3928 5705 7475 9043
1064 2960 3962 5762 7565 9064
1068 2969 4237 5805 7592 9135
1166 2970 4276 5964 7706 9277
1410 3079 4863 6045 7933 9330

KUMARAN VISHNU STAR WEDNESDAY
DrawDate on:04/01/23

DAY - KUMARAN SERIES Dr No:168
1st Prize Rs.50000/- 146761
2nd Prize Rs.7000/- 29690
3rd Prize Rs.3500/-
17242 26797 41391 44361 57477
69983 83503 88220 88960 90988
4th Prize Rs.200/-
0008 0339 0420 0953 3099 3393 3480
5012 7095 7517
5th Prize Rs.100/-
0402 0470 0509 2453 5102 5968 6503
8486 8621 9837
6th Prize Rs.50/-
0042 1795 3013 4946 6458 7801 9154
0180 1828 3122 4956 6476 7815 9229
0291 1854 3382 5031 6528 7833 9286
0543 1861 3604 5081 6724 7933 9405
0565 2171 3786 5092 7083 7954 9481
0653 2185 3802 5292 7159 8009 9575
0750 2210 4040 5401 7219 8079 9587
0939 2292 4071 5541 7307 8080 9643
0979 2495 4163 5663 7324 8178 9866
0987 2501 4279 5669 7374 8211 9939
1107 2523 4531 5741 7403 8290
1273 2563 4625 5867 7433 8703
1555 2676 4629 6214 7620 8920
1751 2773 4742 6378 7758 9032
1752 2976 4943 6386 7794 9132

DAY - VISHNU SERIES Dr No:168
1st Prize Rs.50000/- 957362
2nd Prize Rs.7000/- 36646
3rd Prize Rs.3500/-
16598 30487 32772 36437 60836
61869 65527 66525 78723 83655
4th Prize Rs.200/-
0253 0264 3242 5669 5978 5990 6630
6825 7047 9872
5th Prize Rs.100/-
0623 0656 0841 2392 2629 5896 5979
7530 8025 9866
6th Prize Rs.50/-
0066 1710 2910 4380 5666 7888 8807
0322 1780 3059 4381 6082 7919 8821
0593 1966 3090 4395 6157 7957 8906
0643 2012 3212 4396 6361 8005 8978
0739 2031 3651 4404 6453 8033 9086
0741 2135 3733 4472 6508 8147 9129
0814 2147 3786 4520 6554 8192 9718
1105 2153 3796 4889 6663 8212 9843
1237 2158 3948 4982 6732 8349 9966
1254 2232 4060 5276 6815 8402 9993
1313 2266 4229 5311 6871 8492
1337 2371 4271 5373 6963 8534
1454 2536 4295 5374 7261 8673
1656 2547 4347 5493 7552 8774
1684 2806 4357 5517 7800 8786

SWARNALAXMI LION EMERALD WEDNESDAY
DrawDate on:04/01/23

SWARNALAXMI SERIES Dr No:168
1st Prize Rs.50000/- 546718
2nd Prize Rs.7000/- 79614
3rd Prize Rs.3500/-
13619 24522 35939 46317 57419
57880 68295 79144 81241 92745
4th Prize Rs.200/-
0527 2517 3748 4196 4644 4675 7324
7960 8069 8790
5th Prize Rs.100/-
1126 3766 4397 4661 5502 6443 6624
7809 9162 9171
6th Prize Rs.50/-
0060 1283 2801 4628 5963 7580 9038
0128 1327 2805 4692 6052 7718 9133
0160 1580 3082 4970 6193 7900 9178
0307 1754 3157 5043 6257 8149 9190
0327 1765 3297 5077 6552 8163 9313
0378 1794 3430 5126 6789 8291 9337
0409 1851 3533 5143 6858 8363 9363
0783 1982 3917 5156 6859 8489 9429
0808 2113 3968 5171 6925 8493 9802
0890 2115 3991 5324 6980 8603 9967
0934 2259 4281 5636 7190 8743
0993 2541 4322 5648 7254 8771
1104 2720 4469 5713 7373 8847
1156 2769 4551 5718 7463 8949
1200 2783 4577 5815 7529 9009

DAY - LION SERIES Dr No:27
1st Prize Rs.50000/- 967957
2nd Prize Rs.7000/- 91476
3rd Prize Rs.3500/-
12329 23307 23959 34743 45420
45982 56735 67444 78353 89298
4th Prize Rs.200/-
4589 5577 5965 6521 6966 7040 8542
8701 8921 9201
5th Prize Rs.100/-
0149 2950 3026 4318 4368 5075 6336
6819 8261 9465
6th Prize Rs.50/-
0032 1630 2769 4092 5766 7955 9248
0302 1791 2805 4285 6096 8051 9414
0349 1961 2909 4381 6342 8097 9423
0845 1962 3149 4423 6412 8127 9496
1036 2102 3194 4425 6680 8199 9531
1141 2105 3255 4470 6974 8256 9561
1177 2108 3358 4547 6990 8271 9596
1194 2120 3508 4563 7045 8293 9622
1268 2268 3639 4704 7106 8434 9824
1360 2271 3701 5251 7256 8479 9832
1427 2406 3863 5351 7262 8628
1501 2502 3882 5473 7354 8858
1573 2576 3900 5519 7658 8861
1579 2586 3916 5521 7725 8892
1612 2604 4012 5736 7779 9181

## తెలంగాణ రోడ్డు ప్రాజెక్టులను వేగవంతం చేయండి

### కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీని కోరిన కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి, సానుకూలంగా స్పందించిన మంత్రి

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణ జాతీయ రహదారుల ప్రాజెక్టు పురోగతిపై చర్చించేందుకు కేంద్ర రోడ్డు, ఉపరితల రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారితో కేంద్ర సాంస్కృతికి, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి జి.కిషన్‌రెడ్డి బుధవారం సమావేశం అయ్యారు. తెలంగాణలో ఇప్పటి వరకు అమలులో ఉన్న వివిద జాతీయ రహదారుల ప్రాజెక్టులతో పాటు ప్రతిష్టాత్మకమైన రీజినల్ రింగ్‌రోడ్డు ప్రాజెక్టు పనులను వేగవంతం చేయాలన్నారు. దీంతోపాటు రాష్ట్రానికి సంబంధించి ఇతర జాతీయ రహదారుల ప్రాజెక్టు గురించి చర్చించారు. కిషన్‌రెడ్డి చేసిన విజ్ఞప్తికి నితిన్‌గడ్కరి సానుకూలంగా స్పందించారు. ప్రాజెక్టుల పురోగతిపై నఅధికారులకు అవసరమైన ఆదేశాలు జారీ చేశారు.

## రంగారెడ్డి జిల్లా ల్యాండ్ పార్సెల్‌కు మంచి ఆదరణ

### హెచ్‌ఎండిఏ తొలి ప్రీబిడ్ మీటింగ్ సక్సెస్

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** రంగారెడ్డి జిల్లా పరిధిలోని 13 ల్యాండ్ పార్సెల్ విక్రయానికి వీలుగా హెచ్‌ఎండిఏ ప్రీబిడ్ సమావేశం నిర్వహించింది. బుధవారం బేగంపేట టూరిజం ప్లాజా హోటల్లో నిర్వహించిన ప్రీ బిడ్ సమావేశం విజయవంతం అయిందని అధికారులు తెలిపారు. దాదాపు 100 మంది ఔత్సాహికులు, పలు రియాల్టీ కంపెనీల ప్రతినిధులు ఈ సమావేశానికి హాజరై ఆయా ప్రాంతాల ల్యాండ్ పార్సిల్ గురించి అడిగి తెలుసుకోవడంతో పాటు వారి సందేహాలను అనుమానాలు అడిగి నివృత్తి చేసుకున్నారు. ఈ ప్రీబిడ్ సమావేశానికి హెచ్‌ఎండిఏ సెక్రటరీ చంద్రయ్య, ఎస్టేట్ ఆఫీర్ గంగాధర్, హెచ్‌ఎండిఏ చీఫ్‌ప్లానింగ్ అధికారి గంగాధర్, రంగారెడ్డి జిల్లా ఆర్‌డిఓ చంద్రకళ తో పాటుకేంద్ర ప్రభుత్వ రంగసంస్థ ఎంఎస్‌టిసి ప్రతినిధులు హాజరు అయ్యారు. ఈ సందర్భంగా హెచ్‌ఎండిఏ సెక్రటరీ చంద్రయ్య, ఎస్టేట్ అధికారి గంగాధర్‌లు ల్యాండ్ పార్సెల్ ఉన్న ప్రాంతాలు వాటి ప్రాధాన్యతలను వివరించారు. లాండ్ పార్సెల్ కొనుగోలుకు జనవరి 16వ తేది సాయంత్రం ఐదు గంటల వరకు రిజిస్ట్రేషన్ చేసుకునే సదుపాయం ఉందన్నారు. రిజిస్ట్రేషన్ చేసుకున్న వారికి 17వ తేది ఈఎండి చెల్లించాలని, అలా చెల్లించిన వారు ఈనెల 18వ తేదీన ఈ వేలంలో పాల్గొనే అవకాశం ఉంటుందన్నారు.



సమావేశంలో పాల్గొన్న అరవింద్‌కుమార్, ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ప్రతినిధులు

## ఫిబ్రవరి 11నుంచి నగరంలో ఫార్ములా ఇ వరల్డ్ ఛాంపియన్‌షిప్

### ప్రపంచ వేదికగా నిలుస్తున్న హైదరాబాద్

### ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్

**హైదరాబాద్(గచ్చిబౌలి), జనవరి 4 ప్రభాతవార్త:** ప్రపంచ స్థాయి ఫార్ములా ఈ రేసింగ్‌కు హైదరాబాద్ మరోసారి వేదికగా నిలువనుంది. ఏబీబీ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌కు ఫిబ్రవరిలో నగరం వేదిక కానుంది. దేశంలోనే మొదటి సారిగా నిర్వహిస్తున్న ఏబిబి ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ ఫిబ్రవరి 11వ తేదీ నుంచి నగరంలో ప్రారంభం కానుంది. ఈమేరకు నిర్వాహకులు బుధవారం నగరంలోని మాదాపూర్ హైటెక్స్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈ సందర్భంగా ఈ రేసుకు సంబంధించిన టిక్కెట్లను తెలంగాణ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అరవింద్‌కుమార్ చేతుల మీదుగా విడుదల చేశారు. అనంతరం అరవింద్‌కుమార్‌తో పాటు నిర్వాహకులు మాట్లాడుతూ భారతదేశంలోనే మొదటి ఏబిబి ఎఫ్ఐఏ ఫార్ములా ఈ వరల్డ్ ఛాంపియన్‌షిప్ రేసిగ్ నగరంలో ఫిబ్రవరి 11వ తేదీ నుంచి కొనసాగుతుందన్నారు. ఈ ప్రిక్స్ రేస్ ట్రాక్ వేదికగా నిర్వహించనున్న ఈ ఛాంపియన్‌షిప్‌లో ప్రపంచంలోనే అత్యంత వేగవంతమైన, తేలికైన, శక్తివంతమైన ఎలక్ట్రిక్ రేస్ కారు జెన్-3 ఛాంపియన్‌షిప్‌లో పాల్గొంటున్నాయని తెలిపారు. ప్రపంచంలోనే దిగ్గజ మోటార్ స్పోర్ట్స్ మెక్‌లారెన్, మసెరటి వంటి సంస్థలు హైదరాబాద్ ఈ గ్రిడ్‌లో మొదటిసారిగా పాల్గొననున్నాయన్నారు. పోర్షే, జాగ్వార్, నిస్సాన్‌లతో 22 మంది డ్రైవర్లు పోటీపడనున్నారని అన్నారు. ఈ ఛాంపియన్‌షిప్‌కు సంబంధించిన టిక్కెట్లను అసెక్స్ జెన్ వెబ్‌సైట్‌లో, బుక్ మై షోలో అందుబాటులో ఉన్నాయని నిర్వాహకులు తెలిపారు. అరవింద్ కుమార్ మాట్లాడుతూ భారతదేశంలో నిర్వహిస్తున్న మొట్టమొదటి ఫార్ములా ఈ ప్రపంచ ఛాంపియన్‌షిప్‌కు హైదరాబాద్ వేదికగా నిలువడం అభినందనీయమన్నారు. ఈ రేసు కోసం నిర్వాహకులు హైదరాబాద్‌ను ఎంపిక చేయడంపై ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ప్రపంచ వేదికగా హైదరాబాద్ నిలుస్తుందని, నగరం వేగంగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ సందర్భంగా ఈ రేసింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్ టిక్కెట్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఫెడరేషన్ ఆఫ్ మోటార్ స్పోర్ట్స్ క్లబ్స్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు అక్బర్ ఇబ్రహీం, ఏస్ నెక్స్ట్ జెన్ వ్యవస్థాపకులు అనీల్ చలమలశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## నిమ్స్‌లో 132 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి అనుమతి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** రాష్ట్రంలో వైద్య విద్య పూర్తి చేసిన డాక్టర్లకు ప్రభుత్వం శుభవార్త వినిపించింది. నిజాం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (నిమ్స్)లో 132 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టుల భర్తీకి ప్రభుత్వం అనుమతించింది. ఈ మేరకు ఆర్థిక శాఖ స్పెషల్ సిఎస్ కె.రామకృష్ణా రావు బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ పోస్టులను డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ పద్ధతిలో భర్తీ చేయనున్నారు. ఈ ఉద్యోగాల భర్తీకి సంబంధించిన నోటిఫికేషన్ త్వరలోనే వెలువడనుంది. క్యాడర్ వారీగా ఖాళీలు,రోస్టర్ పాయింట్లు,అర్హతల ఆధారంగా అభ్యర్థులను నిమ్స్‌లో అసిస్టెంట్ ప్రొఫెసర్లను ఎంపిక చేయనున్నారు.



ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో పేరుపొందిన చిన్నారిని అభినందిస్తున్న ఎమ్మెల్యే మాణిక్‌రావు

## ఇండియా బుక్ ఆఫ్ రికార్డ్సులో చిన్నారి బుడతడు

### ఏకకాలంలో 5వందల ప్రశ్నలకు సమాధానాలు

### చిన్నారిని అభినందించిన ఎమ్మెల్యే మాణిక్‌రావు

**ఝరాసంగం, జనవరి 4, ప్రభాతవార్త:** ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చిన్నారి బుడతడి పేరు నమోదయింది. మండలంలోని జీర్లపల్లి గ్రామానికి చెందిన సంగమేష్, స్వప్నల చిన్నారి మాస్టర్ గగన్ బీరంగూడలోని ఓ ప్రయివేటు పాఠశాలలో విద్యను అందుకుంటున్నాడు. పాఠశాలలో నిర్వహించిన ఓ కార్యక్రమంలో మాస్టర్ గగన్ ఏక కాలంలో సంధించిన 5వందల ప్రశ్నలకు సమాధానాలను ఏకకాలంలో చెప్పడంతో ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో చిన్నారి గగన్ పేరును నమోదు చేశారు. విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్‌రావు తన మండలానికి చెందిన చిన్నారి ఇండియా బుక్ ఆఫ్ రికార్డులో పేరు సంపాదించడం ఆనందంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. చిన్నారిని అభినందించడంతో పాటు చిన్నారి తల్లిదండ్రులను శాలువాతో సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు హనుమన్న పాటిల్, జీర్లపల్లి బిఆర్ఎస్ కమిటి అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, నాయకులు నాగిశెట్టి తదితరులు పాల్గొన్నారు.

## జి-20 సమావేశాల సన్నద్ధతపై

# మంత్రి కిషన్‌రెడ్డి సమీక్ష

### ప్రజల భాగస్వామ్యం ఉండేలా కార్యక్రమం నిర్వహణ జరగాలి

### సమావేశానికి హాజరైన కోఆర్డినేటర్ అమితాబ్‌కాంత్, సచివాలయ అధికారులు

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** ప్రతిష్టాత్మకమైన జి-20 సమావేశాలకు నేతృత్వం వహిస్తున్న భారతదేశం అందుకు తగ్గట్లుగానే ఈ సమావేశాల నిర్వహణకు ప్రత్యేకమైన కార్యాచరణతో ముందుకెళ్తోంది. ఇందులో భాగంగా కేంద్ర సంస్కృతిక, పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ కిషన్‌రెడ్డి, తన పరిధిలోని మూడుమంత్రిత్వ శాఖల్లో జి-20 సమావేశాల సన్నద్ధతపై బుధవారం సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి జి-20 షెర్పా అమితాబ్ కాంత్ సచివాలయం అధికారులు, మూడు మంత్రిత్వశాఖల కార్యదర్శులు ఉన్నతాధికారులు పాల్గొన్నారు. ఈ సమీక్ష సమావేశంలో భాగంగా జి-20 దేశాలకు ప్రతినిధులు, అధికారులు పాల్గొనే వర్కింగ్ గ్రూప్స్ సమావేశాలు జరిగే ప్రాంతాలు, ఆ ప్రాంతాల్లో జరుగుతున్నఏర్పాట్లు, ఆ కేంద్రాల వద్ద సాంస్కృతిక శాఖ ఆధ్వర్యంలో భారతీయ సంస్కృతి- సంప్రదాయాలను ప్రతిబింబించే వివిధ కార్యక్రమాల నిర్వహణ, తదితర అంశాలకు సంబంధించి అధికారులు



ప్రజెంటేషన్ ద్వారా కేంద్ర మంత్రికి వివరించారు.

అటు పర్యాటక శాఖ అధికారులు కూడా వర్కింగ్ గ్రూప్ సమావేశాలు జరిగే ప్రాంతాల్లో అతిథుల కోసం చేపడుతున్న ప్రత్యేక ఏర్పాట్లు, దేశీయ, అంతర్జాగీయ పర్యాటకాన్ని ప్రోత్సహించే లక్ష్యంతో చేస్తున్న ఏర్పాట్లను వివరించారు. జి-20 సమావేశాల మొదటి విడత కార్యక్రమాలు జరుగుతున్న ఈశాన్య రాష్ట్రాల్లో ఈ దిశగా చేపడుతున్న ఏర్పాట్లపై కూడా అధికారులు ప్రజెంటేషన్ ఇచ్చారు. ఈశాన్య రాష్ట్రాల ప్రతినిధులు కూడా తమ రాష్ట్రాల్లో సన్నద్ధతతను సమావేశంలో వివరిం చారు. అనంతరం కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి మాట్లాడుతూ ఈశాన్య రాష్ట్రాల్లో పర్యాటకం, అక్కడి సాంస్కృతిక వైవిధ్యతతకు అవసరమైన గుర్తింపు అందించేందుకు జి-20 సమావేశాలను సద్వని యోగం చేసుకోవాలన్నారు. సాంస్కృతిక పర్యాటక శాఖలకు సంబందించిన, ఈశాన్య రాష్ట్రాల్లో జరుగుతున్న జి-20 సమావేశాల్లో ప్రజల భాగస్వామ్యం విషయంలో ప్రత్యేకమైన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ఆధునిక వసతులతో పాటు ప్రతిచోట భారతీయత ప్రతిబింబిచేలా కార్యక్రమాలు ఉండాలన్నారు.

## ఫిబ్రవరి 24న సినీ నిర్మాతల మండలికి ఎన్నికలు

### ఎన్నికలు జరపడం లేదని అధ్యక్షుడిపై ఆగ్రహం

### రసాభాసగా తెలుగుచిత్ర నిర్మాతల మండలి సమావేశం

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** ఎన్నికలు జరిపే విషయం ఒక కొలిక్కి వచ్చింది. నిర్మాత మండలికి ఫిబ్రవరి 24వ తేదీన ఎన్నికలు జరిపేందుకు ఎట్టకేలకు అంగీకరించినట్లు సమాచారం. హైదరాబాద్‌లో బుధవారం తెలుగు చలన చిత్ర నిర్మాల మండలి (ప్రొడ్యూసర్స్ కౌన్సిల్) సమావేశం జరిగింది. తెలుగు చలన చిత్ర మండలికి ఎన్నికలు నిర్వహించకపోవడంపై ఈ సమావేశంలో పలువురు నిర్మాతలు ప్రస్తుత అధ్యక్షులు సి కల్యాణ్ నేతృత్వంలోని కమిటీపై ఆగ్రహాలు వ్యక్తం చేశారు. ఈ సమావేశం రసాభాసగా జరిగింది. ప్రస్తుత పాలక వర్గం పదవీ కాలం ముగిసినప్పటికీ ఎన్నికలు నిర్వహించడం లేదని మండలి సభ్యులైన పలువురు నిర్మాతలు కల్యాణ్ తదితరులపై విమర్శలు చేస్తూ మండిపడ్డారు. పదవీ కాలం ముగిసినా నిర్మాతల మండలి ఎన్నికలు నిర్వహించడం లేదని ఆందోళనకు దిగారు. నిర్మాతల మండలి ఎన్నికలు రెండేళ్లకు ఒకసారి జరగాల్సి ఉన్నా కానీ గత 5 ఏళ్లుగా ఈ ఎన్నికలు జరగకపోవడంతో పలువురు నిర్మాతలు వెంటనే ఎన్నికలు నిర్వహించాలంటూ డిమాండ్ చేశారు. ఎన్నికలు నిర్వహించాలంటూ కల్యాణ్‌తో వాగ్వాదానికి దిగారు. ఇప్పటి వరకూ కరోనా వైరస్ కారణంగా ఎన్నికలు నిర్వహించలేకపోయామని అధ్యక్షులు కల్యాణ్ తెలిపారు. ఇప్పుడు అంతా బాగానే ఉంది కదా మరి ఎన్నికలు ఎందుకు జరపడ లేదని పలువురు నిర్మాతలు నిలదీశారు. దీంతో కల్యాణ్, నిర్మాతల మండలి సభ్యుల మధ్య కొంత వాగ్వాదం జరిగి ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. ఈ మొత్తం వ్యవహారాన్ని ఒక సభ్యుడు వీడియో తీయగా, అతనిపై అధ్యక్షుడు కల్యాణ్ అసహం వ్యక్తం చేశారు. దీంతో వీరిద్దరి మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. నువ్వే పనికిమాలిన సభ్యుడవని ఒక రంటే, నువ్వే పనికిమాలిన అధ్యక్షుడివి అంటూ ఒకరిపై ఒకరు దుమ్మెత్తిపోసుకున్నారు. ఒక దశలో అధ్యక్షుడు తీవ్ర ఆవేశంతో తనతో వాదన వేసుకున్న రవి చంద్‌ను బయటకు పోవాలని వ్యాఖ్యానించారు. దీనికి తాను మండలిలో సభ్యుడినని, నువ్వెవరు పొమ్మనడానికని వ్యాఖ్యానించారు. ఈ గందరగోళం మధ్య సర్వ సభ్య సమా వేశాన్ని అర్థంతరంగా ఆపివేశారు. అలాగే ఎన్నికలు నిర్వహించేంత వరకూ రిలే నిరాహార దీక్షలు చేస్తామని కొందరు నిర్మాతలు హెచ్చరించారు. ఈ పరిణామాల నేపధ్యంలో ఫిబ్రవరి 26వ తేదీన ఎన్నికలు జరిపేందుకు ఎట్టకేలకు అధ్యక్షులు కల్యాణ్ నిర్ణయం తీసుకున్నట్లు తెలియవచ్చింది.

## ట్రై కమిషనరేట్లలో కొలువు తీరనున్న కొత్త ఐపిఎస్‌లు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** జంట నగరాలు, శివారు ప్రాంతాలను కలుపుకుని వున్న హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీసు కమిషనరేట్లలో కొత్త ఐ పిఎస్ అధికారులు కొలువు తీరనున్నారు. మంగళవారం రాత్రి జరిగిన ఐపిఎస్ అధికారుల భర్తీలో భాగంగా కొత్తవారి నియామకాలు జరిగాయి. ఇందులో మొదటగా సి టీ శాంతి భద్రతల అదనపు కమిషనర్‌గా నియమితులైన విక్రం సింగ్ మాన్ గురించి చెప్పాలి. ఆయన కొన్ని నెలలుగా ఇదే పోస్టింగ్‌లో అటాచ్‌గా వుండగా ఇప్పుడు పూ ర్తి స్థాయిలో నియమితులయ్యారు. దీని తరువాత సిటీ ట్రాఫిక్ అదనపు పోలీసు కమిషనర్‌గా రాచకొండ అదనపు సిపిగా వున్న గొట్టే సుధీర్ బాబును నియమించారు. పోలీసు శాఖలో 31 ఏళ్ల సుదీర్ఘ అనుభవం వున్న అధికారిగా ఆయనకు పేరుంది.

ఇంతకు ముందు హైదరాబాద్‌లో టాస్క్ ఫోర్స్ డిసిపిగానూ, పశ్చిమ మండల డిసిపి గానూ, ట్రాఫిక్ డిసిపిగానూ ఆయన సేవలందించారు. ప్రస్తుతం ఐజి హోదాలో వున్న ఆయన తాజా బదిలీలలో సిటీ ట్రాఫిక్ చీఫ్‌గా నియామకమయ్యారు. సిటీ ట్రాఫి క్ జాయింట్ సిపిగా వున్న రంగనాథ్ ఇటీవలే వరంగల్ పోలీసు కమిషనర్‌గా బదిలీ అవడం విదితమే. అప్పటి నుంచి ఈ పోస్టు ఖాళీగా వుంది. ఆయన తరువాత సిటీ సాయుధ బలగం జాయింట్ సిపిగా శ్రీనివాసులును నియమించారు. ఇదే సమయంలో పరిపాలనా విభాగం జాయింట్ సిపిగా పరిమళా హన్నా నూతన్ నియమితుల య్యారు. వీరిద్దరు సిటీ పోలీసు విభాగానికి కొత్తగా వచ్చారు. ఇక సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ సిపిగా నారాయణ నాయక్ నియమితులయ్యారు.

ఇక్కడ ప్రస్తుతం ట్రా ఫిక్ విభాగానికి ఒక డిసిపి వుండగా జాయింట్ సిపిగా డిఐజి స్థాయి అధికారి రావడంతో ట్రాఫిక్ విభాగం మరింత బలోపేతం అయ్యే వీలుంది. అయితే హైదరాబాద్ లో సిసిఎస్ డిసిపి పోస్టు ఇంకా ఖాళీగానే వుంది. ఇక్కడ కొత్త వారిని ఇంకా నియమించలేదు.

**మల్టీ జోన్ ఐజిగా షా నవాజ్ ఖాన్, ఫైర్ సర్వీస్ డిజిగా నాగిరెడ్డిల బాధ్యతల స్వీకరణ:** ఇదిలావుండగా మల్టీ జోన్ ఐజిగా నియమితులైన షా నవాజ్ ఖాసీం బుధవారం డిజిపి కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. ఆయనతో పాటు ఫైర్ సర్వీస్ డి జిగా నాగిరెడ్డి కూడా బాధ్యతలు స్వీకరించారు.

# సన్నాలకు రెక్కలు

### భారీగా పెరిగిన సన్న ధాన్యం రేట్లు

### అమ్ముకున్నాక రేటు పెంచిన మిల్లర్లు

### ఎకరానికి రూ.25 వేలు నష్టపోయిన రైతులు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** తెలంగాణలో సన్న రకం ధాన్యానికి రెక్కలొచ్చాయి. రాష్ట్రంలో సన్న రకం వరిని పండించిన రైతుల్లో అత్యధిక మంది రైతులు అమ్ముకున్నాక మిల్లర్లు వాటి ధరలను పెంచేశారు. దీంతో రైతులకు పూర్తి స్థాయిలో ప్రయోజనం లేకుండా పోయింది. వానాకాలం సీజనుకు సంబంధించి సన్న రకం ధాన్యం అక్టోబరు నెలాఖరు నుండి మార్కెట్లకు వస్తుండడం ప్రారంభమైంది. నవంబరు మొదటి వారంలో మార్కెట్‌కు విస్తృతంగా సన్న రకం ధాన్యం వస్తున్న నేపథ్యంలో రైస్‌మిల్లుల్లో వాటిని కొనుగోలు చేసేందుకు ముందుకు రాలేదు. నల్లగొండ, సూర్యాపేట్, వరంగల్, జగిత్యాల తదితర అన్ని జిలాల్లో సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా మిల్లర్లు, కొనుగోలు కేంద్రాలు రైతులను తీవ్ర ఇక్కట్ల పాల్చేశాయి. తెచ్చిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు కొనుగోలు కేంద్రాలు, రైస్ మిల్లుల వద్ద రోజుల తరబడి క్యూలో ఉన్న రైతులు కనీస మద్దతు ధర కన్నా తక్కువకు అమ్ముకున్నారు. మద్దతు ధర ఏ గ్రేడ్‌కు క్వింటాలుకు 2,060 రూపాయలు, సాధారణ రకానికి 2,040 రూపాయలు ఉండగా, కొనుగోలు కేంద్రాల్లో క్వింటాలు సన్న రకాలకు 1,800 రూపాయల నుండి 1,810 రూపాయలకు కొనుగోలు చేశారు. కొన్ని చోట్ల ఇందులో కూడా తేమ ఉందని, వంకర తదితర వాటి సాకుతో 1,600 రూపాయల నుండి 1,710 రూపాయల వరకూ రైతుల వద్ద నుండి సేకరించారు. ఇక రైస్‌మిల్లుల యాజమాన్యాలు అన్ని కుమ్మక్కై తేమ, తాలు, వంకర ఉన్నాయని సాకులు చూపి క్వింటాలుకు 1,600 రూపాయల నుండి 1,650 రూపాయల వరకూ కొనుగోలు చేశారు.సాగు పెట్టుబడి నిమిత్తం అప్పులు చేయడంతో వాటిని వసూలు చేసుకునేందుకు వడ్డీ వ్యాపారులు వత్తిడి తేవడంతో రైతులు తక్కువ ధరలకు విక్రయించారు. ఇదే సమయంలో పలు చోట్ల సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేయకుండా మిల్లర్లు ఇబ్బందులకు గురి చేస్తూ తేమ, తాలు పేర్లతో భారీగా కోత పెట్టారు. దీంతో ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున రైతులు నష్టపోయారు. ఈ విధంగా మెజార్టీ రైతులు తక్కువ ధరలకు అమ్ముకుని నష్టాల పాలయ్యాక ఇప్పుడు రైస్‌మిల్లర్లు కనీస మద్దతు ధర కన్నా ఎక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. కాగా ఆయా రకాల సన్నాలను ఇప్పుడు రైస్ మిల్లర్లు కనీస మద్దతు ధర కంటే మించిన ధరలకు కొనుగోలు చేస్తున్నారు. హెచ్‌ఎంటీ, బీపీటీ వంటి సన్న రకం ధాన్యానికి క్వింటాలుకు 2,100 రూపాయల నుండి 2,250 రూపాయల వరకూ మిల్లర్లు కొనుగోలు చేస్తున్నారు. జైశ్రీరాం వంటి రకాలకు క్వింటాలుకు 2,300 రూపాయల నుండి 2,500 రూపాయల వరకూ కొనుగోలు చేస్తున్నారు. ఈ సన్న రకం ధాన్యాన్ని మిల్లింగ్ చేస్తున్న మిల్లర్లు అధిక ధరలకు బియ్యాన్ని అమ్ముకుని లాభాలపై లాభాలు గడిస్తున్నట్లు పలువురు చెబుతున్నారు. దక్షిణాఫ్రికా తదితర దేశాలకు ఎగుమతి చేస్తున్నారు. దీనికి తగిన ట్లుగా సన్న రకం బియ్యాన్ని వినియోగించేందుకు సామాన్యులు సైతం మక్కువ చూపుతుండడంతో భవిష్యత్‌లో ఇంకా మంచి ధరలు వస్తాయనే ఉద్దేశ్యంతో మిల్లర్లు పోటీ పడి మరీ రైతుల నుండి సన్న రకం ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నారు.

ఈ విధంగా అత్యధిక మంది తక్కువ ధరలకు అమ్ముకున్నాక మిల్లర్లు మంచి ధరలకు కొనుగోలు చేయడంతో భారీగా రైతులు నష్టపోయారు.

## తెలుగువారు మర్చిపోని పేర్లు సుశీల, ఘంటసాల

### దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తిమధుసూదన్‌రావు

**హైదరాబాద్(చిక్కడపల్లి) జనవరి 4 ప్రభాతవార్త:** తెలుగువారు తన పేరునైనా మరిచిపోతారేమోగాని, సుశీల, ఘంటసాలను మరిచిపోరని దూరదర్శన్ పూర్వ డైరెక్టర్ డాక్టర్ పాలకుర్తి మధుసూదన్‌రావు అన్నారు. కిన్నెర ఆర్ట్ థియేటర్స్, నాద వినోద సంగీత అకాడమి ఆధ్వర్యంలో ఐదు రోజుల పాటు ప్రముఖ సినీ నేపధ్య గాయనీ, పద్మభూషణ్ పి.సుశీల గాయనిగా(సప్తతి) 70 వసంతాల సందర్భంగా ఐదు రోజుల సుశీల సంగీత విభావరి' కార్యక్రమంలో భాగంగా బుధవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో అమెరికాకిల, గానకళారత్న మణిశాస్త్రి నిర్వహణలో గాయనీ గాయకులు చంద్రతేజ, సి.రమణ, మణిశాస్త్రి, డి.సురేఖామూర్తి అద్భుతంగా గానం చేశారు. నిర్వాహక సంస్థ స్థాపక కార్యదర్శి మద్దాళి రఘురామ్ తదితరులుపాల్గొన్నారు. పాలకుర్తి మధుసూదన్‌రావు మాట్లాడుతూ ప్రతి తెలుగు ఘంటసాల, సుశీల పాడిన పాటలను ఇంటి గుమ్మాలకు స్వరాలను తోరణాలుగా నిలుపుకున్నారు. వారిరువురు కారుణ జన్ములన్నారు. గాయనీ గాయకులు చంద్రతేజ, సి.రమణ, మణిశాస్త్రి, డి.సురేఖామూర్తి గానం చేయగా కీబోర్డుపై ఎస్‌విపి.సాయిప్రసాద్, ప్రకాశ్, ఫ్లూట్‌పై ప్రమోద్ ఉమాపతి, ప్యాడ్స్‌పస శరత్,తబలపై శివరామరెడ్డి,అనీల్, మోహన్ వాద్యసహకారాన్ని అందించారు.

# టిడిపి గూటికి ఆనం?

**సంగం(నెల్లూరు) జనవరి 4 ప్రభాతవార్త:** మాజీ మంత్రి, వెంకటగిరి శాసన సభ్యులు ఆనం రామనారాయణరెడ్డి కుండబద్దలు కొట్టిన్నట్లు ప్రభుత్వంపై విమర్శలు చేయడం ,వెంటనే స్పందించిన అధిష్టానం వెంకటగిరి నియోజకవర్గానికి నేదరుమల్లి రాంకుమార్‌రెడ్డిని ఇన్‌చార్జిగా నియమించడంతో జిల్లా రాజకీయాలలో ప్రకంపనలు ప్రారంభమయ్యాయి. ఐదు నియోజకవర్గాలలో పట్టున్న నాయకుడు ఆనం రామనారాయణరెడ్డి, ఈ పరిణామాల పట్ల ఆయన మౌనంగా ఉన్నా ఆయన వర్గీయులు మాత్రం జీర్ణించుకోలేకపోతున్నారు. ఆయన త్వరలో టిడిపి తీర్థం పుచ్చుకుంటురు అనే వార్తలు దావానంలా వ్యాపించాయి. రామనారాయణరెడ్డి టిడిపిలో చేరి నెల్లూరు టౌన్‌లో లేదా ఆత్మకూరులో పోటి చేస్తారన్న వాదానలు వినిపిస్తున్నాయి.



త్వరలో చంద్రబాబునాయుడు నెల్లూరు పర్యటనలో రామనారాయణరెడ్డి పార్టీ కండువా కప్పించుకుంటారని ఆయన వర్గీయులు వ్యాఖ్యానిస్తున్నారు. ప్రస్తుతం ఆనం రామనారాయణరెడ్డి ఇంటి వద్ద ఆయన అభిమానుల తాకిడి ఎక్కువ ఉంది. ఆనం టిడిపిలోకి వెళితే జిల్లాలో వైసిపికి గట్టిదెబ్బ తగులుతుందని రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మొదటి నుండి కూడా జిల్లా రాజకీయాలలో ఆనం కుటుంబానికి మంచి పట్టు ఉంది. వారిని నమ్ముకున్న వారికి అన్ని వేళలా అండగా నిలుస్తు రాజకీయాలలో తమదైన ముద్ర వేసుకున్నారు. ముందస్తూ ఎన్నికలు రానున్నాయన్న సంకేతాలు వెలువడుతుం డతున్న సమయంలో ఇలాంటి రాజకీయ పరిణామాలు చోటు చేసుకోవడం జిల్లాలో రాజకీయాలు వేడెక్కాయి. ఆనంకి ఆత్మ కూరు, నెల్లూరు టౌన్‌లో మంచి పట్టున్న విషయం తెలిసిందే.ఇప్పటికప్పుడు ఎన్నికలు పెట్టిన ఆయన అభిమానులు ఏ పార్టీలో ఉన్న ఆయన వెంటే నడుస్తారని పలువురు వ్యాఖ్యానిస్తున్నారు. ఏదిఏమైన ప్పటికి వెంకటగిరి నియోజకవర్గానికి ఇన్‌చార్జిని పెట్టడంతో జిల్లా రాజకీయాలలో సమీకరణాలు మారే అవకాశం ఉందని చెప్పవచ్చు.

## ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో ట్విస్ట్

### తెరపై మరో హైదరాబాదీ పేరు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** దేశ వ్యాప్తంగా సంచలనం రేపిన ఢిల్లీ లిక్కర్ స్కాంలో మరో హైదరాబాదీ పేరు తెరపైకి వచ్చింది. ఈ గోల్‌మాల్ వ్యవహారం లో నిధుల మళ్లింపుపై ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ దాఖలు చేసిన ఛార్జిషీట్‌లో బుధవారం కీలక అంశాలు తాజాగా వెలుగు చూశాయి. ఇందులో హైదరాబాద్‌కు చెందిన శాస్త్రవేత ప్రవీణ్ కుమార్ గొరకవి పేరు వుండడం సంచలనం రేపింది. దుబాయ్ కంపెనీతోపాటు పై అనే మరోకంపెనీకి నిధుల మళ్లింపులో ప్రవీణ్ కుమార్ పేరును ఈడీ ప్రస్తావించింది. ఈడీ పేర్కొన్న పై అనే కంపెనీకి ప్రవీణ్ వ్యవస్థాపకుడుగా వుండడం గమనార్హం. కాగా లిక్కర్ స్కాంలో చేతులుమారిన నిధుల వ్యవహార ంలో ప్రవీణ్ పాత్రపై లోతుగా ఆరా తీసిన ఈడీ అధికారులు ఇందులో ప్రమేయం వుందని తేల్చారు. నిధుల మళ్లింపుకు ప్రవీణ్ హవాలా మార్గాన్ని ఎంచుకున్నాడని ఈడీ అధికారులు తేల్చారు. ప్రవీణ్ కుమార్ ఇంటిపై గతంలో ఈడీ అధికారులు దాడిచేసి 24 లక్షల రూపాయలను జప్తు చేయడం తెలిసిందే. ఈ కేసులో ఇప్పటికే హై దరాబాద్‌కు చెందిన తెరాస ఎంఎల్‌ఏ కవితతో పాటు అభిషేక్ బోయినపల్లి, అరుణ్ రామచంద్ర పిళ్లై, ముత్తా గౌతంల పేర్లను ఈడీ చేర్చడం విదితమే. ఈ జాబితాలో తాజాగా ప్రవీణ్ కుమార్ పేరు కూడా చేరింది. కాగా ఈ కేసులో ఐదుగురికి ఢిల్లీ సిబిఐ కోర్టు ముందస్తు బెయిలు మంజూరు చేయడంతో నిందితులుగా వున్న ఇతరులు ఇదే మార్గాన్ని ఎంచుకునే దిశగా సాగుతున్నారు.

## రైతు బంధు కింద రూ.263.71 కోట్లు పంపిణీ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** రైతు బంధు కింద ఏడో రోజు 263.71 కోట్ల రూపాయలను విడుదల చేశారు. మొత్తం1,49,970 మంది రైతుల బ్యాంకు ఖాతాల్లో బుధవారం ఈ సొమ్మును అధికారులు జమ చేశారు. 5,27,434 ఎకరాలకు సంబంధించి ఈ సొమ్మును పంపిణీ చేశారు. కాగా ఈ వారం రోజుల్లో బుధవారం వరకూ రాష్ట్రంలోని మొత్తం 53,00,928 మంది రైతులకు సంబంధించి 4,031.07 కోట్ల రూపాయల మేర నిధులు పంపిణీ చేయడం జరిగింది.


## రాష్ట్రంలో కరోనా తాజా కేసులు- 5

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** రాష్ట్రంలో కరోనా పాజటీవ్ కేసులు మెల్లగా తగ్గుతున్నాయి. బుధవారం సాయంత్రం వరకు ఒక్క రోజులో 5 పాజిటీవ్ కేసులు నమోదైనట్లు వైద్య ఆరోగ్యశాఖ తెలిపింది.ఇప్పటివరకు రాష్ట్రంలో 8,41,384పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి. గడిచిన 24 గంటలో కరోనా వల్ల మృతి చెందినట్లుగా నమోదు కాలేదు.రాష్ట్రంలో ఇప్పటివరకు మృతి చెందిన వారి సంఖ్య 4111 వరకు చేరింది.ఒక్క రోజులో 5495 మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు రాష్ట్రంలో 3,82,88,296మందికి కరోనా పరీక్షలు నిర్వహించారు.ఇప్పటి వరకు కరోనా నుంచి 8,37,213మంది కోలుకోగా (99.50 శాతం)బుధవారం 12 మంది కోలుకున్నారు. మొత్తం యాక్టీవ్ కేసుల సంఖ్య 60కు చేరింది. బుధవారం నమోదైన కేసుల్లో జిహెచ్‌ఎంసి పరిధిలో3 మందికి కరోనా పాజిటీవ్ కేసులు నమోదయ్యాయి.

## దేశంలో 5.7 కోట్లమందికి విభిన్నరకాల ఫంగల్ డిసీజ్‌లు

### జాతీయ స్థాయిలో నిర్వహించిన వైద్యరంగ సర్వే

**న్యూఢిల్లీ, జనవరి 4:** దేశజనాభాలో సుమారు 5.7 కోట్లమంది వివిధ తీవ్రస్థాయి ఫం గల్ వ్యాధులతో బాధపడుతున్నట్లు వైద్యరంగ సర్వేలు తేటతెల్లంచేసాయి. వీటిలోకొన్ని ప్రమాదకర ఫంగల్ ఇన్ఫెక్షన్లు కూడాసోకుతున్నట్లు పరిశోధనా పత్రాల్లో స్పష్టం అయింది. భారత్‌లో ఈఫంగల్ వ్యాదులు తరచూ వస్తున్నాయని అయితే వాటి ఉధృతి, వ్యాప్తిపై తీవ్రత లేదని చెపుతున్నారు. అఃలభారత వైద్యవిజ్ఞానసంస్థ,



ఎయిమ్స్ కళ్యాని, పశ్చిమబెంగాల్, పిజిమర్ ఛండీఘర్, మాంచెస్టర్ యూనివర్సిటీ వంటిసంస్థలు సుమారు 5.7 కోట్లమంది లేదా జనాభాలో 4.4శాతం మంది ఫంగల్ వ్యాధులు ఎదుర్కొంటున్నట్లు తేల్చాయి. ఎయిమ్స్ ఢిల్లీకిచెందిన శాస్త్రవేత్త అనిమేష్ రే మాట్లాడుతూ ఈ ఉధృతి ఎంతమాత్రం ఆరోగ్యదాయకం కాదన్నారు.అలాగే ఏడాదికి కనీసం 30 లక్షలమందికి తక్కువ కాకుండా క్షయవ్యాధి లక్షణాలు బయట పడుతుంటే అంతకుఅనేకరెట్లు ఎక్కువగా ఈఫంగల్ వ్యాధులు బయటపడు తున్నాయి.జుత్తులోవచ్చే ఫంగల్ ఇన్ఫెక్షన్‌ను టినియా క్యాపిటిస్‌గా చెపుతారు. ఎక్కువగా పాటశాలకువెళుతున్న పిల్లల్లోనే ఇది కనిపిస్తోంది. చుండ్రుపెరిగి నొప్పి ఎక్కువగా ఉంటుంది. దీనితో జుత్తు ఎక్కువ రాలుతుందని అధ్యయనంలో తేలింది. ఎక్కువగా ఊపిరితిత్తులు,సైనస్‌లవంటి వాటివల్ల 2.75లక్షలమంది చనిపోతున్నట్లు పరిశోధకులు స్పష్టంచేసారు.మరో 17.38లక్షలమంది మొండి ఊపిరితిత్తులు ఇన్ఫెక్షన్ వ్యాధుల వల్లచనిపోతున్నారు. మరో 35 లక్షలమందికి తీవ్రస్థాయి అలర్జీలు సోకి ఊపిరితిత్తులపై ప్రభావం చూపిస్తున్నట్లుతేలింది. అలాగే కంటిపరంగా సోకుతున్న ఇన్ఫెక్షన్‌లవల్ల సుమారు పదిలక్షలమందికి కంటిచూపుపై తీవ్రస్థాయి ప్రభావం చూపిస్తోంది.బ్లాక్‌మోల్డ్‌గా చెపుతున్న మ్యూకోర్మైకోసిస్ వంటి వైరస్‌లబారిన రెండులక్షల మందిపడ్డారని ఈ పరిశోధనల్లో తేలింది. వివిధరకాల ఫంగల్ ఇన్ఫెక్షన్లు క్షయవ్యాధి కంటేపదిరెట్లు ఎక్కువ సంఖ్యలో ఉన్నట్లు భారత శాస్త్రవేత్తల అధ్యయన బృందం ప్రకటించింది. అలాగే చిన్నపిల్లల్లో హిస్టోప్లాస్మోసిస్, ఫంగల్ ఆస్థమా వంటి వైరస్‌లు భారత్‌లోఎక్కువసోకుతున్నట్లు మాంచెస్టర్‌వర్సిటీ ప్రొఫెసర్ డేవిడ్‌డెన్నింగ్ తెలిపారు.

## వెనుకబడిన పేదలకు టిటిడి ఉచిత దర్శనం

### వైకుంఠద్వార దర్శనంతో తన్మయత్వం

**తిరుమల,జనవరి 4ప్రభాత వార్తప్రతి నిధి:** సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో రాష్ట్రంలోని వెనుకబడిన గ్రామాల పేదలకు టిటిడి సనాతన ధర్మ ప్రచారంలో భాగంగా ఉచితంగా రవాణా సౌకర్యం కల్పించి, శ్రీవారి వైకుంఠద్వార దర్శనం కల్పించింది. మూడురోజులుగా ఇప్పటివరకు 190 గ్రామాలకు చెందిన భక్తులను వైకుంఠ ద్వార దర్శనానికి అనుమతించడంతో 80శాతంమంది భక్తులు తొలిసారి తిరు మలకు చేరుకుని వెంకన్నను దర్శనం చేసుకోవడంపట్ల ఆనందానుభూతి చెందుతున్నారు.

తెలంగాణ ప్రభుత్వం
రోడ్లు మరియు భవనముల శాఖ
జిల్లా R&B అధికారి,
మెదక్ డివిజన్ కార్యాలయం

నిట్ నం. DRBO/R&B/MDK/7/2022-23/507 తేదీ:03.01.2023

మెదక్ జిల్లాలో పనుల సంఖ్య 10. మొత్తం ECV: 44.80 లక్షలు. బిడ్ దాఖలు ముగింపు: 09.01.2023. ఫోన్: 08452 220455, 95530 71503/ 9494162533. తదుపరి వివరాలు www.eprocurement.gov.in.

సం/- జిల్లా (R&B) అధికారి, మెదక్ డివిజన్

DIPR.No.2990-DP/CL/Advt/1/2022-23 తేదీ: 04.01.2023

తెలంగాణ ప్రభుత్వం
ఫారం-VII

గజిట్ నెం. GHMC-75 తేదీ: 21.12.2022
నెం. A/63/2022 తేదీ: 21.12.2022

డిక్లరేషన్

[illegible]

సం/- స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (LA) & ..., GHMC, హైదరాబాద్

DIPR.R.O.NO: 1081/LA/PP/Advt/Pub/2022-23

వార్త

పరుల దయ కోరటం అంటే తన స్వాతంత్ర్యాన్ని అమ్ముకోవడమే.

-గాంధీజీ

# ప్రాణాలను పీల్చేస్తున్న ధూమపానం!

మద్యపానం, ధూమపానం రెండూ మానవజాతిని పట్టిపీడిస్తున్న రెండు భూతాలు. ఒకటి బ్రహ్మరాక్షసి అయితే, మరొకటి పిశాచి. ఇందులో మరో వాదనకు తావు లేదు. మద్యపానాన్ని పోషిస్తూ ఆదాయవనరుగా మలుచుకుంటున్న పాలకులు ధూమపానం విషయంలో కొంతలో కొంత నియంత్రించేందుకు ప్రయత్నం చేయడం హర్షించదగ్గ పరిణామం. ధూమపానాన్ని నియంత్రించేందుకు చట్టాలు చేస్తున్నారు. నిబంధనలను విధిస్తున్నారు. కానీ అమలు గురించి అంతగా పట్టించుకోకపోవడంతో పరిస్థితి చేయిదాటిపోతున్నదేమోననిపిస్తున్నది. చుట్టా, బీడీ, సిగరెట్, గుట్కా, ఏ పేరుతో పిలిచినా పేర్లలో వ్యత్యాసాలే కానీ, వాటికి మూలం పొగాకు. ప్రపంచ వ్యాప్తంగా సంభవిస్తున్న మరణాలు,అనారోగ్య కారణాల్లో ధూమపానం రెండోస్థానానికి చేరుకున్నదంటే పరిస్థితి ఎంత ప్రమాదకరంగా పరిణమించిందో ప్రత్యేకంగా చెప్పక్కర్లేదు. పొగతాగేవారే కాదు, వారు పీల్చి వదిలేసిన పొగను పీల్చుతున్న పరిసరాల వారిపై కూడా ఈ ప్రభావం తీవ్రంగా చూపుతున్నది. ప్రపంచవ్యాప్తంగా ఇప్పటికే 130 కోట్ల మందికిపైగా ధూమపానంలో మునిగి తేలుతున్నారు. భారతదేశానికి సంబంధించినంత వరకు దాదాపు ఇరవై కోట్లమంది పొగాకుకు అలవాటు పడ్డట్లు సర్వేలు చెబుతున్నాయి. ఇందులో బీడీలు తాగేవారే ఎక్కువగా ఉన్నారు. బీడీలు, సిగరెట్లు తాగడం, సరదాగా ఆరంభమై ఆ తర్వాత అలవాటుగా మారిపోతున్నది. పదమూడు, పధ్నాలుగు ఏళ్ల వయసు నుండి ఇది ఆరంభం కావడం ఆందోళన కలిగించే అంశం. దేశవ్యాప్తంగా ఈ పొగాకు కారణంగా కోట్లాది మంది రోగాలబారిన పడుతుంటే లక్షలాది మంది అసువులు బాస్తున్నారు. పొగాకు వినియోగం కారణంగా ఆగ్నేయాసియాలో గంటకు 150 మందికిపైగా మరణిస్తున్నారని ప్రపంచ ఆరోగ్యసంస్థ గతంలో వెల్లడించింది. సిగరెట్ పొగలో నాలుగువేల ఎనిమిది వందలకు పైగా ప్రమాదకర విషవాయువులున్నట్లు గుర్తించారు. వీటి కారణంగా అనేకవ్యాధులు సంక్రమిస్తున్నాయి. పురుషుల్లో వచ్చే కేన్సర్‌లో నలభైశాతానికి, మహిళల్లో పదిహేను శాతానికి,నోటికేన్సర్లు అయితే డెబ్బైఐదు శాతానికి పొగాకే కారణమని నిపుణులు అభిప్రాయపడుతున్నారు. ఈ పొగాకు ఉత్పత్తులకు అలవాటుపడి ఆ తర్వాత మాను కున్నా దాని ప్రభావం రెండు, మూడుదశాబ్దాల పాటు కొనసాగుతుందని నిపుణులు హెచ్చరిస్తున్నారు. ఇన్ని అనర్థాలకు మూలమైన పొగాకును పారద్రోలేందుకు కేంద్రపాలకులు 2003లోనే శ్రీకారం చుట్టారు. అప్పట్లో తెచ్చిన చట్టం బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధించడంతోపాటు ప్రత్యక్షంగా, పరోక్షంగా పొగాకు ప్రకటనలకు బ్రేక్ వేసింది.ఇందుకు కేంద్ర ప్రభుత్వాన్ని అభినందించాల్సిందే. కానీ అందువల్ల జీవనోపాధి కోల్పోతున్న వారి కుటుంబాల గురించి పట్టించుకోకపోవడం దురదృష్టకరం. అవేమీ ఆలోచించకుండా బీడీ కట్టల మీద భయం కొల్పే పుర్రెబొమ్మ,శవం బొమ్మ ముద్రించాలని ఉత్తర్వులు జారీ చేశారు.దీంతో లక్షలాది మంది కార్మికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమైంది. జీవనోపాధి కోల్పోతున్నామని ఆందోళనకు దిగిరోడ్లపైకి వచ్చారు.బీడీ పరిశ్రమ ప్రత్యక్షంగానో, పరోక్షంగానో కోట్లాది మందికి బతుకు తెరువు ఇస్తుందనేది కాదనలేని వాస్తవం. అడవుల్లో ఉన్న లక్షలాది గిరిజన కుటుంబాలకు బీడీ ఆకుసేకరణ ప్రధాన ఆదాయ వనరుల్లో ఒకటి. కొన్ని శతాబ్దాలుగా అదొక కుటీర పరిశ్రమగా వర్ధిల్లుతున్నది. ఈ వాస్తవాలను పట్టించుకోకుండా బీడీ వినియోగాన్ని తగ్గించేందుకు ప్రయత్నం చేయడం అవివేకమే అనిపిస్తున్నది. దీంతో ఆ ప్రయత్నాన్ని విరమించుకోవాల్సి వచ్చింది. ఆ తర్వాత బహిరంగ ప్రదేశాల్లో ధూమపానాన్ని నిషేధిస్తూ నోటిఫికేషన్ జారీ చేశారు. అయితే ఆ ఉత్తర్వులను అమలు చేయడం సాధ్యంకాదని, మహారాష్ట్ర, బీహార్, తదితర రాష్ట్రాలు తేల్చి చెప్పాయి. ఢిల్లీ, చత్తీస్‌గఢ్, జార్ఖండ్ లాంటి రాష్ట్రాలు గడువును పొడిగించుకున్నాయి. చట్టంలో కూడా లోపాలున్నట్లు విమర్శలున్నాయి. ప్రభుత్వం నోటీసులో పేర్కొన్న బహిరంగ ప్రదేశాల్లో రోడ్లు లేకపోవడం పెద్ద లోపంగా కొట్టొచ్చినట్లు కన్పిస్తున్నది. అంతేకాదు ఈ చట్టాన్ని అమలు చేసేందుకు అవసరమైన యంత్రాంగం కూడా లేదు. అసలు ఒకవ్యవస్థే లేదని చెప్పొచ్చు. ఇక పొగాకు ఉత్పత్తులపై లక్షలాది కుటుంబాలు ఆధారపడి జీవనం సాగిస్తున్నాయి. దేశవ్యాప్తంగా యేటా ముప్పైవేల కోట్ల రూపాయలకుపైగా వ్యాపారం జరుగుతుందని అంచనా.లక్షలాది మంది రైతులు పొగాకును సాగు చేస్తున్నారు. ప్రభుత్వమే ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ పొగాకు పంటను రైతులతో సాగు చేయించే అలవాటు చేయించారు. రైతులతోపాటు మరెందరో రైతుకూలీలు దీనిపై ఆధారపడి ఉన్నారు. ఆ కుటుంబాలు వీధిపాలుకాకుండా చూడాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉంది. అవేమీ పట్టించుకోకుండా చట్టాలు చేసిచేతులు దులుపుకుంటే ప్రయోజనం ఉండదు.పొగాకు ఉత్పత్తుల అమ్మకాలపై వివిధ పన్నుల రూపంలో కోట్లాది రూపాయలు యేటా వసూలు చేసుకుంటున్నారు.ఎక్కడపడితే అక్కడ ఈ ఉత్పత్తులను అమ్ముతున్నారు. దేవాలయాలు, పాఠశాలలు, కళాశాలల ప్రాంగణాల సమీపంలో అమ్మకాలు జరుగుతున్నాయి. మంచినీళ్లు దొరకని ప్రదేశాలు ఉన్నాయేమోకానీ సిగరెట్లు, బీడీలు దొరకని గ్రామాలు లేవు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే జీవనోపాధి కోల్పోతున్న వారికి ప్రత్యామ్నాయం చూపి పొగాకు ఉత్పత్తులను, అమ్మకాలను వినియోగాన్ని నిషేధించాలి. అప్పుడే దీనికి పరిష్కారం దొరుకుతుంది.

# పంచాయతులు బలపడితేనే గ్రామస్వరాజ్యం

*స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామ స్వరాజ్యం సాధ్యమవుతుంది. తద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని చెప్పకతప్పదు. అది జరగాలంటే 2018లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని పునః పరిశీలించి 73వ రాజ్యాంగ సవరణస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నిబంధనలను తొలగించాల్సిందే. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముకగా కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధిని పణంగా పెట్టరాదు.*



నీలం సంపత్

భారత రాజ్యాంగంలోని 11వ షెడ్యూల్‌ను సవరిస్తూ చేసిన 73వ రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలలో మొదటిదైన గ్రామపంచాయతీ వ్యవస్థ బలోపేతానికి 1992లోనే పంచాయతీరాజ్ చట్టాన్ని తీసుకురావడం జరిగింది. 1993 నుండి అమలు చేస్తున్న సదరు చట్టం ద్వారా గ్రామస్థాయిలో 29 రకాల మౌలిక సదుపాయాల కల్పన బాధ్యత రాష్ట్రాలదే. ఈ చట్టానికి తోడుగా రాష్ట్రాలకు సైతం పంచాయతీ రాజ్ చట్టాలను రూపొందించుకునే వెసులుబాటు ఉన్న నేపథ్యంలో తెలంగాణరాష్ట్రం 2018లో నూతన పంచాయతీ రాజ్ చట్టాన్ని జారీ చేయడం జరిగింది. ఈ చట్టం 73వ రాజ్యాంగ సవరణకు తూట్లు పొడుస్తూ జిల్లాపరిషత్, మండల పరిషత్, గ్రామపంచాయతీ వ్యవస్థలను నిర్వీర్యం చేస్తుందని పంచాయతీరాజ్ రంగ నిపుణులనుకుంటున్నారు.ఎందుకంటే ఈ చట్టం ప్రత్యక్ష ఎన్నికలద్వారా ప్రజల చేత ఎన్నికైన ప్రజాప్రతినిధులైన సర్పంచ్‌లపై అధికారులు హరితహారంలో మొక్కలు నాటలేదనో, నర్సరీలు పెంచట్లేదనో మరో కారణంతోనో వారి చెక్‌పవర్ రద్దుచేయడం, సస్పెండ్ చేయడం, శాశ్వతంగా పదవి నుండి తొలగించడం లాంటి అప్రజాస్వామిక చర్యలు తీసుకునే చట్టపరమైన వెసులుబాటును కలిగిస్తూ వారి గౌరవానికి భంగం కలిగిస్తున్న వైనం ప్రజాస్వామ్యవ్యవస్థ స్ఫూర్తికే విరుద్ధంగా చెప్పకతప్పదు. కలెక్టర్ లోకల్ బాడీస్ (అడిషనల్ కలెక్టర్) రూపంలో ఓ ప్రత్యేక అధికార వ్యవస్థను సృష్టించి వారిని నేరుగా కలెక్టర్లకు అనుసంధానం చేస్తూ రాజ్యాంగ స్ఫూర్తితో ఏర్పాటైన పంచాయతీరాజ్ వ్యవస్థను నిర్వీర్యం చేయడం అత్యంత దురదృష్టకరం. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన హరితహారం కార్యక్రమానికి అవసరమైన భూసేకరణతోపాటు నర్సరీలపెంపకం, రైతువేదికల నిర్మాణం, పల్లె ప్రకృతి వనాలు, స్వర్గధామాలు, చెత్త డంపింగ్ యార్డులూ, చెత్తశుద్ధి ప్లాంట్లు,ఎండబెట్టే కల్లాల కోసం అవసరమైన భూములనూ, లక్షలాది రూపాయల నిధులను ప్రభుత్వం సమకూర్చకుండానే నిర్దిష్ట కాలవ్యవధితో వాటిని పూర్తి చేయాలని, లేనిపక్షంలో మిమ్మల్ని సస్పెండ్ చేస్తామని లేదా పదవుల్లో నుండి తొలగిస్తామని అధికారులు సర్పంచ్‌లపై చేస్తున్న ఒత్తిడితోనే సర్పంచ్‌లు తమ వ్యక్తిగత ఆస్తులను సైతం తాకట్టు పెట్టి వారి వారి గ్రామపంచాయతీలలో సదరు మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి అధికారులు వారికి పెట్టిన టార్గెట్లను పూర్తి చేయడం గమనార్హం. ఈ నేపథ్యంలో తమ కుటుంబాలను అప్పులపాలు చేసుకుంటూ గ్రామపంచాయతీల అభ్యున్నతికి వెన్నెముకగా మారి వాటి పురోభివృద్ధికి ఊపిరులూదుతున్న సర్పంచ్‌లకు నెలలు, సంవత్సరాలు గడిచినా వారు ఖర్చు చేసిన పదేసి, ఇరవైయేసి లక్షల రూపాయల నిధులను తిరిగి వారికి చెల్లించకపోవడం బాధాకరం. ఫలితంగా సర్పంచ్‌లు అప్పుల ఊబిలో కూరుకుపోయి ఆత్మహత్యలకు పాల్పడుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది. మరోవైపు నియామకం జరిగి నాలుగైదేళ్లయినా తమ సర్వీసులు రెగ్యులరైజ్ కాక రోజూ 33 రిజిష్టర్లలో తగు నమోదులతో తమపై రాజకీయ నాయకులు, బ్యూరోక్రసీ చేస్తున్న ఒత్తిళ్ల మూలంగా అధిక పనిభారంతో ఉద్యోగ భద్రత కొరవడి విపరీతమైన మానసిక ఒత్తిళ్లతో కొంతమంది, విధి నిర్వహణను కొనసాగించే క్రమంలో రహదారి ప్రమాదాలకు గురవుతూ మరికొంతమంది ఇప్పటికి దాదాపు 37 మంది గ్రామ పంచాయతీ కార్యదర్శులు ప్రాణాలు కోల్పోయిన వైనం ఉద్యోగుల పట్ల ప్రభుత్వ వైఖరికి దర్పణంగా భావించకతప్పదు. రాజకీయ పార్టీల ప్రమేయమే లేకుండా రాజకీయాలకు అతీతంగా ప్రత్యక్ష ఎన్నికల ద్వారా ఎన్నుకోబడే సర్పంచ్ ఆ గ్రామ స్థానికుడిగా, నాయకుడిగా రాజకీయాలకతీతంగా ఆప్రాంత అభివృద్ధి కోసంకృషి చేయాలంటే రాష్ట్రంలో పాలనాపగ్గాలను చేపట్టిన రాజకీయ పార్టీలు రాజ్యాంగ స్ఫూర్తితో అందుకు సహకరించాలి. కాని ఆచరణలో ఏ గ్రామాల సర్పంచులైతే తమ పార్టీతో సఖ్యతలో ఉంటున్నారో వారి గ్రామాల అభ్యున్నతికి మాత్రమే ప్రభుత్వాలు సహకరిస్తున్నాయనిమిగతా వారికి అవసరమైన నిధులివ్వక వేధింపులకు గురిచేస్తున్నాయని స్థానిక సంస్థల నిపుణులంటున్నారు. మరోవైపు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల మధ్య సమన్వయలోపం, రాజకీయ వైరుధ్యాలు కూడా గ్రామాల అభివృద్ధికి శాపంగా మారుతున్న వైనం ఆందోళన కలిగిస్తోంది.ఎన్ని రాజ్యాంగ సవరణలు చేసినాసర్పంచులే కేంద్ర బిందువుగా గ్రామ సభల తీర్మానాలతో గ్రామాల అభివృద్ధికి పునాదులు పడడం లేదు. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఎంపిలు, మంత్రులే గ్రామపంచాయతీల పాలనలోచక్రం తిప్పుతున్న వైనంతో గ్రామ పంచాయతీలు పరాన్నజీవులుగా కాలం వెల్లిబుచ్చాల్సి వస్తోంది.



జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం గుర్తించిన పనుల స్థానంలో రైతుకల్లాలు, రైతు వేదికలు,నర్సరీలకు సంబంధించిన పనులు చేయడమే కాకుండా గ్రీన్ కాంపొనెంట్ పేరుతో సదరు నిధులలో 10 శాతాన్ని హరితహారం పనుల కోసం ఉపయోగించుకోవడం కోసం డిజిటల్ కీ ద్వారా చేసిన నిధుల మళ్లింపు నిబంధనల ఉల్లంఘనేనని తెలంగాణ గ్రామపంచాయతీ సర్పంచుల ఛాంబర్ ఆరోపిస్తోంది.అటవీశాఖ అధికారుల లెక్కలప్రకారమే తొలి మూడు సంవత్సరాలలో హరితహారం కోసం ఖర్చు 2,359 కోట్ల రూపాయలలో 1479 కోట్ల రూపాయలు అంటే 62 శాతం నిధులు చట్టవిరుద్ధంగా బదలీ చేయబడిన వైనం ఆందోళన కలిగిస్తోంది. ఈ నేపథ్యంలో నిన్నగాక మొన్న నిబంధనలకు వ్యతిరేకంగా ఉపాధి హామీ నిధుల నుండి రైతు కల్లాల నిర్మాణం కోసం మళ్లించిన 153 కోట్ల రూపాయలను తమకు రీయింబర్స్ చేయాల్సిందిగా కేంద్రప్రభుత్వం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వానికి తాఖీదులు పంపడం గమనార్హం. 15వ ఆర్థిక సంఘం నిధులు కేటాయింపు కన్నా ముందు రాష్ట్ర ప్రభుత్వ నిధుల మళ్లింపు వ్యవహారాన్ని పసిగట్టిన కేంద్రం తాము గ్రామీణాభివృద్ధికి కేటాయించబోయే నిధులను కేటాయించడానికి పబ్లిక్ ఫైనాన్షియల్ మేనేజ్‌మెంట్ సిస్టమ్‌లో భాగంగా ప్రత్యేక ఖాతాలను తెరిస్తేనే నేరుగా నిధులను నిర్దేశిత లక్ష్యాల సాధనకోసం సదరు ఖాతాలలోకి చేరేలా చర్యలు తీసుకుంటామని ఎనిమిది నెలల క్రితమే తేల్చిచెప్పింది. రాష్ట్రంలో 33 జిల్లాల్లో విస్తరించి ఉన్న 12751 గ్రామపంచాయతీలు వివిధ కారణాల వల్ల ఈ ఖాతాలను తెరవనందున ఈ రోజువరకు నిధులు కేటాయింపులు జరగలేదు. అయినప్పటికీ 2021-22 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించి గ్రామపంచాయతీలు చేసిన తీర్మానాల ఆధారంగా ఎన్ఆర్ఇజిఎస్‌లో భాగంగా చేయాలనుకున్న సిసి రోడ్ల నిర్మాణానికి సంబంధించి 60 శాతంగా ఉన్న లేబర్ కాంపోనెంట్‌కు సమన్వయం చేయడానికి 40 శాతం మెటీరియల్ కాంపోనెంట్‌తో పనులు పూర్తి చేసి ప్రజల అభిమానాన్ని చూరగొనొచ్చుననే సదుద్దేశంతోపాటు అధికారులు, రాజకీయనాయకుల ఒత్తిళ్లతో మౌలిక సదుపాయాల కల్పనకు సంబంధించిన పనులను సర్పంచ్‌లే తమ వ్యక్తిగత నిధులతో ప్రారంభించడం అనివార్యమైంది. కేంద్ర ప్రభుత్వం తమ నిధులను రాష్ట్ర ప్రభుత్వానికి ఇవ్వకుండా నేరుగా గ్రామపంచాయతీల ఖాతాలకు చేరవేయాలని తీసుకున్న నిర్ణయానికి ప్రతిచర్యగా స్టేట్ ఫైనాన్స్‌లో భాగంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇంటిగ్రేటెడ్ ఫైనాన్షియల్ అండ్ ఇన్ఫర్మేషన్ సిస్టమ్ ద్వారా గ్రామపంచాయతీలకు సమకూర్చాల్సిన నిధులను నిలిపి వేయడం ప్రతీకార చర్యగా పరిగణించకతప్పదు. మరోవైపు ఆర్థిక వనరుల కొరతతో సతమతమవుతున్న సదరు గ్రామపంచాయతీలు వివిధ పన్నులను విధించడం ద్వారా రాబడిని పెంచుకునే అవకాశమే లేకుండా రాష్ట్రప్రభుత్వమే టి.యస్-బి.పాస్ ద్వారా గ్రామాలలో భవనాల నిర్మాణాలకు సంబంధించిన అనుమతి పన్నులతోపాటు స్టాంప్‌డ్యూటీ, మినరల్ ఫీజులను సైతం నేరుగా సేకరిస్తూ గ్రామపంచాయతీల ఆదాయవనరులకు గండికొడుతోంది.ఇక గ్రామ పంచాయతీలకు రాబడి మార్గంగా కేవలం ఇంటిపన్ను తప్ప ఇంకో మార్గం లేదు.ఈ నేపథ్యంలో జాతిపిత మహాత్మాగాంధీ గారన్నట్లు స్థానిక స్వపరిపాలన ద్వారానే గ్రామస్వరాజ్యం సాధ్యమవుతుంది. తద్వారా ఈ దేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం సాధ్యమవుతుందని చెప్పకతప్పదు. అది జరగాలంటే 2018లో తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పంచాయతీరాజ్ చట్టాన్ని పునః పరిశీలించి 73వ రాజ్యాంగ సవరణస్ఫూర్తికి విఘాతం కలిగిస్తున్న నిబంధనలను తొలగించాల్సిందే. అదేవిధంగా కేంద్ర,రాష్ట్ర ప్రభు త్వాలు రాజకీయ ప్రయోజనాల కోసం దేశానికి వెన్నెముకగా కొనసాగుతున్న గ్రామాల అభివృద్ధిని పణంగా పెట్టరాదు. ప్రజాక్షేత్రంలో గ్రామాలకు ప్రథమ పౌరులుగా వ్యవహరించే సర్పంచుల స్వయంపాలన అధికారాన్నిగౌరవిస్తూ వారి నేతృత్వంలోనే గ్రామాల అభ్యున్నతికి జరుగుతుందనే సత్యాన్ని గ్రహిస్తూ అభివృద్ధికి అవసరమైన నిధులను సమకూర్చాల్సిన బాధ్యతను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు త్రికరణశుద్ధిగా నిర్వర్తించాల్సిందే. ●

మారణాయుధాలు మనల్ని నాశనం చేయకముందే మనం వాటిని నాశనం చేయడం మంచిది.


జాన్ కెనడీ

యుద్ధంలో విజయలక్ష్మి ఒక పక్షాన్నే వరిస్తుంది. కాని, శాంతిమాత ఇరుపక్షాల వారిని గెలిపిస్తుంది.


ఎమర్సన్

## ప్రజావాక్కు



### ముందు కిరాణం.. లోన మందు పురాణం

దేశానికి పల్లెలు పట్టుగొమ్మల లాంటివి.దేశ అభివృద్ధిలో వాటి భాగసా మ్యం ఎనలేనిది.అలాంటి పచ్చని పల్లెల్లో బెల్ట్‌షాపులు పుట్టగొడుగుల్లా పుట్టుకొస్తున్నాయి.రెండు తెలుగు రాష్ట్రాల్లో ఉపాధి పేరిట కిరాణా దుకాణాలు ఏర్పాటు చేసి అందులో విచ్చలవిడిగా అర్ధరాత్రిదాకా మద్యంవిక్రయిస్తున్నారు. ముందు కిరాణం, లోనమందు పురాణం నడిపిస్తున్నారు. దేశానికి వెన్నెముక అయిన యువత అత్యధికంగా దానికి బానిసవుతోంది. ఎప్పుడూ అందుబాటులో ఉండడంతో రాత్రి, పగలు తేడా లేకుండా తాగేసి ఆరోగ్యం పాడు చేసుకుంటున్నారు. అంతేకాక దానివల్ల కొన్నికుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయి. తాగి ప్రమాదాల్లో గాయపడి,మరణించి తల్లిదండ్రులకు శోకం మిగులుస్తున్నారు. నకిలీ మద్యంపై ఉక్కుపాదం మోపుతామన్న తెలంగాణ ప్రభుత్వం పల్లెల్లో బెల్ట్‌షాపులను నిర్మూలించాలి. అదేవిధంగా ఎపిసర్కారు సైతంఇలాంటి చర్యలు తీసుకోవాలి.

-తలారి గణేష్, వెల్లంకి, యాదాద్రిజిల్లా

### ప్రజాస్వామ్యంలోనే ఉన్నామా?

రాష్ట్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన జి.ఓ.లో రోడ్లపైన రోడ్డుకిరువైపులా ర్యాలీలు, సభలు జరపకూడదని చెప్పడం పాలకుల నిరంకుశ పోకడలకు పరాకాష్ఠ. అమరావతి రైతుల పాదయాత్రకూ ఇలాగే అడ్డంకులు సృష్టించి అభాసుపాలయ్యారు.గతంలో ఎన్నడూ, ఏ ప్రభుత్వంలో విధించని నిర్బంధాలు పాలకుల చేతకానితనం, వైఫల్యం, కుతంత్రపు ఆలోచనలకు అద్దంపడుతున్నాయి. గత నాలుగు సంవత్సరాలుగా పోలీసు నియామకాలు లేవు. ఉన్న పోలీసులు రాజకీయ ఒత్తిళ్లతో శాంతిభద్రతలు కాపాడడంలో చేష్టలుడిగి చేతులెత్తేశారు. ఈ జి.ఓ.ల ప్రహసనం ప్రజా విశ్వాసం కోల్పోయిన ప్రభుత్వం దిక్కుతోచక చేస్తున్న వెకిలి చేష్టలుగానే భావించాలి.

-జి.రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పన్నులు కట్టడమెందుకు?

కొద్దిరోజులు రోడ్లు బాగోలేకపోతే నష్టమేమీలేదని అధికార పార్టీ శాసనసభ్యులొకరు వ్యాఖ్యానించడం వారి బాధ్యతారాహిత్యానికి అద్దంపడుతున్నది. కొత్తరోడ్లు ఎలాగూ వేసే పరిస్థితిలేదు. ఉన్నరోడ్లు కూడా సరిగాలేకపోతే ప్రభుత్వం ఉన్నది ఎందుకు? ఇక ప్రజలు పన్నులు కట్టడమెందుకు? ఇటువంటి వారిని ప్రజలు ఎన్నుకోవడం పెద్ద తప్పు అని చెప్పాలి.అభివృద్ధికితోడ్పడని నాయకులను ఎన్నుకోకూడదు. ప్రజాధనం వృథా తప్ప ఒరిగేదేమీ ఉండదు.

-జి.రామకృష్ణ, ముస్తాబాద, కృష్ణాజిల్లా

### నోట్లరద్దు పద్ధతిగానే జరిగిందన్న కోర్టు..

రెండువేలపదహారు నవంబరు 8న ప్రధాని ప్రకటించిన నోట్ల రద్దుపై వ్యాజ్యాలని విన్న అత్యున్నత న్యాయస్థానం ఆ ప్రక్రియలో ప్రభుత్వం పరిధి మీరడం లాంటిదేమీ లేదని, అంతా పద్ధతి ప్రకారమే జరిగిందని తీర్పు వెలువరించింది. నలుగురు న్యాయమూర్తులుఇదేఅభిప్రాయం వెలిబుచ్చగా,ఒక్కరు మాత్రం సరికాదంటూ విభేదించారు.న్యాయస్థానం మద్దతు ప్రభుత్వానికి కొంచెం ఊరట. ఒకవేళ ఆ ప్రక్రియని న్యాయస్థానం తప్పుపట్టి ఉన్నావాస్తవంలో పెద్దప్రభావం ఏమీఉండేది కాదు. కానీ ప్రభుత్వం వైపు నుండి తప్పు జరిగినట్లు భావన స్థిరపడిపోయేది. ఎప్పుడో జరిగిపోయిన నిర్ణయం. పర్యవసానాలు కూడా అనుభవమైపోయాక అది తప్పోఒప్పోఅన్నది కేవలం మేధో మథనం కోసమే. అయినా విధానపరమైన నిర్ణయాల్లో న్యాయస్థానం ఎటూజోక్యం చేసుకోదు. నోట్లరద్దు విషయంలో రిజర్వు బ్యాంకుని సంప్రదించకుండా ఏకపక్షంగా హఠాత్తుగా ప్రభుత్వం నిర్ణయం తీసుకున్నదని పిటిషనర్ల వాదన.

-డా.డి.వి.జి.శంకరరావు, పార్వతీపురం

### టిఆర్టీకై నిరుద్యోగుల పడిగాపులు

వివిధ రకాల ఉద్యోగ నోటిఫికేషన్లు జారీ చేస్తున్న తెలంగాణ ప్రభుత్వం డి.ఎడ్ బి.ఎడ్ అభ్యర్థులు ఎంతో కాలంగా ఎదురు చూస్తున్న ఉపాధ్యాయ నియామక పరీక్ష టిఆర్టీ విషయంలో మాత్రం తీవ్ర నిర్లక్ష్య ధోరణి ప్రదర్శిస్తుంది. టెట్ అన్ని పరీక్షల కంటె ముందు నిర్వహించి టిఆర్టీకి మార్గం సుగమం చేసామని పేర్కొని ఎనిమిది నెలలు కావస్తున్నా టిఆర్టీ జాడే లేదు. వివిధ రకాల ఉద్యోగాలకి ఆర్థికశాఖ అనుమతి ఇస్తూ నోటిఫికేషన్లు కూడా జారీ చేస్తున్నారు. కానీ ఇంతవరకు టిఆర్టీకి ఆర్థికశాఖ అనుమతి ఇవ్వకపోవడం బాధాకరం.

-రావుల రామ్మోహన్‌రెడ్డి, జనగాం జిల్లా

### ప్రభుత్వ ఆస్పత్రులను పునరుద్ధరించాలి


ప్రస్తుత సమాజంలో ప్రజలు దేవుడిగా భావించే వైద్యులు కార్పొరేట్ ఆస్పత్రులలో అనవసరమైన మందులు, పరీక్షల పేరుతో లూటీ చేస్తున్నారు. వైద్యులు సైతం దళారులను నియమించుకొని వైద్యాన్ని దందాగా మార్చారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో వైద్యం అంటే ప్రాణాలతో చెలగాటంగా మారింది. ప్రైవేట్ ఆస్పత్రులపై ఉన్న నమ్మకాన్ని ఆసరాగా తీసుకుని అందిన కాడికి దండుకుంటున్నారు. ప్రభుత్వం ఇలాంటి వాటిపై చర్యలు చేపట్టి ప్రభుత్వ ఆస్పత్రులను పునరుద్ధరించాలి.

-పుప్పాల నవీన్ పటేల్, మహబూబాబాద్‌జిల్లా

# చైనా,రష్యా కొత్త ఒరవడులు

కనుమ ఎల్లారెడ్డి

రష్యా, చైనాకు దగ్గర కావడమా లేక చైనాయే రష్యాకు దగ్గర అవుతుందా అని తెలియాలంటే ఇద్దరి స్నేహం ఎంత కాలం ఉంటుందో చెప్పలేం. రష్యా చైనాతో ఒప్పందాలు చేసుకోవడం దరిమిలా భారత్ ప్రయోజనాలు దెబ్బతినవు. ఎటొచ్చి చైనాతోనే రష్యాకు ఇబ్బందులు పరిణమించే సూచనలు ఉన్నాయి. ఎందుకంటే రష్యా, భారత్‌ల స్నేహం ఎన్నో ఏళ్ల నుంచి కొనసాగుతోంది. భారత్‌ను వదులుకోవడం సుతారము రష్యాకు ఇష్టం ఉండదు. కానీ చైనా అలా కాదు భారత్‌తో కయ్యానికే కాలుదువ్వే పరిస్థితి. రెండు దేశాల మధ్య ఎన్నో ఉద్రిక్తతలు వచ్చాయి. సరిహద్దుల్లో అలజడులు, చొరబాటు చర్యలు ఉన్నాయి. ఒక్కోసారి దేశాల మధ్య కాల్పులు కూడా జరుగుతుంటాయి. రెండు దేశాలు కాల్పులు కాని, అంతరంగిక వ్యవహారాల్లో జోక్యం చేసుకోమని పంచశీల ఒప్పందం 1954 లో చేసుకున్నాయి. అయితే చైనా ఒప్పందాన్ని తుంగలో తొక్కి భారత్‌పైకి దాడికి ఉపక్రమించి భారత్‌ను దెబ్బతీసింది. ఇది భారత్‌తో చైనా చేసుకున్న ఓ ఒప్పందం. అయితే రష్యా,చైనా మధ్య ద్వైపాక్షిక సంబంధాలు ఎంతవరకు మెరుగుపడతాయో చెప్పలేం. 2023లో రెండు అగ్రరాజ్యాలు వీడియో లింక్ ద్వారా సమావేశం కావడం ఇదే ప్రథమం. ఈ సందర్భంగా పుతిన్‌రెండు దేశాల మధ్య సాంకేతిక సహకారం, స్థిరత్వం, సైనిక మొదలగు అంశాలు చర్చకు వచ్చాయని వాటిని బలోపేతం చేస్తామని చెప్పారు. రెండు దేశాల సహకారమే మా ముందున్న లక్ష్యం అని ఇరువురు పేర్కొన్నారు. ఈ దిశలో సమన్వయం పెంచుకోవాలని, దేశ ప్రజలకు ఉపయుక్తమైన ప్రయోజనాలు, సంబంధాలు మెరుగుపరుచుకోవాలని పునరుద్ఘాటించారు. పుతిన్ ఉక్రెయిన్‌పై యుద్ధం చేయడం దృష్ట్యా సైనికసహకారాన్ని విస్తరించుకోవాలనే కోరిక వ్యక్తం చేశారు.



విశ్వంలో దేశాల మధ్యపెరుగుతున్న ఉద్రిక్తతలు నేపథ్యంలో రష్యా,చైనాలు ముందుకు వచ్చి శాంతిస్థాపనకు కృషి చేయడమే మా లక్ష్యం అని చెప్పారు. రష్యా, చైనా సంబంధాలలో సైనిక కూటమి అనేది ఒక ప్రత్యేకతను సంతరించుకుందని ఇరువురి మధ్య సాయుధ దళాల సహకారం, దృఢతరం కావాలని రష్యా అధ్యక్షుడు పుతిన్ పేర్కొన్నారు. చైనా అందుకు ఒక అడుగు ముందుకు వేసి రష్యాతో వ్యూహాత్మక సహకారాన్ని పెంచుకోవడానికి ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటామని పేర్కొన్నారు. రష్యా, ఉక్రెయిన్‌పై దాడి చేయడం సబబేనని పేర్కొంది. ఆ దాడిని ఖండించడానికి కూడా నిరాకరించింది. ఉద్రిక్తతలు సృష్టించి ఇప్పుడు శాంతి చర్చలు అంటే సమస్య పరిష్కారం కాదని చైనా పేర్కొంది. రష్యా, ఉక్రెయిన్ దేశాలను నిశితంగా పరిశీలిస్తే ఇక శాంతి చర్చలు ఉండవని స్పష్టమవుతోంది. ఉక్రె యిన్‌కు చెక్ పెట్టాలని రష్యా, చైనాతో సంబంధాలు పటిష్ట పరుచుకుందని తెలుస్తోంది. అదేవిధంగా చైనా కూడా అమెరికా తో విభేదించి రష్యాను మిత్ర దేశంగా పేర్కొంటూ రెండు దేశాల సహాయ సహకారాలు అంతర్జాతీయ ఒరవడి కొత్త పుంతలు తొక్కుతాయని పేర్కొన్నారు. క్రెమ్లిన్, బీజింగ్ రెండు కూడా కొత్త ఒరవడి సృష్టించడానికి ఏర్పాటైన సహకారాన్ని దృఢతరం చేస్తామని ప్రకటించారు. రష్యా, చైనా ఒప్పందం, సహకారం భారత్ నిశితంగా గమనిస్తోంది. అటు రష్యా కూడా, చైనాతో సహకారాన్ని ఆశించినా పూర్తి నిబద్ధత చూపలేదు.చైనా మాటలకు అంతుపొంతు ఉండదని రష్యాఆలోచన.ఎందుకంటే భారత్‌తో చేసుకున్న పంచశీల ఒప్పందం తుంగలోకి తొక్కింది. స్నేహమంటే భారత్‌తోనే కొనసాగిస్తామని, రష్యా, భారత్ స్నేహం తిరుగులేదని రష్యా అభిప్రాయంగాఉంది. ఇప్పుడు అంతర్జాతీయ స్థాయిలో రష్యా, ఉక్రెయిన్‌ల యుద్ధం పర్యవసానంగా చైనా ఎటువంటి సహకారం అందిస్తుందోనని రష్యాకు కాసింత అనుమానంగా ఉంది. ఏదిఏమైనా రెండు దేశాలు ఓ కొత్త ఒరవడిని సృష్టించుకున్నాయని చెప్పకతప్పదు. ●

# పింఛన్లు, రేషన్ కార్డులుంటేనే ప్రజాసంక్షేమం

బి.బి.రామకృష్ణారావు

వృద్ధాప్యం మరో బాల్యం లాంటిది అంటారు. అలాంటి వృద్ధులకు నిబంధనల పేరుతో రాష్ట్రవ్యాప్తంగా వేలాది సామాజిక పింఛనులు, రేషన్‌కార్డులు రద్దు చేయడానికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రయత్నాలు చేయడం బాధాకర విషయం. నోటిదగ్గర కూడు లాగేసుకోవడం లాంటిదని లబ్ధిదారులు వాపోతున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి హామీ మేరకు పింఛను రూ. 2500 నుంచి రూ.2750 వరకు జనవరి నుంచి పెంచడం అభినందించతగ్గదే. పింఛనుదార్లు ఎక్కువగా పేదలు, కింది మధ్యతరగతి వృద్ధులే ఎక్కువగా ఉంటారు. వృద్ధులందరూ ఆత్మగౌరవంతో జీవించడానికి తమ పిల్లల మీద ఆధారపడకుండా అందరికీ పింఛన్లు ఇవ్వాలని సామాజిక వేత్తలు కోరుతున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో గ్రామ,వార్డు సచివాలయాల అధికారులు జనవరి నుంచి పింఛను రాదని లబ్ధిదారులకు నోటీసులు అందచేస్తున్నారు. దీంతో లబ్ధిదారులు ఆందోళన చెందుతున్నారు. ఇక మందులు లాంటివి ఎలాకొనుగోలు చేయాలని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 300 యూనిట్లు కన్నా ఎక్కువ విద్యుత్ వినియోగిస్తున్నారనో, వెయ్యి చదరపు అడుగుల స్థలంలో ఇల్లు ఉన్నదనో, తమ పిల్లలకు నాలుగు చక్రాల మోటారు వాహనం ఉందనో లాంటి కారణాలతో వచ్చే నెల నుండి పింఛన్లు ఇవ్వమని సంబంధిత అధికారులు నోటీసులు జారీ చేస్తున్నారు. తమకు సంపాదనే లేనప్పుడు ఈ నిబంధనలు ఏమిటని ప్రశ్నిస్తున్నారు. ఈ నిబందనలు హేతుబద్ధంగా, న్యాయంగా, ధర్మంగా లేవంటున్నారు. పేద, కింద మధ్యతరగతికి చెందిన వారికి సాధారణంగా సొంత ఇండ్లు ఉండవు. ఒకవేళ ఉంటే లబ్ధిదారుల పిల్లలు అంతా ఒకే ఇంట్లో ఉంటే కరెంటు బిల్లు ఎక్కువ వచ్చే అవకాశం ఉంది. అలాగే శిధిలావస్థలో ఉన్న పురాతన ఇళ్లు సామాన్యులకు ఉంటాయి. ఇల్లు పెద్దదే ఉండవచ్చు. కానీ వాటివల్ల అద్దెలు లాంటి ఆదాయాలు పెద్దగా రావు. పిల్లలు అంతా ఆ ఇంట్లోనే నివాసం ఉండవచ్చు. అలాంటప్పుడు వారు ఎలా అనర్హులు అవుతారనే ప్రశ్న ఉదయిస్తోంది. లబ్ధిదారుల పిల్లలకు నాలుగు చక్రాల మోటారు వాహనాలు ఉంటే పింఛను రద్దు చేస్తామని నోటీసులు ఇస్తున్నారు. ఫీజులు ప్రభుత్వం చెల్లించడంతో సామాన్యులు పిల్లలు కూడా ఏవిధంగా డిగ్రీ పూర్తి చేస్తున్నారు. వారికి ప్రభుత్వాలు ఉద్యోగం ఇవ్వకపోయినా ఏదో



ఒక ప్రైవేట్ ఉద్యోగం వెతుక్కుంటున్నారు. లేనియెడల నాలుగు చక్రాల పాత మోటారు వాహనాన్ని అద్దెకు తిప్పి జీవనం సాగిస్తున్నారు. లక్షో, రెండు లక్షల రూపాయలతో పాత చిన్నకారో, పాతలారీయో, పాత గూడ్స్ వాహనమో కొని లబ్ధిదారులు రిజిస్టర్ చేయించుకుంటున్నారు. వారి పిల్లలకు పెళ్లయి, పిల్లలున్నా పింఛను లబ్ధిదారులు రేషన్ కార్డులోనే వారి పేరు ఉండటంతో పింఛనుకు, రేషన్ కార్డుకు అనర్హులని నోటీ సులు ఇస్తున్నారు. మా పిల్లలు పేరు మీద మోటారు వాహనాలు ఉంటే తమ పింఛనుతోపాటు రేషన్‌కార్డు రద్దు అవడమేమిటో లబ్ధిదారులకు అర్థంకావడం లేదు. ఏదో ఒక పనిచేస్తూ పెళ్లి అయిన తర్వాత రేషన్‌కార్డును పొంది, వృద్ధాప్యంలో రద్దు చేస్తే ఆత్మగౌరవంతో ఎలా బతకాలని అంటున్నారు. రేషన్‌కార్డు రద్దు చేస్తే ఆరోగ్యశ్రీకార్డు కూడా రద్దవుతుంది. ఆరోగ్యశ్రీ ద్వారా వైద్యం చేయించుకోవడం సాధ్యంకాదు. ఈ విధంగా హేతుబద్ధంగా లేని నిబంధనల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వేలాది మందికి పింఛన్లు రద్దయ్యే అవకాశం ఉందని వార్తలు వస్తున్నాయి. ఒక్కో జిల్లాలో సుమారు 10వేల వరకు పింఛను రద్దయ్యే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. కొన్ని పార్టీలు పింఛన్లు, రేషన్ కార్డులు రద్దుచేస్తే ఆందోళన చేస్తామని హెచ్చరిస్తున్నాయి. ఈ పరిస్థితుల్లో నవరత్నాలకు చెందిన 95 శాతం హామీలు అమలు చేసిన నిబంధనలు పేరుతో కొంత మంది వృద్ధులు పింఛన్లు, రేషన్‌కార్డులు రద్దు చేస్తే ప్రభుత్వంపై వ్యతిరేకత వచ్చే అవకాశం ఉంది. ఇంతవరకూ ఏ ప్రభుత్వం అమలు చేయని సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేసింది. అలాంటి కీర్తి పొందిన ప్రభుత్వం వృద్ధుల పింఛన్లు రద్దు చేయడం న్యాయం కాదు. సుమారు 50 సంవత్సరాలు ఏదో ఒక పనిచేసి ఉత్పత్తిలో పాలుపంచుకుని దేశానికి సేవ చేసిన వారికి చివరి దశలో పింఛను, రేషన్‌కార్డు రద్దు చేయడం సంక్షేమ ప్రభుత్వం చేయవలసిన పనికాదు. ధనికులైన ప్రజాప్రతినిధుల పింఛన్లు రద్దు చేసి పేద, మధ్యతరగతి వృద్ధులకు పింఛన్లు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది. పింఛను రద్దు చేస్తే పిల్లలు సరిగ్గా చూడక మనో వ్యథతో త్వరగా వృద్ధులు చనిపోయే అవకాశం ఉంది. పింఛను ఇవ్వడం వల్లనే కొంత వరకు పిల్లలు వృద్ధాప్యంలో తల్లిదండ్రులను చూస్తున్నారు. అందరికి పింఛన్లు ఇచ్చి మానవాభివృద్ధి సూచికలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ముందుంటుందని ఆశిద్దాం. ●

ఎడిట్ పేజీకి..

ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

## డెహ్రాడూన్ నుంచి ముంబై ఆసుపత్రికి
# రిషబ్ తరలింపు



**డెహ్రాడూన్, జనవరి 4:** రోడ్డు ప్రమాదంలో గాయపడి డెహ్రాడూన్‌లోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చికిత్స తీసుకుంటున్న ప్రముఖ క్రికెటర్ రిషబ్‌ను ముంబైలోని ఓ ఆసుపత్రికి తరలించనున్నారు. గత శుక్రవారం పంత్ నడుపుతున్న కారు ఘోర రోడ్డు ప్రమాదానికి గురవడం తెలిసిందే. మోకాలులో లిగమెంట్ కట్ అయిపోవడంతో పాటు, నుదురు, వీపుపై గాయాలయ్యాయి. అప్పటి నుంచి అతడికి డెహ్రాడూన్‌లోని ఓ ఆసుపత్రిలో చికిత్స చేస్తున్నారు. మెరుగైన చికిత్స కోసం పంత్‌ను ముంబైలోని ఓ ఆసుపత్రికి తరలించాలని బిసిసిఐ భావిస్తున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. అంతేకాకుండా బిసిసిఐ ప్యానెల్ వైద్యులు రిషబ్ పంత్ వైద్య రిపోర్ట్‌లను పరిశీలించి, అతడి తాజా పరిస్థితిపై నివేదిక ఇవ్వనున్నారు. దీని ఆధారంగా అవసరమైతే మెరుగైన చికిత్స కోసం అతడ్ని విదేశానికి తరలించే ఆలోచన చేస్తున్నట్లు, ముఖ్యంగా లండన్‌కు తరలించొచ్చని సమాచారం. మరోవైపు చికిత్సతో పంత్ క్రమంగా కోలుకుంటున్నాడన్నది తాజా సమాచారం. మళ్లీ పంత్ బ్యాట్ పట్టాలంటే మోకాలు లిగమెంట్ సమస్య పూర్తిగా నయం కావాలి. ఈ విషయంలోనే అతడికి మెరుగైన వైద్యం అందించాలన్నది బిసిసిఐ యోచనగా తెలుస్తోంది. చికిత్సతో పంత్ కోలుకోవడాన్ని బిసిసిఐ పర్యవేక్షించనున్నట్లు విశ్వసనీయ వర్గాలు తెలిపాయి. పంత్ త్వరగా కోలుకోవాలని తోటి క్రికెటర్లు, అభిమానులు కూడా కోరుకుంటున్నారు.

# గ్రీన్ హైడ్రోజెన్ మిషన్‌కు రూ.19,744కోట్లు
## కేంద్ర కేబినెట్ ఆమోదం



**న్యూఢిల్లీ,జనవరి 4:** కేంద్ర కేబినెట్ జాతీయ హరిత హైడ్రోజెన్ మిషన్‌కు 19,744 కోట్లరూపాయలు కేటాయించింది. స్వచ్ఛ ఇంధన ఉత్పత్తిరంగంలో ప్రపంచ హబ్‌గా భారత్‌ను తీర్చిదిద్దేందుకు వీలుగా ఈ మొత్తం కేటాయించినట్లు ప్రభుత్వంప్రకటించింది. ప్రధానిమోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాలకేబినెట్ ఈమేరకు ఆమోదించినట్లు కేంద్రమంత్రి అనురాగ్ ఠాకూర్ వెల్లడించారు. ప్రాథమికంగా ఈ మిషన్‌కు 19,744 కోట్లు కేటాయించామని, సైట్ పథకంకోసం ఇందులోనే 1466 కోట్లు కూడా ఉన్నట్లు తెలిపారు. పైలట్‌ప్రాజెక్టులకు ఈమొత్తం వినియోగిస్తారు. పరిశోధన అభివృద్ధిరంగాలకు 400 కోట్లు, మిషన్ ఇతర విభాగాలకు రూ.388 కోట్లు కేటాయించారు. పునరుత్పత్తి విద్యుత్ మంత్రిత్వశాఖ ఈస్కీం అమలుకోసం మార్గదర్శకాలురూపొందిస్తుంది. హరిత హైడ్రోజన్ ఉత్పత్తిసామర్థ్యం కనీసం ఐదు ఎంఎంటి అంటే పదిలక్షల మెట్రిక్‌టన్నులు సాలీనా ఉత్పత్తి చేసేటట్లు ఉండాలి. 2030నాటికి భారత్‌లో పునరుత్పత్తి ఇంధన సామర్థ్యం 125 గిగావాట్లకు చేర్చేటట్లుగా ఈ ఉత్పత్తిరంగం సామర్థ్యం పెరగాల్సి ఉంటుంది. అంతేకాకుండా ఆరులక్షల మందికి ఉద్యోగాలతోపాటు ఎనిమిదిలక్షలకోట్ల పెట్టుబడులు కూడా అందుతాయని కేబినెట్ అంచనావేసింది. ఇప్పటివరకూ దిగుమతిచేసుకుంటున్న శిలాజ ఇంధనాలకు లక్షకోట్లవరకూ వ్యయం అవుతోంది. ఈపథకం వల్ల 2030నాటికి హరితవాయు ఉద్గారాలను 50 మిలియన్ మెట్రిక్ టన్నులవరకూ తగినంచేందుకు వీలవుతుందని కూడా కేబినెట్‌లో చర్చించారు. అంతేకాకుండా ఈ మిషన్‌వల్ల ఎగుమతి అవకాశాలను కూడా సృష్టిస్తుంది. గ్రీన్ హైడ్రోజెన్‌తోపాటు సహ ఉత్పన్నాలు, పారిశ్రామిక, మొబిలిటీ, ఇంధనరంగాల్లో కర్బన ఉద్గారాలను కూడా తగ్గిస్తుంది. ఇక ఇంధన దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గిస్తుంది. దేశీయంగా ఉత్పత్తిరంగ సామర్థ్యాలను పెంపొందిస్తుంది. మరింతగా ఉపాధి అవకావాలను కల్పిస్తుంది. అత్యాధునిక టెక్నాలజీని అందిపుచ్చుకోవడంతో పాటు ఈ రంగంలో మరింత పెట్టుబడులను పెంచుతుందని అంచనావేసారు. డిమాండ్ సృష్టితో పాటు, ఉత్పత్తి, వినియోగం, గ్రీన్ హైడ్రోజెన్ ఎగుమతులకు కూడా తోడ్పడుతుంది. అన్ని సంబంధిత మంత్రిత్వ శాఖలు, ప్రభుత్వశాఖలు, ఏజెన్సీలు, సంస్థలు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపరిధిలో సమన్వయంతోకూడిన కార్యాచరణ అమలుచేయాలని మిషన్ లక్ష్యాలను చేరుకోవాలని కేబినెట్ సూచించింది.


ఈ మొత్తం వ్యవస్థకు కేంద్ర పునరుత్పత్తి ఇంధన వనరులశాఖ పర్యవేక్షణచేస్తుందనినిర్ణయించారు.

అంతేకాకుండాప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్యాన్ని కూడాపెంపొందించేందుకునిర్ణయించారు. వ్యూహాత్మక హైడ్రోజెన్ ఇన్నొవేషన్ భాగస్వామ్యం(షిప్) పథకం కూడా ఈ మిషన్‌లో ఒక అంతర్భాగం. ఆర్‌అండ్‌డి ప్రాజెక్టులు లక్ష్యసాధన దిశగా, నిర్ణీత వ్యవధిలో పూర్తయ్యేటట్లు మంత్రిత్వశాఖ చూస్తుంది. అంతర్జాతీయంగా అమలవుతున్న టెక్నాలజీలను అనుసంధానం చేసి సమన్వయంతోకూడిన వృత్తినైపుణ్య విధానం ఈ మిషన్‌లో అంతర్భాగంగా ఉంటుంది.

# 67 కోట్లను దాటేసిన మహమ్మారి మరణాలు
## ప్రపంచంలో 66.62 కోట్ల కరోనా కేసులు

**జెనీవా, జనవరి 4:** ప్రపంచదేశాల్లో కరోనా ఇప్పటికీ ఉధృతమవుతూనే ఉంది. చిన్న చిన్నదేశాల్లో వైరస్ మరోసారి ప్రజలను భయకంపితులను చేస్తోంది. ప్రపంచ వ్యాప్తంగా బుధవారం నాటికి మొత్తం 66.62 కోట్లమందికికరోనాసోకి 67.01 లక్షలమంది చనిపోయారు. మరో 42,196 మంది పరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 63.81 కోట్లకుపైగా నమోదుకాగా మరో 2.13కోట్లమందికిపైగా ఇప్పటికీ వైరస్‌తో సతమతం అవుతున్నారు. యూరోప్ దేశాల్లో మొత్తంకరోనా కేసులు 24.32 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 19.83 లక్షలమంది చనిపోయారు. మరో 7527 మందిపరిస్థితి విషమించింది. రికవరీలు 23.76 కోట్లకుపైగా నమోదుకాగా మరో 35.34 లక్షలమంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే కొనసాగుతున్నారు. ఉత్తర అమెరికా దేశాల్లో మొత్తం 12.16 కోట్లకుపైగా కరోనా బాధితులుంటే వారిలో 15.79 లక్షలమంది చనిపోయారు. మరో 9648 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 11.64 కోట్లకుపైగా నమోదుకాగా మరో 36.40 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. ఆసియా దేశాల్లో మొత్తంకరోనా బాధితులు 20.79 కోట్లకుపైగా నమోదుకాగా వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 13,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.41కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.23 కోట్లమందిఇప్పటికీ వైరస్‌తో పోరాటంచేస్తూనే ఉన్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 20.79 కోట్లమందికికరోనాసోకి వారిలో 15.14 లక్షలమంది చనిపోయారు. మరో 13,696 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 19.41 కోట్లకుపైగా నమోదుకాగా మరో 1.23 కోట్లమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాటం చేస్తున్నారు. దక్షిణ అమెరికా దేశాల్లో మొత్తం 6.70 కోట్లమందికికరోనాసోకి వారిలో 13.42 లక్షలమంది చనిపోయారు. మరో 10,333 మందిపరిస్థితి ఆందోళనగా ఉంది. రికవరీలు 6.45కోట్లకుపైగా నమోదుకాగా మరో 11.32 లక్షలమంది ఇప్పటికీ మృత్యువుతో పోరాడుతున్నారు. ఆఫ్రికా దేశాల్లో మొత్తం 1.27 కోట్లకుపైగా కరోనా కేసులునమోదుకాగా వారిలో 2,58,366 మంది చనిపోయారు. రికవరీలు 1.20కోట్లమందికిపైగా రికవరీకాగా మరో 4,44,196 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లో వైరస్‌తో సతమతం అవుతున్నారు. 19 ద్వీపకల్పదేశాలపరంగాచూస్తే మొత్తం 1.36 కోట్లమందికికరోనాసోకి వారిలో 23,474 మందిచనిపోయారు. రికవరీలు 1.33కోట్లకుపైగా ఉన్నాయి. మరో 2,59,693 మంది ఇప్పటికీ ఆసుపత్రుల్లోనే చికిత్సలుపొందుతున్నట్లు తేలింది.

## పశువుల అక్రమ రవాణా కేసులో
## టిఎంసినేత అనుబ్రతా మండల్‌కు బెయిల్ నిరాకరణ



**కోల్‌కత్తా,జనవరి 4:** పశువులఅక్రమరవాణా కేసులో టిఎంసి నేత అనుబ్రతా మండల్ బెయిల్‌పిటిషన్‌ను కోల్‌కత్తా హైకోర్టు తిరస్కరించింది. మండల్ తరపున సీనియర్ న్యాయవాది కేంద్ర మాజీ మంత్రి కపిల్‌సిబాల్ వాదనలు వినిపించారు. తృణమూల్ కాంగ్రెస్‌నేతగానుభీర్‌భుమ్ జిల్లా అధ్యక్షుడుగా ఉన్న మండల్ 145 రోజులుగా కస్టడీలోనే ఉన్నట్లు ఆయన కోర్టుకు నివేదించారు. అయితే ఈకేసులో ప్రధాన నిందితుడు బిఎస్‌ఎఫ్ అధికారి సతీష్‌కుమార్‌కు కేవలం 33 రోజుల్లోనే బెయిల్‌మంజూరుచేసారని ఆయన తెలిపారు. పశువుల అక్రమరవాణాకేసుకు సంబంధించి కేంద్రదర్యాప్తుసంస్థ సిబిఐ మండల్‌ను అరెస్టుచేసిన సంగతి తెలిసిందే. అయితే సిబిఐ ఈ వాదనను వ్యతిరేకించింది. విచారణకు ఆటంకం కలిగిస్తారని, పశువుల అక్రమరవాణాకేసులో సాక్షులను ఒత్తిడిచేసే ప్రమాదం ఉందని వాదించింది. జస్టిస్ జోయ్‌మాల్య బాగ్చి, ఎకె గుప్తాలతోకూడిన డివిజన్ బెంచ్ బెయిల్ అభ్యర్థనను తిరస్కరించింది. ఈ తరుణంలో కోర్టు నిందితుడి అభ్యర్థనను పరిగణనలోనికి తీసుకోలేదని స్పష్టంచేసింది. సిబిఐ తన రాజకీయ పలుకుబడిని ఉపయోగించి బీర్‌భుమ్‌జిల్లానుంచి బంగ్లాదేశ్‌కు పశువుల అక్రమరవాణాను సజావుగా సాగేందుకు పావులు కదిపారని వాదించింది. అయితే మండల్ తరపు న్యాయవాది ఇందుకు సంబంధించి సిబిఐ ఎలాంటి ఆధారాలను సాధించలేకపోయిందన్నారు.


## మద్యం మత్తులో మహిళపై మూత్రవిసర్జన

**న్యూయార్క్, జనవరి 4:** పీకల దాకా మద్యం సేవించిన వ్యక్తి ఎయిర్ ఇండియా ఫ్లైట్‌లో ఓ అసహ్యకరమైన పని చేశాడు. ఈ విషయం ఆలస్యంగా వెలుగు చూడగా, ఎయిర్ ఇండియా కూడా ఇది నిజమేనని అంగీకరించింది. నవంబరు 26న జరిగిన ఈ ఘటన వివరాలను పరిశీలిస్తే, న్యూయార్క్ నుంచి న్యూఢిల్లీకి వస్తున్న ఎయిర్ ఇండియా ఫ్లైట్ ఎఐ102, బిజినెస్ క్లాస్‌లో ఓ సీనియర్ సిటిజన్ మహిళ ప్రయాణిస్తోంది. విమానంలో లైట్స్‌ను ఆఫ్ చేసిన తర్వాత, అదే తరగతిలో ప్రయాణిస్తున్న ఓ తాగుబోతు వ్యక్తి లేచి సదరు మహిళ సీటు వద్దకు వచ్చి మూత్ర విసర్జన చేశాడు. ఆ తర్వాత కూడా అతడు అక్కడే నిలుచుని ఉండడంతో, తోటి ప్యాసింజర్ ఒకరు అక్కడి నుంచి వెళ్లాలని కోరాడు. ఈ చెత్త పని గురించి సదరు బాధిత మహిళ నేరుగా టాటా గ్రూప్ ఛైర్ పర్సన్ చంద్రశేఖరన్ దృష్టికి తీసుకెళ్లారు. జరిగిన ఘటన పట్ల క్యాబిన్ క్రూ సిబ్బందిలో ఏ మాత్రం చలనం లేదని, ఓ జత పైజామా ఇచ్చి మార్చుకోవాలని సూచించారే కానీ, సదరు ప్యాసింజర్‌పై ఎలాంటి చర్యలు తీసుకోలేదని అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ ఘటన గురించి పోలీసు, నియంత్రణ సంస్థకు తెలియచేశామని, సదరు బాధిత మహిళతో ఎప్పటికప్పుడు సంప్రదింపులు చేస్తున్నట్లు ఎయిర్ ఇండియా తెలిపింది. విచారణ అనంతరం నిందితుడిపై తగిన చర్య తీసుకుంటామని ప్రకటించింది. సదరు ప్రయాణికుడిని నో ఫ్లై జాబితాలో చేర్చేందుకు ఓ కమిటీని ఏర్పాటు చేసింది.

## మధ్యప్రదేశ్ బిజెపి బహిష్కృత నేత
# హోటల్ కూల్చివేత!

**భోపాల్, జనవరి4:** నేరారోపణలు ఎదుర్కొంటున్న బహిష్కృత బిజెపి నేతకు చెందిన అక్రమ కట్టడాన్ని మధ్యప్రదేశ్ సర్కార్ కూల్చివేసింది. అనుమతుల్లేకుండా, రోడ్డును ఆక్రమించి కట్టిన హోటల్‌ను నేలమట్టం చేసింది. మధ్యప్రదేశ్‌లో అధికారులు డైనమేట్స్ పెట్టి హోటల్‌ను కూల్చి వేశారు. మధ్యప్రదేశ్‌కు చెందిన బిజెపి బహిష్కృత నేత మిశ్రి చాంద్ గుప్తా తన ప్రత్యర్థి జగదీశ్ యాదవ్‌ను హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్నారు. కిందటి యేడాది డిసెంబర్ నెల 22వ తారీఖున తన కారుతో యాదవ్‌ను తొక్కించి చంపారని ప్రచారం జరుగుతోంది. అప్పటి నుంచి గుప్తా పరారీలో ఉన్నారు. గుప్తాపై పోలీసులు కేసు నమోదు చేశారు. అయితే గుప్తాను ఇంతవరకు పట్టుకోకపోవడంపై స్థానికంగా విమర్శలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఇండోర్‌లోని చాంద్ గుప్తాకు చెందిన హోటల్ జైరామ్ ప్యాలెస్‌ను అధికారులు కూల్చేశారు. గుప్తా ఈ హోటల్‌ను రోడ్డును ఆక్రమించి కట్టారని ఇప్పటికే నోటీసులు జారీ చేశారు. గ్రౌండ్ ఫ్లోర్‌లో 60 డిటోనేటర్లు అమర్చారు. అన్ని జాగ్రత్తలు తీసుకుని జైరామ్ ప్యాలెస్‌ను కూల్చిశారు.

## 18 యేళ్ల వరకు లెక్కలు చదవాల్సిందే!
### బ్రిటన్లకు తప్పనిసరి చేయనున్న సునాక్



**లండన్, జనవరి4:** ద్రవ్యోల్బణం, వైద్య సేవల్లో సంక్షోభం, జీతాలు పెంచాలని సిబ్బంది సమ్మెకు దిగడం వంటి పలు సమస్యలు బ్రిటన్ అధికార కన్జర్వేటివ్ పార్టీని చుట్టుముట్టాయి. ఈ క్రమంలో కొత్త సంవత్సరంలో ఆ దేశ ప్రధాని రిషిసునాక్ మొదటి ప్రసంగం చేయనున్నారు. దీర్ఘకాలిక సమస్యలకు పరిష్కారం చూపడానికే ప్రాధాన్యం ఇవ్వనున్నట్లు తెలుస్తోంది. ఇది నా అనుభవపూర్వకంగా గ్రహించాను. జీవితంలో నేను పొందిన ప్రతి అవకాశం విద్య వల్లనే లభించిందది. అందుకు నేను అదృష్టంగా భావిస్తున్నాను. ప్రతి చిన్నారికి అత్యుతన్న ప్రమాణాలతో కూడిన విద్యను అందించాలనే ఉద్దేశంతోనే నేను రాజకీయాల్లోకి వచ్చాను. సరైన ప్రణాళికతో దీనిని అందించాలనుకుంటున్నాను. ప్రపంచంలోని అత్యుత్తమ విద్యావ్యవస్థలతో మనం పోటీ పడలేకపోవడానికి నాకు కారణం కనిపించడం లేదు. ప్రస్తుతం 16 నుంచి 19 యేళ్ల మధ్య వయసులో ఉన్న సగం మంది యువత గణితాన్ని పాఠ్యాంశంగా ఎంచుకోవడం లేదు. మన పిల్లలకు ఇంతకుముందుతో పోలిస్తే భవిష్యత్తులో ఉద్యోగాలకు అనలిటికల్ నైపుణ్యాల అవసరం తప్పనిసరి. ఆ నైపుణ్యాలు లేకుండా వారిని బయటకు పంపించడం వారిని నిరాశ పరచడమే అవుతుంది అని మెరుగైన బ్రిటన్‌ను తీర్చిదిద్దడంపై సునాక్ దృష్టి పెట్టారని తెలుస్తోంది. 18 యేళ్ల వయసులో ఉన్న విద్యార్థులు గణితాన్ని ఎంచుకోవాల్సి ఉంటుందని చెప్పారు. అలాగే దేశం పట్ల గర్వంగా ఉండాలని, ద్రవ్యోల్బణం, ఇంధన బిల్స్, వైద్య సేవల సంక్షోభం గురించి ఆందోళన చెందవద్దని చెప్పారు. అక్రమ వలసల సమస్యకు పరిష్కారం ఉపకరిస్తుందన్నారు. గత కొద్దికాలంగా కన్జర్వేటివ్ పార్టీ అనేక వివాదాలతో సతమతమవుతోంది. నెలల వ్యవధిలో ముగ్గురు ప్రధానులు మారడంతో ప్రజల్లో ఆ పార్టీపై వ్యతిరేకత మొదలైంది. దేశంలో ప్రస్తుత ఆర్థిక, ఇంధన సమస్యలు కూడా దీనికి తోడయ్యాయి.

## ఢిల్లీలో మరో యువతికి కత్తిపోట్లు

**న్యూఢిల్లీ,జనవరి 4:** ఢిల్లీలోమరో విషాదఘటన చోటుచేసుకుంది. 21 ఏళ్ల యువతిని ఆమె స్నేహితుడే కత్తితోపొడిచాడు. ఒకటిరెండుసార్లుకాదు సుమారు ఐదారుసార్లు కత్తితోపొడిచినట్లు పోలీసులకు ఫిర్యాదు అందింది. ఆదర్శనగర్‌లో జరిగిన ఈసంఘటన వివరాల్లోకి వెళితే తనతో స్నేహాన్ని కట్‌చేసిందన్న కోపంతో ఆతడు ఈ దారుణానికి పాల్పడినట్లు తెలుస్తోంది. నిందితుడు సుఖ్వందర్‌ను అరెస్టుచేసారు. ఆతడిపై ఐపిసి 307 కింద కేసునమోదుచేసి దర్యాప్తుచేస్తున్నారు. వారిద్దరూ చాలాకాలంగా స్నేహితులని, ఇటీవలే వారిద్దరిమధ్య మాటలు లేవని, దీనితో ఆతడు ఆగ్రహానికి లోనయ్యాడని కత్తితో దాడిచేసిన సుఖ్వందర్ అక్కడినుంచి పారిపోయాడన్నారు. అంబాలాకు పరారైన ఆతడినిపోలీసులు పట్టుకున్నారని, కత్తిపోట్లతోప్రాణాపాయ స్థితిలో ఉన్న ఆ యువతిని బాబు జగ్జీవన్‌రామ్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు తెలిపారు.

## ఒక్కరోజులో కరోనా కేసులు 175
### దేశంలో మొత్తం కరోనా బాధితులు 4,46,79,131

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, జనవరి4:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 175కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,46,79,131 కి చేరిందని కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది.మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,41,45,854 మంది కోలుకోగా 2570 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు.ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,30,707కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది.ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.19శాతంగా ఉంది. మహారాష్ట్రలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 81,36,709కి చేరగా, 79,88,156 మంది వరకు కోలుకున్నారు. 1,48,417మంది ప్రాణాలు కోల్పోయారు. కేరళలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 68,28,609కి చేరింది. అందులో 67,55,632మంది కోలుకున్నారు. 71,558మంది మరణించారు. కర్ణాటకలో కరోనా పాజిటీవ్ కేసుల సంఖ్య 40,72,110 చేరింది.అందులో 40,31,494మంది కోలుకున్నారు.

# అంధకారంలోకి దాయాది పాక్
## విద్యుత్ ఆదా కోసం మాల్స్ మూసివేత



**ఇస్లామాబాద్, జనవరి 4:** కొత్త సంవత్సరం పాకిస్థాన్‌కి కన్నీటిని తెచ్చింది. ఇప్పటికే పాక్ ఆర్థికం శ్రీలంక బాటలో నడుస్తోంది. ఏ క్షణంలోనైనా అప్పుల ఊబిలో కూరుకున్న దాయాది అంధకారంలోకి జారుకుంటుందని ఇప్పటికే ఆర్థిక వేత్తలు పలు మార్లు హెచ్చరించారు. ఆర్థిక రంగం కుదేలవడంతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న పాకిస్థాన్ ప్రభుత్వం వీలు కుదిరిన చోటల్లా పొదుపు మంత్రం పాటిస్తోంది. విదేశాల్లో నిరుపయోగంగా ఉంటున్న ఆస్తులను గుర్తించి అమ్మకానికి పెడుతోంది. దేశంలోనూ పొదుపు చర్యలు పాటించడంలో కఠినంగా వ్యవహరిస్తోంది. తాజాగా విద్యుత్ ఖర్చును తగ్గించుకోవడానికి వినూత్న నిర్ణయం తీసుకుంది. షాపింగ్ మాల్స్, మ్యారేజీ హాళ్లు రాత్రిపూట తెరిచి ఉంచడంపై ఆంక్షలు విధించింది. రాత్రి 8:30 గంటలకల్లా షాపింగ్ మాల్స్, రాత్రి పది దాటేలోగా మ్యారేజీ హాళ్లు మూసేయాలని ఆదేశాలు జారీచేసింది. నేషనల్ ఎనర్జీ కన్జర్వేషన్ ప్లాన్‌లో భాగంగా పాకిస్థాన్ కేబినెట్ ఈ నిర్ణయం తీసుకుంది. విదేశాల నుంచి దిగుమతి చేసుకునే ఆయిల్‌పైనా ఆంక్షలు విధించాలని నిర్ణయించింది. మార్కెట్లు, మ్యారేజీ హాళ్లు, షాపింగ్ మాల్స్‌ను రాత్రిపూట తొందరగా మూసేయడం వల్ల దాదాపు 6 వేల కోట్లు పొదుపు చేయొచ్చని పాకిస్థాన్ రక్షణ శాఖ మంత్రి క్వాజా ఆసిఫ్ పేర్కొన్నారు. పాత తరం విద్యుత్ బల్బుల ఉత్పత్తిని ఫిబ్రవరి 1 నుంచి, కొన్ని రకాల ఫ్యాన్ల ఉత్పత్తిని జులై నుంచి ఆపేయనున్నట్లు మంత్రి చెప్పారు. దీని వల్ల ప్రభుత్వ ఖజానాపై రూ.2.2 వేల కోట్ల భారం తగ్గుతుందని మంత్రి వివరించారు. వంట గ్యాస్ వాడకాన్ని తగ్గించేందుకు కోనికల్ గీజర్ల వాడకాన్ని తప్పనిసరి చేయనున్నట్లు తెలిపారు. దీంతో మరో 9.2 వేల కోట్ల రూపాయలు ఆదా చేయాలని, వీధి లైట్లను ఆల్టర్నేటివ్‌గా ఉపయోగించడం ద్వారా రూ.4వేల కోట్లు పొదుపు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి క్వాజా ఆసిఫ్ వివరించారు. అయితే పాక్ వద్ద తగినంత ఇంధనం, బొగ్గు లేకపోవడంతో దాని పరిస్థితి రోజురోజుకూ దిగజారుతోంది. ఈ పరిస్థితిని చూస్తుంటే అచ్చం శ్రీలంక పతనం సమయంలో జరిగిన విషయాలు గుర్తుకువస్తున్నాయి. నిల్వలు అడుగంటడం వల్ల అక్కడ విద్యుత్ ఉత్పత్తి తీవ్రంగా ప్రభావితం అవుతోంది. ఈ నేపథ్యంలో పాకిస్థాన్‌లో కరెంటు కొరత పెరగడంతో పాక్ ప్రభుత్వం చర్యలు ప్రారంభించింది. కరెంటు కష్టాలు తీవ్రరూపం దాల్చడంతో దాయాది ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. ఇది కేవలం పాక్ ప్రజలను మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న అందరినీ దిగ్భ్రాంతికి గురిచేసింది. ఈ పరిస్థితుల నేపథ్యంలో పాక్ దివాళా తీయడం కాయం అన్నట్లు వార్తలు కూడా పెద్దఎత్తున వస్తున్నాయి. దిగజారుతున్న తన ఆర్థిక వ్యవస్థను కాపాడేందుకు, తన విదేశీ మారక నిల్వలను కాపాడుకునేందుకు పాక్ రంగంలోకి దిగింది. డిసెంబర్ మాసనంలోని లెక్కల ప్రకారం పాక్ వద్దకేవలం నెల రోజులకు సరిపడా దిగుమతుల చెల్లింపుకు సరిపోయే విదేశీ మారకం మాత్రమే ఉంది. అందుకే కొన్ని నెలల నుంచి పొదుపు దారిలో దిగిన పాక్.. ఇండియా, చైనా నుంచి టీ దిగుమతిని తగ్గించింది. దీనికి బదులు లస్సీ వంటి ఇతర దేశీయ పానీయాలను త్రాగాలని ప్రజలను కోరింది. దాదాపు అలాంటి ప్రకటనే ఇప్పుడు వెలువడింది. అదేవిధంగా పాకిస్థాన్ అన్ని ప్రభుత్వ సంస్థలు, విభాగాలు తక్షణమే విద్యుత్ వినియోగాన్ని 30శాతం తగ్గించాలని పాక్ ప్రధాని షాబాజ్ షరీఫ్ కూడా ఆదేశించారు.

పైగా పాకిస్థాన్‌లో ద్రవ్యోల్బణం 24.5శాతానికి పెరిగిన తర్వాత తాజాగా ప్రజలపై విద్యుత్ పిడుగు పడడంతో ఆందోళనలో ఉన్నారు. ఇది పెరిగిన మాంద్యానికి సంకేతం అని కూడా మరికొందరు భావిస్తున్నారు.

## 6465 విద్యుత్ బస్సుల కొనుగోలుకు టెండర్
### కేంద్ర కేబినెట్ ఆమోదం

**న్యూఢిల్లీ,జనవరి 4:** దేశంలోని ఆరురాష్ట్రాలు కేంద్రపాలితప్రాంతాల్లో నడిపేందుకుగాను కేంద్ర ప్రభుత్వం పరిధిలోని కన్వర్జన్స్ ఎనర్జీ సర్వీసెస్ లిమిటెడ్ 6465 విద్యుత్ బస్సుల కొనుగోలుకు ఆర్డరు ఇచ్చింది. ఈ టెండరు విలువ 30,800 కోట్లుగా ఉంది. ఏకీకృత టెండర్‌ద్వారా విద్యుత్ బస్సులు ఢిల్లీ, తెలంగాణ, హర్యానా, గుజరాత్‌లోని సూరత్, కేరళ, అరుణాచల్‌ప్రదేశ్ రాష్ట్రాల్లో ఈ బస్సులను నడపాలని నిర్ణయించారు. సిఇఎస్ఎల్ కేంద్రప్రభుత్వ పరిధిలోని ఇంధన సంరక్షణ సేవలసంస్థకు అనుబంధ సంస్థగా కొనసాగుతున్న సంగతి తెలిసిందే. జాతీయ విద్యుత్ బస్సుల పథకం కింద మొట్టమొదటి టెండర్ ఇదే అవుతుంది. 12 మీటర్ల బస్సు ఇంట్రాసిటీకి, 12 మీటర్ల బస్సు ఇంటర్‌సిటీ, తొమ్మిది, ఏడు మీటర్ల బస్సులను కూడా వివిధ కేటగిరీల్లో నడిపించారు. దేశవ్యాప్తంగా జాతీయ విద్యుత్ బస్సులపథకం కింద 50 వేల బస్సులను నడపాలని కేంద్రం నిర్ణయించింది. రవాణాశాఖలో డీజిల్‌బస్సుల స్థానంలో వీటిని నడుపుతారు. రాష్ట్రరవాణా శాఖలు కూడా వీటిలో భాగస్వాములుగా ఉంటాయి. అలాగే రాష్ట్రాల డిస్కమ్‌లు కూడా ఈ విద్యుత్‌బస్సులకోసం ఛార్జింగ్ సౌకర్యాలు ఏర్పాటుచేయాలని కేంద్రం సూచించింది. దేశంలో డీజిల్ వ్యయాన్ని తగ్గించేందుకు విద్యుత్ బస్సులను అమలుకు తీసుకురావాలని నీతి ఆయోగ్ సిఫారసులుచేసింది జాతీయ పథకం కింద 50 వేల బస్సులను కొనుగోలు చేయాలని సిఇఎస్ఎల్‌కు అప్పగించింది. ఏకీకృత టెండర్‌ను 5450 బస్సుల కొనుగోలుకు జారీచేసింది. ఫేమ్2 సబ్సిడీ పథకం అమలుతో పాటు డీజిల్, సిఎన్‌జితోపోలిస్తే ఇంధనం 27శాతం, 25శాతం తక్కువగా ఉంటుందని అంచనా వేసారు. అలాగే ఎలాంటి సబ్సిడీలు లేకపోయినా ఇబస్సుల్లో ఇందన ఆదాకారణంగా వీటిని ప్రనయోగాత్మకంగా పైలట్‌ప్రాజెక్టుకింద అమలు చేయాలని నిర్ణయించారు. ప్రక్రియను 2021జులైలోనే ప్రారంభించారు.

## ప్రపంచంలోనే ఎత్తయిన యుద్ధక్షేత్రం
## సియాచిన్‌లో తొలి మహిళా ఆఫీసర్ నియామకం



సియాచిన్, జనవరి4: ప్రపంచంలోనే అత్యంత ఎత్తయిన యుద్ధభూమిగా పేరొందిన సియాచిన్‌లో భారత్, పాకిస్థాన్ సరిహద్దుల్లోని హిమాలయ పర్వత సానువుల్లో మొదటిసారి భద్రతా విధుల నిర్వహణకు తొలిసారిగా ఓ మహిళా ఆఫీసర్ నియమితులయ్యారు. సైన్యంలోని ఫైర్ అండ్ ఫ్యూరీ కార్ప్స్ విభాగానికి చెందిన కెప్టెన్ శివ చౌహాన్ రక్షణ బాధ్యతలు చేపట్టారు. దీనికంటే ముందు కొన్ని నెలల పాటు సియాచిన్ బ్యాటిల్ స్కూల్లో ఆమె శిక్షణ పొందారు. ఇక్కడ అత్యంత ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో, అధిక మంచు, మైనస్‌డిగ్రీల ఉష్ణోగ్రత నడుమ విధులు నిర్వహించడం అంత సులభం కాదు. ఈ ప్రాంతం సముద్ర మట్టానికి 15632 అడుగుల ఎత్తులో ఉంటుంది. కఠోర శిక్షణ అనంతరం కుమార్ పోస్టు వద్ద శివ చౌహాన్‌ను నియమించినట్లు ఫైర్ అండ్ ఫ్యురీ కార్ప్స్ ప్రకటించింది. కెప్టెన్ శివ చౌహాన్ రాజస్థాన్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి. 11 ఏళ్ల వయసులో తండ్రి మరణించగా, తల్లి కుటుంబ బాధ్యతలు చేపట్టి, శివను చదివించింది. భారత సాయుధ దళాల్లో చేరి దేశానికి సేవలు అందించాలన్న అభిలాషతో ఆమె సైన్యంలో ప్రవేశం పొందారు. చెన్నైలోని ఆఫీసర్స్ ట్రెయినింగ్ అకాడమీలో శిక్షణ పొందారు. అసాధారణ ప్రతిభా సామర్థ్యాలు ప్రదర్శించడంతో సియాచిన్‌లో బ్యాటిల్ స్కూల్ శిక్షణకు ఎంపికయ్యారు. దీన్ని సైతం విజయవంతంగా పూర్తి చేసుకుని సియాచిన్‌లోని ఓ పోస్టు వద్ద తాజాగా నియమితులయ్యారు.

# కామారెడ్డి రైతు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

## తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షుడు శేర్ నర్సారెడ్డి

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** కామారెడ్డిజిల్లా సదాశివనగర్ మండలం అడ్లూరు ఎల్లారెడ్డి గ్రామానికి చెందిన మాస్టర్‌ప్లాన్ బాధిత రైతు పయ్యావుల రాములు ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలంగాణ రైతు ఐక్యవేదిక రాష్ట్ర అధ్యక్షులు శేర్ నర్సారెడ్డి డిమాండ్ చేశారు. మాస్టర్ ప్లాన్‌లో భాగంగా ఇండస్ట్రియల్ జోన్ కింద ఇల్చాపూర్ శివారు బాధిత రైతు పయ్యావులు రాములుకు ఉన్న ఒక ఎకరం 20 గుంటల భూమిని కోల్పోతుండటం మానసిక ఆవేదన బాధపడుతూ మానస్థాపంతో తన ఇంట్లో ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడడంతో రైతుకుటుంబంతో పాటు అన్నదాతల్లో తీవ్ర విషాదాన్ని నింపిందన్నారు. ఆత్మహత్యకు పాల్పడిన రైతుకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

# ధరణి సమస్యలు పరిష్కరించండి

## సిఎంకు బహిరంగ లేఖ రాసిన వైఎస్ షర్మిల

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త:** తెలంగాణలో భూరికార్డుల ప్రక్షాళనతో పాటు డిజిటలైజేషన్ చేస్తామని 2020 అక్టోబరు 29న తీసుకుని వచ్చిన ధరణి వెబ్‌సైట్ రైతులకు, భూ యజమానులకు శాపంగా మారిందని వైఎస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల అన్నారు. ఈ మేరకు తెలంగాణ ముఖ్య మంత్రి కెసిఆర్‌కు బహిరంగ లేఖ రాసారు. మీరు చేసిన తప్పులకు రైతులు, సామాన్యులు బలి అవుతున్నారన్నారు. ఆత్మహత్యలు చేసుకుని బలవన్మరణాలకు పాల్పడుతున్నారని అన్నారు. ధరణి సమస్యలు పరిష్కారం ఎవుసం వదిలి, కోర్టులచుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. అప్పులు చేసి, బంగారం అమ్మి, ఆసున్నలు తాకట్టు పెట్టి లాయర్లకు ఫీజులు కట్టాల్సి వస్తుంద న్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ధరణి వెబ్‌సైట్ బాధితుల సంఖ్య 22లక్షలకుపైబడి ఉందన్నారు. తెలంగాణ ప్రతి గ్రామంలో కనీసం 200 లకుపైగా ధరణి వెబ్‌సైట్ ఫిర్యాదులు నమోదు అయినట్లు తెలుస్తుందన్నారు. మీది నిజంగానే రైతు ప్రభుత్వమే అయితే ఇకనైనా మీరు మేలుకుని, సమస్యలు పరిష్కరిస్తారని ఆశిస్తున్నానని, ఈమేరకు లేఖ రాస్తున్నట్లు తెలిపారు.



అనభేరి,సింగిరెడ్డి అమరుల భవన్‌లో మీడియాతో మాట్లాడుతున్న సిపిఐ జాతీయకార్యవర్గభ్యులు చాడ వెంకటరెడ్డి

# చట్టాలు సవరిస్తూ సమగ్ర భూ సర్వే నిర్వహించాలి

## సిపిఐ జాతీయకార్యవర్గసభ్యుడు చాడ వెంకటరెడ్డి

**హుస్నాబాద్,జనవరి4,ప్రభాతవార్త:** ఆంగ్లేయుల కాలం నాటి హద్దురాళ్ళు నేటికీ పల్లె ప్రాంత పొలాల హద్దుల్లో ఇంకా వివాదం రేపుతూ న్యాయస్థానాల చుట్టూ తిప్పుతున్నాయని దీంతో సాగు చేసుకునే రైతాంగం ఎంతో ఆర్థికంగా ఇక్కట్లు పడాల్సి వస్తున్న విషయాన్ని ముఖ్యమంత్రి కెసిఆర్ గమనంలోకి తీసుకుని అలాగే ధరణి వెబ్‌సైట్ వల్ల పడుతున్న విషయాన్ని దృష్టిలో పెట్టుకుని వెంటనే భూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాల్సిన అవసరం ఉందని సిపిఐ జాతీయకార్యవర్గసభ్యులు చాడ వెంకటరెడ్డి కోరారు. ఇందుకు ముందుగా రాష్ట్రంలో రెవెన్యూ చట్టాలను సవరించాలని తదనంతరం రాష్ట్రవ్యాప్తంగా సమగ్ర భూముల సర్వే చేయాలని అన్నారు.దీనికి తోడు తహసీల్ కార్యాలయాల్లో ప్రభుత్వం నెల కొల్పిన ధరణి వెబ్‌సైట్‌తో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.వీటితో పాటు తెలంగాణలో నిరుపేదలందరికి డబుల్‌బెడ్‌రూం నివాసం కొరకు 5లక్షల రూపాయలను అందిచాలని కోరారు.అలాగే ఇందిరమ్మ ఇళ్ళ నిర్మాణం పూర్తి కొరకు 3లక్షల ఇచ్చేందుకు వీటితో పాటు అర్హులైన నిరుపేదలకు ఇంటిస్థలాలు,ఫించన్లు మంజూరీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. హుస్నాబాద్ నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికోసం కార్యాచరణ రూపొందించి సిపిఐ పక్షాన ప్రజాపోరాటాలు నిర్వహించేందుకు తమ శ్రేణులు సిద్ధమవుతాయని నిర్వహించే ప్రజా ఉద్యమాలకు ప్రజలు భాగస్వామ్యం కావాలని చాడ వెంకటరెడ్డి పిలుపునిచ్చారు.కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా సిపిఐ కార్యదర్శి మంద పవన్, రాష్ట్రసమితిసభ్యులు గడిపె మల్లేష్,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి ఎడల వనేష్,ఉమ్మడి కరీంనగర్ జిల్లా నాయకులు కోయ్యడ సృజన్‌కుమార్, అక్కన్నపేట మండల కార్యదర్శి కొమ్ముల భాస్కర్,జిల్లా కౌన్సిల్‌సభ్యులు బద్దిపడిగ రాజారెడ్డి, బెక్కంటి సంపత్,భారత జాతీయ మహిళా సమాఖ్య నాయకురాలు గూడెం లక్ష్మి, అయిలేని మల్లారెడ్డి, పొదిల కుమారస్వామి,చితంకింది కుమార్, కొమ్ముల శ్రీనివాస్, పొదిల కనకస్వామి తదితరులు పాల్గొన్నారు.



విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డికి వినతి పత్రాన్ని అందజేస్తున్న ఆర్.కృష్ణయ్య

# తక్షణమే 44 వేల టీచర్ పోస్టులు భర్తీ చేయాలి

## లేకపోతే ప్రగతి భవన్ ముట్టడి: ఆర్.కృష్ణయ్య హెచ్చరిక

## విద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడించిన నిరుద్యోగులు

**హైదరాబాద్ (సైఫాబాద్), జనవరి 4 ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలలో ఖాళీగా ఉన్న 44 వేల టీచర్ పోస్టుల భర్తీ చేయడానికి తక్షణమే నోటిఫికేషన్ విడుదల చేయాలని రాజ్యసభ సభ్యుడు, జాతీయ బిసి సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య డిమాండ్ చేశారు. లేని పక్షంలో వేలాదిమంది నిరుద్యోగ టీచర్‌లతో ప్రగతి భవన్‌ను ముట్టడిస్తామని హెచ్చరించారు. తెలంగాణ నిరుద్యోగ జెఎసి ఆధ్వర్యంలో బుధవారం వందలాది మంది నిరుద్యోగులు రాష్ట్ర విద్యాశాఖ మంత్రి కార్యాలయాన్ని ముట్టడించిన సందర్భంగా ఆయన ప్రసంగించారు. ప్రభుత్వ పాఠశాలల్లో 24 వేల టీచర్‌పోస్టులు భర్తీ చేయడంతోపాటు ఎస్సీ,ఎస్టీ, బిసి, మైనార్టీ గురుకుల పాఠశాలల్లో 12 వేలు, ఎయిడెడ్ పాఠశాలల్లో 4,900 టీచర్ పోస్టులు, ఆదర్శ పాఠశాలల్లో 2 వేలు, కస్తుర్బా పాఠశాలల్లో 1200 టీచర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని, ఇవిగాక ప్రభుత్వ పాఠశాలల్లో 4 వేలు కంప్యూటర్ టీచర్ పోస్టులు, 10 వేలు పిఇటి పోస్టులు, 5 వేలు ఆర్ట్స్, క్రాఫ్ట్ అండ్ డ్రాయింగ్ పోస్టులు, 3 వేలు లైబ్రరేరియన్, 4 వేలు జూనియర్ అసిస్టెంట్ పోస్టులు, 10 వేలు అటెండర్ పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఆయన వివరించారు.ఈ పోస్టులను భర్తీ చేయకుం డా ప్రభుత్వం లక్షలాది మంది నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్నదని ధ్వజ మెత్తారు. 7 లక్షల మంది బిఇడి, డిఇడి, పండిట్ శిక్షణ, పిఇటి చేసిన నిరుద్యోగులు ఉద్యోగాలు లేక రోడ్లమీద తిరుగుతున్నారని ఆర్.కృష్ణయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా సిఎం కెసిఆర్ జోక్యం చేసుకుని తక్షణమే టీచర్ పోస్టులు, ఇతర పోస్టులు భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈ ముట్టడి కార్యక్రమంలో జెఎసి ఛైర్మన్ నీల వెంకటేష్, సంఘం జాతీయ కన్వీనర్ గుజ్జ కృష్ణ, విద్యార్థి సంఘం అధ్యక్షుడు జిల్లపల్లి అంజీ,నాయకులు అనంతయ్య, భూపేష్‌సాగర్ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఆర్.కృష్ణయ్య విద్యాశాఖ మంత్రికి వినతి పత్రాన్ని అందజేశారు.

# అంత్యోదయ రేషన్ కార్డు దారులకు కిలో చక్కెర ఆహార భద్రత కార్డు దారులకు ఉచితంగా బియ్యం

**హైదరాబాద్, జనవరి 4 ప్రభాతవార్త** రేషన్‌కార్డు దారులకు ఈనెలలో చక్కెర అందించనున్నారు. అంత్యోదయ కార్డు దారులకు రూ.13.50చొప్పున చక్కెర అందిస్తున్నట్లు పౌరసరఫరాల అధికారి తెలిపారు. హైదరాబాద్ నగర ఆహార భద్రత కార్డు దారులకు 2023 జనవరికి సంబంధించి ఒక్కొక్క సభ్యులకు 5 కిలోల బియ్యం, అంత్యోదయ కార్డు దారులకు 35 కిలోల బియ్యం, అన్నపూర్ణ కార్డు దారులకు 10కిలోల చొప్పున బియ్యం ఉచితంగా అందిస్తున్నట్లు తెలిపారు. గోధుమలు కిలోకి రూ.7ల చొప్పున గరిష్టంగా ఐదుకిలోలు ఇస్తున్నట్లు తెలిపారు.

# ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు

## సీట్ల విషయమై ఇప్పుడే చర్చ లేదు: తమ్మినేని వీరభద్రం

**ఖమ్మం, ప్రభాతవార్త:** బీజేపీ పెరుగుదలతో రాష్ట్రానికి తీవ్ర నష్టం పొంచి ఉందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం అన్నారు. మతతత్వ పార్టీ దేన్నైనా వ్యతిరేకిస్తామని స్పష్టం చేశారు. బుధవారం ఖమ్మం జిల్లా కేంద్రంలోని సుందరయ్య భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. బీజేపీతో దేశానికి, రాష్ట్రానికి తీవ్ర నష్టం పొంచి ఉందన్నారు. బీజేపీని వ్యతిరేకించినంతకాలం టీఆర్ఎస్‌తో స్నేహపూర్వక సంబంధాలు కొనసాగుతాయన్నారు. ఎన్నికలకు సంబంధించి అప్పటి పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయని పేర్కొన్నారు. పొత్తులు అనేవి ఆయా పార్టీల విధివిధానాలతో ముడిపడి ఉంటాయన్నారు. ఎన్నికలు ప్రకటించే వరకూ సీట్ల ప్రస్తావన చర్చ లేదన్నారు. కొంత మంది పార్టీలు మారాలనుకునే వారు మతతత్వ పార్టీల వైపు వెళ్లడం అంటే విద్వేష రాజకీయాలను పెంచి పోషించడమే అవుతుందన్నారు. రాష్ట్రంలో ఇల్లు లేని పేదలం దరికీ డబుల్ బెడ్రూం ఇండ్లు కేటాయించాలన్నారు. అలాగే పోడు భూముల విషయంలో పోడు సర్వేకు సంబంధించి అనేక లోపాలున్నాయని తెలిపారు. ప్రజా సమస్యలపై సీపీఎం ఆధ్వర్యంలో నిరంతరం పోరాటాలు కొనసాగుతాయని స్పష్టం చేశారు. రాష్ట్రంలో దళితులకు మూడెకరాల భూమి ఇవ్వాలన్నారు. అలాగే ఎస్సీ కార్పొరేషన్ ద్వారా దళితుల అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఖమ్మం జిల్లా.. అభివృద్ధిలో చాలా వెనుకబడి ఉందని తెలిపారు. ఇప్పటి వరకు చెప్పుకోదగ్గ ప్రాజెక్టులేవీ ఇక్కడ లేవని దీని వల్ల రైతాంగం వెనుకబడి ఉందన్నారు. పారిశ్రామికంగా జరిగిన అభివృద్ధి శూన్యం అన్నారు. దీంతో అటు ప్రభుత్వ ఉద్యోగులు లేక ఇటు పరిశ్రమలు కూడా లేకపోవడంతో జిల్లాలో నిరుద్యోగుల సంఖ్య రోజురోజుకూ పెరిగిపోతోందన్నారు. ఉమ్మడి ఏపీగా ఉన్నప్పుడే వైజాగ్ తర్వాత గిరిజనులు ఎక్కువగా ఉన్నది ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అని వారి అభివృద్ధి శూన్యం అన్నారు. జిల్లాలో ఇటీవల కొంత మంది పార్టీలు మారతారనే చర్చ జరుగుతుందని, వారు తాత్కాలిక ప్రయోజనాల కోసం మతతత్వ పార్టీల్లో చేరితే సమాజికంగా నష్టపోవాల్సిన పరిస్థితి ఏర్పడుతుందన్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ఇంకా సమయం ఉందని కావున ఇప్పుడే సీట్ల విషయమై చర్చ అవసరం లేదన్నారు. ఎన్నికలు ప్రకటించే వరకు అభ్యర్థుల విషయమై ఇప్పుడే ప్రస్తావన అవసరం లేదన్నారు. డిసెంబర్ 29న జరిగిన వ్యవసాయ కార్మిక మహాసభల విజయవంతానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు తెలిపారు. మహాసభల స్ఫూర్తితో రానున్న రోజుల్లో ప్రజా సమస్యలపై మరింత లోతుగా చర్చించి ఉద్యమ కార్యచరణ రూపొందించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు పోతినేని సుదర్శన్‌రావు, నున్నా నాగేశ్వరరావు, భూక్యా వీరభద్రం, బొంతు రాంబాబు, పొన్నం వెంకటేశ్వరరావు, కళ్యాణం వెంకటేశ్వరరావు, వై విక్రం, చింతలచెర్వు కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



బుధవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతున్న తమ్మినేని వీరభద్రం

# కిరికిరి వల్లే వ్యవసాయ పదోన్నతుల్లో జాప్యం

## ఆర్థిక మంత్రి హరీష్‌రావు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** వ్యవసాయ శాఖలో కిరికిరి ఉన్నందున పదోన్నతుల్లో జాప్యం జరుగుతోందని ఆర్థిక శాఖ మంత్రి టి హరీశ్‌రావు అన్నారు. హైదరాబాద్‌లో వ్యవసాయ అధికారుల డైరీని మరో మంత్రి నిరంజన్‌రెడ్డితో కలిసి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వ్యవసాయ శాఖ పదోన్నతులపై కీలక వ్యాఖ్యలు చేశారు. ప్రమోషన్లు ఇవ్వమంటే వారంలో ఇస్తామని, కానీ అదనపు పోస్టులు ఇవ్వమంటే మాత్రం అందుకు సమయం పడుతుందన్నారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించుకుంటే వెంటనే పదోన్నతులు ఇస్తామని స్పష్టం చేశారు. 32 జిల్లాలకు వ్యవసాయ అధికారులను నియమించిన ఘనత సీఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కొన్ని శాఖల్లో పదోన్నతుల ఇద్దామన్నా ఉద్యోగులు లేరని వ్యాఖ్యానించారు. కొన్ని శాఖల్లో అయితే కనీస సమయం కానున్నా పదోన్నతులు కల్పించామని తెలిపారు. పదోన్నతులు ఆపాలన్న ఉద్దేశ్యం ప్రభుత్వానికి లేదన్నారు. ఉద్యోగ సంఘాలు పట్టుదలకు పోకుండా ప్రభుత్వ నిబంధనల ప్రకారం పదోన్నతులకు సిద్ధం కావాలని సూచించారు. ఉద్యోగులు సిద్ధమై వస్తే వారంలో పదోన్నతులు ఇచ్చే బాధ్యత తమదని తేల్చిచెప్పారు. ఆర్థిక శాఖ నుండి వ్యవసాయ ఉద్యోగుల సమస్యల పరిష్కారానికి సహకారం ఉంటుందని చెప్పారు. కాగా ఎనిమిదేళ్లలో తెలంగాణ వ్యవసాయ వృద్ధి రేటు 10 శాతంకు చేరిందని తెలిపారు. పంట పొలాలను కాల్చకుండా, కేజీ వీల్స్‌తో రైతులు ట్రాక్టర్లతో రోడ్ల మీదకు రాకుండా కెమికల్ ఫర్టిలైజర్ తగ్గించేలా, పాడి, పశు సంపద పెంచేలా వ్యవసాయ అధికారులు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు.



# మంత్రి హరీశ్‌రావుతో అమెరికా డాక్టర్ల బృందం భేటీ

## అమెరికాలో 20వేల మంది తెలంగాణ వైద్యులు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** రాష్ట్ర వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావుతో బిఆర్ఎస్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాల ఆధ్వర్యంలో బెజ్జంకి హన్మంత్‌తో పాటు అమెరికా డాక్టర్ల బృందం భేటీ అయింది. ఈ సందర్భంగా వివిధ అంశాలపై చర్చ జరిగింది. మొదటగా హన్మంత్ బెజ్జంకి డాక్టర్ల బృందాన్ని మంత్రి హరీశ్‌రావుకు పరిచయం చేశారు. ఏపీఐ అమెరికన్ అసోసియేషన్ ఆఫ్ ఫీజియన్స్ ఆఫ్ ఇండియన్ ఆరిజన్-అమెరికాలో వైద్య పూర్వ విద్యార్థులు,80వేల మంది భారతీయ సంతతికి చెందిన వైద్యులు ఉన్నారు. అలాగే ఉస్మానియా,గాంధీ,కాకతీయ,తెలంగాణ మెడికల్ అలుమ్ని ఆఫ్ అమెరికా తెలంగాణ,హైదరాబాద్ నుంచి సుమారు 20,000 మంది వైద్యులు ఉన్నారని తెలిపారు. ఈ సందర్బంగా హరీశ్‌రావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటైన తర్వాత వైద్య రంగంలో సమూల మార్పులకు శ్రీకారం చుడుతున్న కెసిఆర్ మెడికల్ సీట్ల కోసం తెలంగాణ విద్యార్థులు ఇతర దేశాలకు వెళ్లే పని లేకుండా మెడికల్ కాలేజీల ఏర్పాటుపై దృష్టి పెట్టాలని తెలిపారు. అందులో భాగంగా కొత్తగా 8 మెడికల్ కాలేజీలను నిర్మించి వైద్య విధాన బోధనకు శ్రీకారం చుట్టారు. ప్రజలకు నిత్యం అవసరమయ్యే వైద్య సేవలు ప్రభుత్వ పరంగా అందాల్సిన అవసరం ఉందని సిఎం సూచనలు చేశారని తెలిపారు. అందులో భాగంగా గర్భిణీ స్త్రీలు,నవజాత శిశు సంక్షేమం గురించి కెసిఆర్ కిట్, అమ్మ ఒడి పథకం అమలు చేస్తున్నారని తెలిపారు. అలాగే సిఎం కెసిఆర్ ఆలోచనతో ఏర్పాటైన బస్తీ దవాఖానాలకు విశేష స్పందన లభిస్తుందన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని పేదలకు వైద్య ఖర్చుల భారాన్ని తగ్గిస్తున్నాయని చెప్పారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో వివిధ ప్రాంతాలలో బస్తీ దవాఖానాలు ఏర్పాటు చేస్తామని చెప్పారు. ఈ భేటీలో డాక్టర్ హన్మంత్ బెజ్జంకి,డాక్టర్ సతీశ్ కత్తుల, డాక్టర్ మెహెర్ మేదేవరం,డాక్టర్ రఘు లోలాభట్టు,డాక్టర్ సుజీత్ పున్నం,డాక్టర్ శ్రీని గంగసాని, డాక్టర్ హేమ కొర్తకుంట,డాక్టర్ జితేందర్‌రెడ్డి కట్కూరి,డాక్టర్ రామారావు మేదవరం,డాక్టర్ దామోదర్ నేరెళ్ల పాల్గొన్నారు. ఈ భేటీని సమన్వయ పరిచిన బిఆర్ఎస్ గ్లోబల్ కోఆర్డినేటర్ మహేశ్ బిగాలకు,డాక్టర్ హన్మంతు బెజ్జంకి,డాక్టర్ల బృందం అభినందించింది.

# ఒయులో ఘనంగా పూర్వవిద్యార్థుల సమ్మేళనం

**హైదరాబాద్ (తార్నాక), జనవరి 4 ప్రభాతవార్త:** ఉస్మానియా యూనివర్సిటీలోని ఆయా డిపార్ట్‌మెంట్లల్లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఉత్సాహంగా సాగింది. ఓ.యులో మొట్టమొదటి సారి నిర్వహించిన ఒయూ గ్లోబల్ అలుమ్నీ మీట్ 23 సందర్భంగా వివిధ విభాగాల్లో ఏర్పాటు చేసిన అలుమ్నీ ఘనంగా జరుపుకున్నారు. పెద్దఎత్తున పూర్వ విద్యార్థులు తాము క్యాంపస్‌లో నడియాడిన రోజులను గుర్తుకు చేసుకొని తన్మయత్నం చెందారు. తాము చదివిన తరగతి గదుల్లో కలియతిరిగారు. ఛాయ్ అడ్డాలకు వెళ్లీ సెల్ఫీలను దిగారు. అనంతరం వారు ఉన్న హాస్టల్ గదులను సందర్శించి ఆనందం వ్యక్తం చేసుకున్నారు. ఒయూ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్‌లో జరిగిన పూర్వ విద్యార్థుల సమావేశానికి పలువురు ప్రముఖులు పాల్గొన్నారు. పూర్వ విద్యార్థి ఐజీ నర్సింహ్మా రూ. లక్షా 25వేల ను ఎడ్యుకేషన్ కళాశాలకు అందించారు. విశ్రాంత ఐఎఎస్ చిరంజీవులు మరో లక్ష అందజేశారు. న్యాయ కళాశాలలో పూర్వవిద్యార్థుల సమ్మేళనానికి పలువురు విశ్రాంత జడ్జీలు, న్యాయ వాదులు పాల్గొన్నారు. మాజీ ఎమ్మెల్సీ ఎన్. రామ చందర్‌రావు పీజీ లా కళాశాల బ్లాక్ నిర్మాణానికి రూ. 5లక్షలను అందజేశారు. దీంతో పాటు పలువురు ఒ.యూ అభివృద్ధికి విరాళాలు అందజేసి ఆనందం వ్యక్తం చేశారు. సీఎం ఓఎస్డీ దేశపతి శ్రీనివాస్, ఎస్వీ సత్యనారాయణ, ఘంట చక్రపాణి పాల్గొన్నారు. ఇఫ్లూ విసి ప్రొ. సురేష్‌కుమార్ రూ.లక్ష విరాళంగా అందజేశారు. డిపార్ట్‌మెంట్ ఆఫ్ బిజినెస్ మేనేజ్‌మెంట్ అలుమ్నీ సమావేశానికి విశ్రాంత ఐఎఎస్ చంద్రవదన్‌తో పాటు పాటు పలువురు విశ్రాంతఅధ్యాపకులు, వివిధరంగాల్లో ఉన్న ప్రముఖులు హాజరయ్యారు. ఆర్ట్స్, సైన్స్ కమార్స్, ఇంజనీరింగ్, లా ఎడ్యుకేషన్, ఫిజికల్ ఎడ్యుకేషన్ ఇలా ఓ.యూ క్యాంపస్ అంతా పూర్వవిద్యార్థులతో కళకళలాడింది. ప్రతి డిపార్ట్‌మెంట్‌కు విసి ప్రొ.రవీందర్ యాదవ్, రిజిస్టార్ ప్రొ. లక్ష్మీనారాయణ వెళ్లి పూర్వ విద్యార్థులను పలకరించారు. పూర్వవిద్యార్థులను ప్రత్యేక అలిమ్ని అవార్డులతో సత్కరించారు. ప్రస్తుత,భవిష్యత్ విద్యార్థులకు విద్యాబోధనలో పూర్వ విద్యార్థుల సహకారంలో మరువలేమని విసి అన్నారు. ఒయూకు పూర్వ వైభవం తీసుకువచ్చేందుకు పూర్వ విద్యార్థులు కీలకభూమిక పోషించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.



వేదికపై పూర్వవిద్యార్థులతో వైస్ చాన్స్‌లర్ ప్రొ.రవీందర్ యాదవ్ తదితరులు

# అమ్మఒడి అనుభూతి కలిగించే లహరి స్లీపర్ బస్సులు

## ఆర్టీసీ చైర్మన్ గోవర్ధన్



**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** ప్రయాణీకుల సౌకర్యార్థం ఆధునిక హంగులతో అమ్మ ఒడి అనుభూతిని కలిగించేందుకు ఏర్పాటు చేసిన స్లీపర్ బస్సులకు లహరిగా నామకరణం చేసినట్లు ఆర్టీసీ చైర్మన్ బి గోవర్ధన్ తెలిపారు. ప్రైవేటు బస్సులకు ధీటుగా వీటిని అందుబాటులోకి తీసుకొచ్చినట్లు వెల్లడించారు. హైదరాబాద్‌లో 10కొత్త నాన్ ఏసీ స్లీపర్, స్లీపర్ కమ్ సీటర్ బస్సులను బుధవారం ఎండి సజ్జనార్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ నెలాఖరుకు 16 ఎసి స్లీపర్ బస్సులను అందుబాటులోకి తీసుకొస్తామన్నారు. వీటిని బెంగుళూరు,విజయవాడ, హుబ్లీ,వైజాగ్‌వంటివాటికి నడిపిస్తామని తెలిపారు.అలాగే పర్యావరణ పరిరక్షణకుత్వరలోనే 550 ఎలక్ట్రిక్ బస్సులు రాబోతున్నాయని చెప్పారు.పాతబస్సుల స్థానంలో కొత్తవాటిని నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ ఏడాది సంస్థ ఆర్థికంగా బలమైన సంస్థగా అవతరించబోతోందని చెప్పారు.

**ఆర్టీసీ ఉద్యోగులకు మరో డీఏ: ఎండి సజ్జనార్ :** తెలంగాణ ఆర్టీసీ ఉద్యోగులకు మరో విడత డిఎ ఇవ్వనున్నట్లు ఆ సంస్థ ఎండి సజ్జనార్ తెలిపారు. దీన్ని వచ్చే నెల జీతంతో కలిపి చెల్లిస్తామనని చెప్పారు. హైదరాబాద్‌లో జరిగిన ఆర్టీసీ ఉద్యోగ సంక్షేమ మండలి సమావేశంలో మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న సమస్యలన్నింటినీ త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఉద్యోగుల సమర్థత కారణంగా ఆర్టీసీకి సత్ ఫలితాలు వచ్చి, 70 శాతం నష్టాలు తగ్గాయని చెప్పారు. సంస్థకు ఉద్యోగులే యజమానులని, వారందరినీ సమానంగా చూస్తామని పేర్కొన్నారు. అందరూ కష్టపడి పనిచేస్తేనే లాభాలు వస్తాయని, తమకు ఉద్యోగులే స్ఫూర్తని వ్యాఖ్యానించారు. త్వరలోనే ప్రయాణీకులకు స్మార్ట్ కార్డ్ సదుపాయాన్ని కల్పిస్తామని, దీన్నిఎక్కువ వినియోగించేవారికి లాయల్టీ పాయింట్లను మంజూరు చేస్తామన్నారు.

**ఉత్తమ సేవలు అందించే వారే బ్రాండ్ అంబాసిడర్లు:** సంస్థలో ఉత్తమ సేవలు అందిచే ఉద్యోగులే సంస్థకు బ్రాండ్ అంబాసిడర్లని సజ్జనార్ చెప్పారు. కష్టపడే ఉద్యోగులకు గుర్తింపు తప్పనిసరిగా ఉంటుందని తెలిపారు. ఎక్స్ ట్రా మైల్ అవార్డుల ప్రదానోత్సవలో పాల్గొని మాట్లాడుతూ నిజాయితీగా పనిచేస్తే సంస్థకు మరింత ప్రాధాన్యత పెరుగుతుందన్నారు. ప్రయాణీకులు మరచిన విలువైన వస్తువులను భద్రంగా అప్పగించిన ఉద్యోగుల సేవలు మరవలేనివన్నారు. డ్యూటీ లో సామాజిక సేవ కనపరచడం గొప్ప విషయమని, గోల్డెన్ అవర్‌లో కొందరి ప్రాణాలను కాపాడటం సిబ్బంది స్ఫూర్తికి నిదర్శనమని చెప్పారు. ఇటువంటి వారిని ప్రత్యేకంగా సన్మానించడం జరుగుతుందన్నారు. పలువురి ప్రయాణీకుల జీవితాలను కాపాడిన ఉద్యోగులు, పోగొట్టుకున్న వస్తువులను అప్పగించిన సిబ్బందికి ప్రశంసాపత్రాలు అందచేశారు.

# ఎపీలో పార్టీ పటిష్టతపై కెసిఆర్‌తో తోట చంద్రశేఖర్ భేటీ

## సిఎంను కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పలువురు నేతలు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** బిఆర్ఎస్ పార్టీ ఆంధ్రప్రదేశ్ అధ్యక్షుడుగా మూడు రోజుల క్రితం నియమితులైన తోట చంద్రశేఖర్ బుధవారం ప్రగతి భవన్‌లో బిఆర్ఎస్ అధినేత సిఎం కల్వకుంట్ల చంద్రశేఖరరావుతో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఏపీలో పార్టీ పటిష్ఠత తదితర అంశాలపై చర్చించారు. తనను ఏపీ బిఆర్ఎస్ అధ్యక్షునిగా నియమించినందుకు మరోసారి సిఎం కెసిఆర్‌కు తోట కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ ఏపీ నేత చింతల పార్థసారథి తదితరులు ఉన్నారు. సిఎం కెసిఆర్‌ను అంతకు ముందు పలువురు ప్రజాప్రతినిధులు మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేలు జోగు రామన్న, చంటి క్రాంతి కిరణ్, రాములు నాయక్, సండ్ర వెంకట వీరయ్య, ఎమ్మెల్సీలు బస్వరాజు సారయ్య, తాతా మధు,వరంగల్ మేయర్ గుండు సుధారాణి తదితరులు పాల్గొన్నారు. తన పుట్టిన రోజు సందర్భంగా సిఎం కెసిఆర్‌ను కలిసి ఎమ్మెల్సీ శంభీపూర్‌రాజు మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆయనకు సిఎం కెసిఆర్ పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. తన పుట్టిన రోజు సందర్భంగా సిఎం కెసిఆర్‌ను రాష్ట్ర సాహిత్య అకాడమీ చైర్మన్ జూలూరు గౌరీ శంకర్ మర్యాదపూర్వకంగా కలిసి ఆశీర్వాదం తీసుకున్నారు. జూలూరు రచించిన ఈ సమరం సామరస్యం కోసం పుస్తకాన్ని సిఎం కెసిఆర్ ఈ సందర్భంగా ఆవిష్కరించారు.

# సింగరేణిలో రూ.23,225 కోట్ల లావాదేవీలు

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 9 నెలల కాలానికి గాను 23,225 కోట్ల రూపాయల మేర లావాదేవీలు జరిగాయని ఆ సంస్థ సిఎండి శ్రీధర్ తెలిపారు. ఇందులో బొగ్గు అమ్మకాల ద్వారా 19,934 కోట్ల రూపాయలు, విద్యుత్ అమ్మకాలు 3,291 కోట్ల రూపాయల మేర జరిగాయని బుధవారం ఒక ప్రకటనలో వెల్లడించారు. ఆర్థిక సంవత్సరం చివరి నాటికి లావాదేవీలు 34వేలకోట్ల రూపాయలకు చేరుకునే అవకాశాలు ఉన్నాయని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో ఇదే కాలానికి 18,956 కోట్ల రూపాయల లావాదేవీలు జరిగాయని, దాంతో పోల్చితేఇప్పుడు అది 23శాతం అధికమన్నారు.

# మంత్రి గంగులకు పితృ వియోగం



**కరీంనగర్ భగత్‌నగర్, ప్రభాతవార్త:** రాష్ట్ర బీసీ సంక్షేమ, పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య బుధవారం సాయంత్రం గుండెపోటుతో కరీంనగర్ క్రిస్టియన్ కాలనీలోని స్వగృహంలో మృతి చెందారు. గంగుల మల్లయ్యకు నలుగురు కుమారులు, ముగ్గురు కుమార్తెలు కాగా అందులో మంత్రి గంగుల కమలాకర్ చిన్న కుమారుడు. తండ్రి మృతితో మంత్రి గంగుల ఇంట విషాదఛాయలు అలుముకున్నాయి.ముఖ్యమంత్రి కేసీఆర్‌తోపాటు, పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు గంగుల మల్లయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.

# 'కంటి వెలుగు' పేదలకు వరం

## ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** కంటి వెలుగు కార్యక్రమం పేదలకు వరం లాంటిదని రాజ్యసభ సభ్యులు బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. పేదలంతా ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. బుధవారం అసెంబ్లీలోని బిఆర్ఎస్ పార్టీ శాసనసభ పక్ష కార్యాలయంలో మాజీ ఎమ్మెల్సీ పూల రవీందర్‌తో కలిసి ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ మీడియాతో మాట్లాడారు. కంటి వెలుగుకు సిఎం కెసిఆర్ రూ.200 కోట్లు కేటాయించడం గొప్ప విషయమని తెలిపారు. ఇప్పటికే 55 లక్షల కళ్లద్దాలు సిద్ధంగా ఉన్నాయని చెప్పారు. బిఆర్ఎస్ కార్యకర్తలంతా కంటి వెలుగు కార్యక్రమాన్ని ప్రజల్లోకి తీసుకుపోవాలని సూచించారు. కెసిఆర్ నాయకత్వం కావాలని, తెలంగాణ అభివృద్ధి,సంక్షేమ మోడల్‌ను దేశ ప్రజలు కోరుకుంటున్నారని చెప్పారు. మేధావులు,తటస్తులు బిఆర్ఎస్ వైపు చూస్తున్నారని వెల్లడించారు. దేశంలో గుణాత్మక మార్పు రావాలంటే బిఆర్ఎస్ అధికారంలోకి రావాలన్నారు. బండి సంజయ్ రాష్ట్రానికి పైసా పనికొచ్చే పని చేయలేదని విమర్శించారు. విభజన హామీలు అమలు చేయాలని పార్లమెంట్‌లో పోరాడుతుంటే రాష్ట్ర బిజెపి ఎంపీలు వెకిలి నవ్వులు నవ్వారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు గ్రామాలను పట్టించుకోలేదని చెప్పారు. సిఎం కెసిఆర్ వల్లే రాష్ట్రంలో గ్రామ స్వరాజ్యం వచ్చిందని, మోదీ సర్కార్ దున్నపోతుపై వానపడ్డట్టు వ్యవహరిస్తుందని విమర్శించారు.



# డిజిపి అంజనీ కుమార్‌తో టర్కీ కాన్సొలేట్ జనరల్ భేటీ

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త:** నూతన డిజిపి అంజనీ కుమార్‌ను టర్కీ కన్సొలేట్ జనరల్ ఒర్హాన్ ఎల్మన్‌ఓకం బుధవారం మర్యాద పూర్వకంగా కలిశారు. డిజిపికార్యాలయంలో జరిగిన ఈ భేటీలో ఇరువురు పలు అంశాలపై చర్చించారు.

# రాబడిలో దూసుకుపోతున్న రవాణా

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** ఆదాయమే పరమావధిగా వ్యవహరిస్తున్న రవాణా శాఖ రాబడిలో దూసుకుపోతోంది. వాహనాల సంఖ్య పెరగడంతో పాటు, అదే సమయంలో భారీగా పెంచిన పన్నుల మోతతో అంచనాలకన్నా మించి ఆదాయాన్ని మూటగడుతోంది. ప్రధానంగా మే నెలలో వాహనాలకు సంబంధించి లైఫ్ టాక్స్‌ను భారీగా పెంచడంతో ఆ మేరకు ఆదాయం కూడా భారీగా సమకూరింది. దీంతో 2021-22 ఆర్థిక సంవత్సరంలో రాబడి లక్ష్యాల అంచనాను చేరుకోవడంలో వెనుకబడిపోయిన రవాణా శాఖ ప్రస్తుత 2022-23 ఆర్థిక సంవత్సరంలో మాత్రం ఆదాయాన్ని సమకూర్చుకోవడంలో పరుగులు పెడుతోంది. 2021-22 ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖ రాబడి లక్ష్యం 5 వేల కోట్ల రూపాయలుగా బడ్జెట్ అంచనాల్లో పేర్కొనగా, ఆ ఏడాది కేవలం 3,953 కోట్ల రూపాయలే సమకూరాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో రవాణా శాఖ ద్వారా 4,953 కోట్ల రూపాయలను ఆర్జించే లక్ష్యంతో ఉండగా, ఇంకా మూడు నెలలు ఉండగానే 4,811 కోట్ల రూపాయల మేర సంపాదించింది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం అంతానికి అంటే మార్చి నెలాఖరు నాటికి రవాణా శాఖ ద్వారా దాదాపు 6 వేల కోట్ల రూపాయల మేర ఆదాయం సమకూరుతుందని అధికారవర్గాలు ధీమా వ్యక్తం చేస్తున్నాయి.

# రైతు వేదికలకు మోక్షం: నిధులు విడుదల

**హైదరాబాద్, జనవరి 4, ప్రభాతవార్త :** తెంగాణలోని రైతు వేదికలకు ఇప్పటికి మోక్షం కలిగింది. వాటి నిర్వహణకు ఎట్టకేలకు నిధులు విడుదలయ్యాయి. ఒక్కో రైతు వేదికకు 45 వేల రూపాయల చొప్పున దాదాపు 11 కోట్ల రూపాయలను విడుదల చేయడంతో పాటు, మార్గదర్శకాలను జారీ చేసినట్లు వ్యవసాయ శాఖ అధికారవర్గాలు వెల్లడించాయి. దీంతో వీటి నిర్వహణకు మార్గం సుగమమైంది. రైతు వేదిక భవనాల వద్ద కనీస వసతులు కల్పించేందుకు ఒక్కో వేదికకు నెలకు 9 వేల రూపాయల చొప్పున ఖర్చు చేసేందుకు అవకాశం కల్పించింది. మొదటి విడతలో ఐదు నెలలకు సరిపడే విధంగా ఒక్కో వేదికకు 45 వేల రూపాయల చొప్పున మంజూరు చేసింది. రైతుల వేదికలను నిర్మించినా వాటి నిర్వహణకు ఇంతవరకూ నిధులు మంజూరు చేయకపోవడంతో అవి నిరుపయోగంగా మిగిలిపోయాయి. కాగా వ్యవసాయ సేవలను రైతుకు మరింత చేరువ చేసేందుకు గాను క్లస్టర్లను ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ప్రతీ ఐదు వేల ఎకరాలకు ఒక వ్యవసాయ విస్తరణాధికారిని నియమించి వారి సేవలను అందుబాటులోకి తెచ్చేందుకు 572 కోట్ల రూపాయలను ఖర్చు చేసి రాష్ట్ర వ్యాప్తంగా 2,601 రైతు వేదికలను నిర్మించింది. ఈ మేరకు 2020 అక్టోబరు 31వ తేదీన సిద్దిపేట్ జిల్లా కొడకండ్లలో మొదటి రైతు వేదికను సీఎం కేసీఆర్ ప్రారంభించినా, తదుపరి నిధులు మంజూరు చేయ లేదు. ఫలితంగా తాగునీరు, పారిశుధ్యం, విద్యుత్, ఇంటర్ నెట్ సౌకర్యం, స్టేషనరీ, జిరాక్స్ తదితర ఖర్చులకు నిధులు లేకపోవడంతో రైతులకు అవి ఉపయోగం లేకుండా పోయాయి. ఈ విధంగా నిర్వహణకు నిధులు లేకకపోవడంతో రెండేళ్లు దాటినా వీటికి వేసిన తాళాలు తెరుచుకోక అప్పటి నుండి అవి నిరుపయోగంగా మిగిలిపోయాయి.

# మధ్యప్రదేశ్ ప్రభుత్వంపై రూ.10వేల కోట్లకు దావా

## బోగస్ అత్యాచారం కేసునమోదు చేసారని వ్యక్తి పిటిషన్

**రత్లాం(ఎంపి),జనవరి 4:** తనపై నమోదుచేసిన సామూహిక అత్యాచారం కేసు తనను ఎంతో మానసికక్షోభకు గురిచేసిందని, తనను జైలుపాలుచేయడంవల్ల తన కుటుంబం ఆకలిదప్పులతో అలమటించిందనిఅందుకు ప్రతిగా తనకు పదివేల కోట్లు పరిహారం చెల్లించాలంటూ కేసులోని నిందితుడు మధ్యప్రదేశ్ కోర్టులో పిటిషన్ దాఖలుచేసాడు. తనపై నమోదుచేసిన అత్యాచారం కేసు కొట్టివేసిన అంశాన్ని ఈసందర్భంగా ప్రస్తావించారు. అయితే తనను జైలులో ఉంచడంవల్ల తన కుటుంబం ఆకలితో అలమటించిపోయిందని, తాను ఎంతో మానసిక వేదనను అనుభవించానని కాంతిలాల్‌భీల్ అనే 35 ఏళ్ల యువకుడు జిల్లాకోర్టులో పిటిషన్ దాఖలుచేసాడు. అంతేకాకుండా భగవంతుని వరంగా మానవులకు లభించిన లైంగిక సంతృప్తికూడా తనకు లేకుండా చేసారని అందువల్ల తనకు రెండులక్షలరూపాయలు అదనంగా చెల్లించాలనికోరాడు. మొత్తంగా 10,006.02 కోట్ల పరిహారం చెల్లించాలని మధ్యప్రదేశ్‌పోలీస్‌శాఖ, రాష్ట్రప్రభుత్వంపై పిటిషన్ దాఖలుచేసాడు. కంటు అలియాస్ కాంతిలాల్‌భీల్‌పై దిగువకోర్టు 2022 అక్టోబరు 20వ తేదీ సామూహిక అత్యాచారం అభియోగాలను ఉపసంహరించిందని ఆతని న్యాయవాది విజయ్‌సింగ్ యాదవ్ తెలిపాడు. దీనితో మధ్యప్రదేశ్‌ప్రభుత్వంపై పిటిషన్ దాఖలుచేసాడని, విచారణ జనవరి 10వ తేదీజరుగుతుందని తెలిపాడు. తనకు జరిగిన అవమానం, మానసికక్షోభతోనే కాకుండా తన కుటుంబం ఆకలితో అల్లాడిపోయిందని తనను అకారణంగా జైలుపాలుచేసారని ఇందుకుగాను తనకు పదివేల కోట్లపరిహారం చెల్లించాలని కోరుతూ పిటిషన్ దాఖలుచేసినట్లు తెలిపాడు. 6.02 కోట్లరూపాయలు ఇతర కారణాలుతోను, న్యాయపరమైన ఖర్చులుకింద రెండు లక్షలు చెల్లించాలని ఆ పిటిషన్‌లో నివేదించాడు. కుటుంబంలో తానొక్కడి సంపాదనపైనే ఆధారపడి ఇతర సభ్యులున్నారని, తనను పోలీసులు అరెస్టుచేసి 2020 డిసెంబరు 23నుంచి తనను జైలులో ఉంచారని దీనివల్ల తన వయోవృద్ధ తల్లి, భార్య, ముగ్గురుపిల్లలు తినడానికి తిండిలేక అల్లాడిపోయారన్నాడు. తనకు జరిగిన ఈ అవమానానికి ప్రనతిగా తన క్లయింటు 10,006.02 కోట్ల రూపాయలు పరిహారంగా చెల్లించాలని, తనకు మానసిక క్షోభంతోపాటు తన కుటుంబం ఆకలిమంటల్లో అల్లాడిపోయినందుకు ప్రతిగా చెల్లించాలని డిమాండ్‌చేసాడు. తనపై బోగస్ సామూహిక అత్యాచారంకేసు నమోదు చేసారన్నాడు. 2018లో ఒకమహిళ భీల్‌పై మానస పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదుచేస్తూ తన సోదరుని ఇంటివద్ద వదిలిపెడతానని పేర్కొంటూ మధ్యలో తనపై అత్యాచారం చేసాడని పేర్కొంది.

తనపై అత్యా చారంచేయడమేకాకుండా తనను మరొక వ్యక్తికి బలవంతంగా అప్పగించాడని, తనను వదిలిపెట్టకుండా ఆరునెలలపాటు నిరంతరం తనపై లైంగిక దాడిచేసాడని ఆరోపించింది. ఈ ఫిర్యాదుతో భీల్‌ను అరెస్టుచేసి రెండేళ్లపాటు జైలులో ఉంచారు.

# కొండపై వైకుంఠ 'కష్టాలు'!

## ఆలయంలో విజిలెన్స్ అత్యుత్సాహంతో గందరగోళం!

## వైకుంఠద్వారంలోనూ అనవసర లాగుడు

**తిరుమల,జనవరి 4ప్రభాతవార్తప్రతినిధి:** కలియుగవైకుంఠం తిరుమలకొండపై శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయంలో పరమపవిత్రమైనో ఎవైకుంఠద్వార"దర్శనాలు సామాన్యభక్తులకు కన్నీరు తెప్పిస్తున్నాయి. ఎంతో భక్తి విశ్వాసాలతో ఈ వైకుంఠద్వారంలో ప్రవేశించి దర్శనం చేసుకుంటే మోక్షం లభిస్తుందనే భక్తుల



ప్రగాఢ నమ్మకం ఎలా ఉన్నా తిరుమల తిరుపతి దేవస్థానం విజిలెన్స్ సెక్యూరిటీ అధికారుల అత్యుత్సాహంతో వైకంఠద్వారంలోనూ అడుగుకు ఒక ఎస్‌పిఎఫ్ కానిస్టేబుల్, ఎన్‌సిసి,ఎన్‌ఎస్‌ఎస్ వాళ్ళ వ్యవహారంతో భక్తులప్రశాంతత భంగం కలిగించేలా తయారైంది. ఆలయంలోపల వెండివాకిలి దాటిన తరువాత బంగారువాకిలి ముందు నుంచే అంతా గందరగోళ పరిస్థితిగా మారాయి. గోవింద నామస్మరణలతో ఎంతో ప్రశాంత మనస్సుతో వస్తున్న భక్తులను ఆనందనిలయంలోనికి ప్రవేశించడానికి ముందుగానే విధుల్లో ఉన్న విజిలెన్స్ సిబ్బంది చేయి పట్టిలాగేస్తున్న వ్యవహారంతో సామాన్యభక్తులు, చంటి పిల్లలుతో ఉన్న తల్లిదండ్రులు, వృద్ధులు కన్నీటిపర్యంతం కావాల్సివస్తోంది. భక్తులను జయవిజయుల వరకే అనుతించి కులశేఖరపడి ముందు కొలువుదీరిన వడ్డీకాసుల వేంకటేశ్వరస్వామి దివ్యమంగళ రూపాన్ని దర్శించుకునే లోపు మహాలఘులోనూ ఆలయ సిబ్బంది, శ్రీవారిసేవకులు, విజిలెన్స్ అధికారులు లాగి వదలడంతో భక్తులు మరింతగా అసహనం చెందేలా తయారైంది. చివరకు ఎన్నడూ లేని విధంగా ఈ ఏడాది వైకుంఠద్వారంలోనూ ఎస్‌పిఎఫ్, ఎన్‌సిసి, ఎన్‌ఎస్‌ఎస్ సిబ్బందిని పెద్దసంఖ్యలో నియమించి కనీసం చేతులెత్తి దణ్ణం పెట్టుకుంటూ దైవనామస్మరణతో మోక్షమార్గంలో వస్తున్న భక్తులను ఇక్కడా లాగేస్తుండటం మరింత కన్నీరు తెప్పిస్తోంది. ఈ వ్యవహారంపై టిటిడి అధికారులు కూడా కనీసం పర్యవేక్షణ చేయకపోవడం వెనుక ఎన్నో వ్యయప్రయాసలకోర్చి మోక్షమార్గం దర్శనానికి వచ్చిన భక్తులు ఎందుకు వచ్చామా?అనే వ్యాఖ్యలు చేయడం వినిపించింది. గత రెండు సంవత్సరాల క్రిందట వరకు తిరుమల ఆలయంలో ఎంతో పవిత్రత ఉన్న ఈ వైకుంఠద్వార దర్శనాలను వైకుంఠ ఏకాదశి, ద్వాదశి పర్వదినాల్లో రెండు రోజులు మాత్రమే అనుమతించే రోజుల్లో కూడా ఈ కష్టాలను చవిచూడలేదనే అత్యధికశాతం మంది భక్తుల మాటలు. అలాంటిది గత ఏడాది తరహాలోనే ఈ ఏడాది కూడా జనవరి 2వతేదీ నుంచి 11వరకు పదిరోజులు వైకుంఠద్వారాలను తెరచి భక్తులకు దర్శనం చేయించేలా టిటిడి పాలకమండలి పెద్దలు, టిటిడి ఉన్నతాధికారుల నిర్ణయం భక్తుల్లో ఆనందం కలిగించినా వైకుంఠద్వారంలో ఎస్‌పిఎఫ్, విజిలెన్స్, ఎన్‌సిసి,ఎన్‌ఎస్‌ఎస్ సిబ్బంది తీరుతో భక్తులు అసహనానికి గురవ్వాల్సిన పరిస్థితి మారింది. రోజుకు 80వేలమంది భక్తులకు వైకుంఠద్వార దర్శనం కల్పించేలా టిటిడి ప్రణాళికలు రూపొందించి ముందుగానే ఆన్‌లైన్‌లో, ఆఫ్‌లైన్‌లో టిక్కెట్లు, టోకెన్లు జారీచేసి దర్శనాలుఅమలుచేసినా ఆలయంలో విజిలెన్స్ ఆగడాలను నియంత్రించలేకపోవడం భక్తులను నిరాశకు గురిచేసింది. గత మూడురోజులు వైకుంఠద్వార దర్శనాలు చేసుకున్న భక్తుల సంఖ్య పరిశీలిస్తే బుధవారం సాయంత్రం వరకు 51వేలమంది భక్తులు మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేసుకున్నారు. ఈ ద్వారాలు తెరిచిన తొలిరోజు జనవరి 2న 69,414మంది ,జనవరి 3న 71,924మంది భక్తులు వైకుంఠ దర్శనాలు చేసుకోగలిగారు.

సాధారణరోజుల తరహాలోనే ఈ వైకుంఠద్వార దర్శనాలకు భక్తులు తరలివస్తున్నా టిటిడి అధికారుల,విజిలెన్స్ అధికారుల అత్యుత్సాహంతో సామాన్యభక్తులకు వైకుంఠ కష్టాలు కనిపిస్తున్నాయి. ఆనందనిలయంలో వెంకన్నను దర్శనం చేసుకున్న భక్తులను పక్కనే ఉన్న వైకుంఠద్వారం దర్శనానికి అనుమతించే విషయంలోనూ టిటిడి మరింతగా భూతద్దంలో చూపేలా నాలుగు చుట్లు అదనపు క్యూలైన్లలో ప్రదక్షణలు చేసేలా ఏర్పాటుచేశారు. ఇంతచేసినా చివరకు వైకుంఠద్వార దర్శనం మాత్రం భక్తులకు ప్రశాంతత లేకుండా సిబ్బంది వ్యవహారం మారింది.

ఇదిలా ఉండగా ఆఫ్‌లైన్‌లో తిరుపతిలో జారీచేస్తున్న వైకుంఠద్వార దర్శన టోకెన్లు బుధవారం మధ్యాహ్నానికి 8వతేదీకి సంబంధించిన టోకెన్లు జారీ అయ్యాయి. భక్తుల్లో ప్రశాంత దర్శనానికి బదులు కొంత రద్దీని టిటిడి సృష్టించేలా చేయడంతో టోకెన్లు కూడా అందుకోవడానికి సామాన్యభక్తులు ఆలోచన చేయడం తెలుస్తోంది. మరో వారంరోజుల పాటు అనుమతినించనున్న వైకుంఠద్వార దర్శనాలను కొంత ప్రశాంతంగా చేసుకునే దిశగా టిటిడి అధికారులు సానుకూలంగా స్పందించాలని భక్తులు కోరుతున్నారు.

# కెసిఆర్, జగన్‌లతో సోము వీర్రాజు కుమ్మక్కు అయ్యారు

## ఎంపి జివిఎల్ తగిన ఆలోచనా పరుడుకాదు, కార్యకర్తల మనోభావాలు దెబ్బతీస్తాడు - కాపులను ఆకర్షించేందుకు బీఆర్‌ఎస్ ప్రయత్నిస్తుంది -పవన్‌కు అండగా ఉంటాం, కాపులపై దుష్ప్రచారం చేస్తున్నారు

## బిజెపి నేత కన్నా సంచలన వ్యాఖ్యలు

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** ఏపీలో భారతీయ జనతాపార్టీలో లుకలుకలు బయటపడుతున్నాయి.ఆరు జిల్లాల పార్టీ నేతలను మార్చి కొత్తవారిని బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు సోము వీర్రాజు నియమించడంతో విభేదాలు బహిర్గతమయ్యాయి.ఇద్దరు సీనియర్ నేతలు పార్టీ పదవులకు రాజీనామాలు ఇచ్చారు.ఈ పరిణామాలకు అనుసరణగా సోము వీర్రాజు వైఖరిపై రాష్ట్ర పార్టీ మాజీ అధ్యక్షుడు కన్నా లక్ష్మీనారాయణ తెగబడ్డారు.జిల్లా పార్టీ అధ్యక్షులను మారి ్చనప్పుడు తనకు సూచన మాత్రంగానై సోము వీర్రాజు చెప్పాలని, అది కనీస బాధ్యతని వ్యాఖ్యానించారు.బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ తాను నియమించిన ఆరు జిల్లాల పార్టీల అధ్యక్షులను ఇప్పుడు ఇంత హడావిడిగా ఎందుకు సోము మార్చారని అభియోగించారు. అద్యక్షులు మార్పు అంశాన్ని అసలు ఎందుకు ఆయన తనతో చర్చించలేదని మండిపడ్డారు.తాను అధ్యక్షుడిగా ఉన్నప్పుడు ఎంతో మందిని పార్టీలో చేర్చానన్నారు.వారంతా ఇప్పుడు ఎందుకు పార్టీ వీడుతున్నారో? సోము జవాబు చెప్పాలన్నారు. స్వయంగా సోము వీర్రాజు వియ్యంకుడు బీఆర్‌ఎస్‌లో చేరారన్నారు.దీనికి కుడా ఆయన బదులు చెప్పాలన్నారు. కేసీఆర్- జగన్ కుట్రలో భాగంగానే ఏపీ నేతలు బీఆర్‌ఎస్‌లోకి ఏపీ నేతలు వెళ్తున్నారని కన్నా ఆరోపించారు,ఏపీలో పవన్ కల్యాణ్‌ను,తెలంగాణాలె బండి సంజయ్‌ను బలహీన పర్చేందుకు ఈ కుట్రను జగన్. కేసీఆర్‌లతో కల సి సోము వీర్రా జు చేస్తున్నా రన్నారు. ఏంపీ జీవీఎల్ నర సింహారావు తగి న ఆలోచన పరుడు కాదన్నారు.ఆయన రాష్ట్ర పరిస్థితులపై అవగాహన లేకుండా,కార్యకర్తల మనోభావాలు గుర్తించకుండా మాట్లాడతారన్నారు. అమరావతి రాజధాని సహా అనేకాంశాలలో జీవీఎల్ వైఖరి చూసామన్నారు.అంతేకాకుండా ఒకే దెబ్బకు రెండు పిట్టలు అన ్నట్లుగా ఏపీలో కాపు నేతలపై బీఆర్‌ఎస్ దృష్టి పెట్టిందన్నారు.పవన్‌కు తామంతా అండగా ఉంటామని కన్నా లక్ష్మీనారాయణ అన్నారు. కాపులపై ఈ మధ్య కాలంలో మీడియా దుష్ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేసారు. త్వరలో కన్నా లక్ష్మీనారాయణ భారతీయజనతా పార్టీ నుంచి జనసేన పార్టీలోకి వెళ్తారని ప్రచారం విస్తృతంగా జరుగుతుంది.ఇటీవల ఆయనతో జనసేన నేత నాదెండ్ల మనోహర్ బేటీ అయ్యారు.ఆ సమయంలో ఆ కలయిక స్నేహపూర్వకమని ఇరువురు నేతలు ప్రకటించారు.అయితే లక్ష్మీ నారా యణ జనసేనలో చేరేందుకు సిద్ధమైనట్లు బలీ యంగా కథనాలు వెలుగులోకి వస్తున్నాయి. జెఎస్పీ తరపున కన్నా మచిలీపట్టణం, గుంటూరు లోకసభ స్ధానాలకు పోటీకి పావులు కదుపుతుట్లంది.

# ఎపిలో గ్రామాల్లో ఇంటి ముంగిటకు వైద్యం

## నిర్దిష్ట కాలవ్యవధిలో విలేజీ క్లినిక్కుల నిర్మాణం జరగాలి - రిఫరల్ ఆస్పత్రులుగా విలేజీ క్లినిక్కులు : సిఎం జగన్

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:**రాష్ట్రంలో వైద్యం,ఆరోగ ్యం విషయంలో ప్రభుత్వం ప్రత్యేకంగా సంక్షేమ కార్యక్రమాలను,ప్రణాళికలను అమలు చేస్తోంది.గ్రామీణ వైద్యానికి సంబంధించి ముఖ్యమంత్రి జారీ చేసిన ఆదేశిక సూత్రాలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ వేగంగా చర్యలను చేపట్టింది.సీఎం జగన్మోహనరెడ్డి ఆదేశాలకు అనుగుణంగా క్షేత్రస్థాయి నుంచి ఆధునీక వైద్యసేవలను అందించేందుకు వీలుగా చర్యలు చేపట్టింది.ఈ క్రమంలో విలేజీ క్లినిక్‌ల నిర్మాణం నిర్దిష్ట వ్యవధిలో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.టినేజ్ విద్యార్థులకు పాటుగా అన్ని వర్గాలకు ఈ నెలాఖరు నాటికి సాధ్యమైనంత ఎక్కువగా కోవిడ్ వ్యాక్సినేషన్ ప్రక్రియ పూర్తి కావాలని ఆదేశించారు.కీలకంగా గ్రామీణ ప్రాంతాల్లో అన్ని వయస్సుల వారికి వ్యాక్సినేషన్ జరుగాలన్నారు.ప్రతి గ్రామంలో రెండు కిలో మీటర్ల పరిధిలో విలేజీ క్లినిక్కులు,ఆరోగ్య ఉప(వికాస) కేంద్రాలను ఏర్పాటు చేయడంతో పాటుగా,ఆ క్లినిక్కుల్లో రోజులలో 24గంటలు సేవలు అందుబాటులో ఉండే విధంగా వైద్యఆరోగ్యశాఖ కార్యచరణ ప్రణాళికను రూపొందించింది.ఆస్పత్రుల్లో నాడు,నేడు,విలేజీక్లినిక్‌ల నిర్మాణంలో భాగంగా చేపడుతున్న కార ్యక్రమాల పురోగతి గురించి వైద్యఆరోగ్యశాఖాధికారులను సీఎం జగన్ ఆరా తీసారు.వారికి పలు అంశాలపై మార్గదర్శనం చేసారు.జనవరి చివరినాటికి విలేజీ క్లినిక్కులు అందుబాటులోకి తేవాలనుకున్నామన్నారు, సాధ్యమైనంత వరకు ఈ క్లినిక్కులు పూర్తి కావాలన్నారు.ఈ క్లినిక్‌లో 24 మందులు,అన్ని సంక్లిష్టవ్యాధులకు ప్రాథమిక చికిత్సను అందించే ప్రతి పరిస్దితులు ఉండాలన్నారు.ప్రతి క్లి ్లనిక్కులో ఇద్దరు నుంచి ముగ్గురు వరకు ఎఎన్‌ఎంలు,ఇద్దరు స్టాప్‌నర్సులుతో పాటు,సాధారణ, సంక్లిష్ట, తరుణవ్యాధులకు అవసరమైన మందులను ముందుగానే తెప్పించుకుని ఇక్కడ పెట్టుకోవాలన్నారు.సీఎం జగన్మోహనరెడ్డి చెప్పినట్లుగా.ఈ ఆస్ప త్రులన్ని రిఫరల్ ఆస్పత్రులుగా ఉంటాయి,ప్రతి కేసును సాధ్యమైనంత వరకు స్థానికంగా చికిత్సను అందించాలన్నారు.అందుబాటులో ఉన్న ప్రాథమిక ఆరోగ్యకేంద్రం వైద్యుని ద్వారా వైద్యసేవలు అందిస్తారు,.కేసును బట్టి వైద్యులు విలేజీ క్లినిక్కులకు వచ్చి పరీక్షించి వెళ్తారు,స్టాప్ నర్సుల్లో వీలైనంత వరకు ఒకరిని బీఎసీ ్స నర్సింగ్ అర ్హత కలిగిన వారిని నియమిస్తారు.ఇక్కడ నుంచే ఆరోగ్యశ్రీ నెట్‌వర్కు ఆస్పత్రులకు కేసులు పంపించే విధంగా చర్యలు తీసుకుంటారు.ఆరోగ్యశ్రీ పరిధిలో దీర్ఘకాలిక వ్యాధులకు,సంక్లిష్టరోగాలకు చికిత్సను పొందిన వారికి అనుసరణ వైద ్యసేవల సందర్భంలో ఆరోగ్యఆసరా కింద ఆర్థిక చేయూతను అందిస్తారు,అదే విధంగా ప్రతి క్లినిక్కుతో 108,104 అత్యవసర వైద్యసేవల వాహనాలు లింక్‌ఆప అయ్యే విధంగా చర్యలు తీసుకుంటారు.ప్రభుత్వం కొత్తగా ఏర్పాటు చేసిన టెలిమెడిసిన్ కార్యక్రమంతో కుడా ఈ క్లినిక్కులు లింకయి ఉంటాయి.ప్రజలకు అవసరమైతే టెలిమెడిసిన్ పరిధిలో వైద్యసేవలు అందేవిధంగా చర్యలు తీసుకుంటారు.ప్రభుత్వం టెలిమెడిసిన్ కాల్‌సెంటరును ఏర్పాటు చేసింది.14410 టోల్‌ఫ్రీ నెంబరుకు మిస్డ్‌కాల్ ఇస్తే అక్కడ ఉండే ఫ్యానల్ వైద్యులు తిరిగి కాల్ చేస్తారు.రోగి ఇచ్చే సమాచారాన్ని అనుసరించి అతని ఆరోగ్యస్దితిని అంచనా వేస్తారు.అతనికి తగిన మందులను సూచిస్తారు.ఈ మందులను గ్రామీణ ప్రాంతాలకు ఆ పరిధిలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రం ఉద్యోగి మోటారు బైక్‌పై వచ్చి అందజేస్తారు.అంతేకాకుండా రోగి స్ది ్ధతిగతులపై ఫాలో ఆప్ ఉంటుంది,అవసరాన్ని బట్టి వారికి సమీప ప్రాథమిక ఆరోగ్యకేంద్రానికి తీసుకుని వెళ్ళి వైద్యం చేస్తారు.రోగస్దితిని బట్టి ఆరోగ్యశ్రీ పరిధిలోకి తీసుకుని వెళ్తారు.ప్రతి ఆరోగ్య కేంద్రంలోగాని,సామాజిక వైద్యశాలలోగాని ప్రపంచ ఆరోగ్యసంస్ద స్టాండర్డు ్స తగిన విధంగా 500లకుపైగా మందులను అందుబాటులో ఉంచుతారు.ముఖ్యమంత్రి జగన్ ఆలోచనలకు అనుగుణంగా వైద్యఆరోగ్యశాఖ తన ప్రణాళికను అమలులోకి తీసుకుని వస్తుంది.గ్రామీణ ప్రాంతాల్లో సుఖఃప్రసవాలు జరిగేందుకు వీలుగా గర్భిణీ స్త్రీలు ప్రసవిస్తే ఆరోగ్య ఆసరా పరిధిలో ఇప్పటికే ప్రభుత్వం తల్లికి రూ.అయిదువేలు, సిజేరియన్ అయితే రూ.మూడువేలు ఇవ్వాలని నిర్ణయించింది.గ్రామీణ ప్రాంతాల్లో 11వేల వరకు విలేజీ క్లినిక్కులకు శాశ్వత భవనాలను రూ.నాలుగువేల కోట్లతో ప్రభుత్వం ఏర్పాటు చేయడంతో పాటు,సుమారు 200ల ప్రాథమిక ఆరోగ్యకేంద్రాలకు భవన సదుపాయాలతో పాటు,ఆధునీక వైద్యసేవలను కొత్తగా అందుబాటులోకి తీసుకుని వచ్చే ప్రయత్నం చేస్తుంది.

# సొంత ఇంటికి రావద్దంటారా?

## నాసభలు చూసి వైఎస్సార్సీకి వణుకు

## జగన్‌కు భయం పట్టుకొంది: చంద్రబాబు

**కుప్పం, జనవరి 4 ప్రభాతవార్త :** రాష్ట్రంలో పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకుని, చట్టాన్ని చేతుల్లో తీసుకుని సిఎం జగన్‌రెడ్డి నియంత రావాలని చూస్తున్నారని ప్రతిపక్షనేత, తెదేపా అధినేత నారా చంద్రబాబునాయుడు పేర్కొన్నారు. బుధవారం చిత్తూరుజిల్లా కుప్పం పర్యటనలో భాగంగా శాంతిపురం మండలం 121 పెద్దూరు వద్ద పోలీసులు ప్రతిపక్ష నేత చంద్రబాబునాయుడును అడ్డుకుని తనకు పోలీసులు నోటీసులు ఇవ్వడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం చంద్రబాబు విలేకరులతో మాట్లాడారు. రాష్ట్రంలో తన సభలకు వస్తున్న ప్రజాదరణ చూసి వైకాపాకు వణుకుపుట్టిందన్నారు.

రాష్ట్రంలో సిఎం జగన్‌రెడ్డి పని అయిపోయిందని అందుకే తన సభలకు యువత, ప్రజలు, మహిళలు హాజరై బ్రహ్మరథం పడుతున్నారన్నారు. వైకాపా పాలన పట్ల ప్రజలు విసిగిపోయారన్నారు. సిఎం జగన్‌రెడ్డికి ఓడిపో తాననే భయం పట్టుకుందని రాష్ట్రంలోని ఐదుకోట్లమంది ఒక్కటైతే జగన్‌రెడ్డి పారిపోవడం ఖాయమన్నారు. తన పోరాటం సైకో సిఎం పైనే అని పోలీసులపై కాదన్నారు. తాను 14 ఏళ్లు ముఖ్య మంత్రిగా పదేళ్లు ప్రతిపక్ష నేతగా



బుధవారం పెద్దూరు వద్ద అడ్డుకున్న పోలీసులతో వాగ్వాదం ఆడుతున్న చంద్రబాబు

పనిచేశానన్నారు. తాను కూడా చాలా జిఒలను చూశానన్నారు. తన రోడ్‌షోలు, పర్యటనలు అడ్డుకునేందుకు వైకాపా ప్రభుత్వం కొత్తగా జిఒనెం 1 పేరిట అక్రమ జిఒ తెచ్చిందన్నారు.తనకో రూల్ వైకాపాకు ఓరూల్ ఉందా అని ప్రశ్నించారు. ఏ చట్ట ప్రకారం జిఒనెం1ను తెచ్చారని ప్రశ్నించారు. జాతీయ రహ దారులు, పంచాయతీరాజ్ రోడ్లలో సమావేశాలు పెట్టరాదని చెబుతున్నారని మండిపడ్డారు.

సిఎం జగన్‌రెడ్డి సమావేశాలకు ఆర్టీసీ, స్కూల్ బస్సులు తరలించడం, సభలకు రాకుంటే పెన్షన్, రేషన్‌కట్ అంటూ నీచపు పనులకు దిగుతున్నారని విమర్శించారు. చట్టాని ్న చేతుల్లో తీసుకుని ప్రభుత్వం ప్రతిపక్షాల గొంతు నొక్కాలని చూస్తోందని అది ప్రజల గొంతు అన్నారు.చీకటి జిఒలతో ఎమర్జెన్సీని విధించాలని చూస్తున్నారా అని ప్రశ్నించారు. పోలీసులు చట్ట ప్రకారం వ్యవహరించాలని పేర్కొన్నారు. కుప్పం తన సొంత ఇల్లు అని అలాంటి తన సొంత ఇంటికి రావాలంటే ఆంక్షలు విధిస్తారా? అని ప్రశ్నించారు. పోలీసులు శాంతిభద్రతలను పర్యవేక్షించి చట్టప్రకారం వ్యవహరించాలని సూచించారు. తన పర్యటనపై డిజిపికి సైతం లేఖరాశానన్నారు. కుప్పం పర్యటన నెలక్రితమే ఖరారైందన్నారు.

కుప్పం నియోజకవర్గంలో ఎవర్ని కదిలించినా తెలుగుదేశం పార్టీ కనబడుతుందన్నారు. అవసరమైతే పోలీసులు తనను జైల్లో పెట్టాలని పేర్కొన్నారు.

తాను సిఎంగా ఉన్నపుడు ఇలాగే చేసుంటే జగన్‌రెడ్డి కాలు బయటపెట్టేవారా అని ప్రశ్నించారు. 45 ఏళ్లుగా తన ప్రచార వాహనాన్ని ఎవరూ ఆపలేదని నేడు జగన్‌రెడ్డి ఆపారన్నారు. ప్రజల కోసమే తాను రాజకీయాలు చేస్తానన్నారు. సిఎం జగన్‌రెడ్డి కంటే బ్రిటీష్ వాళ్లే నయమ న్నారు.రాష్ట్రంలో సైకో పాలన పోయి సైకిల్ పాలన రావాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో మాజీ మంత్రి అమర్‌నాథ్‌రెడ్డి, జిల్లా టిడిపి అధ్యక్షుడు పులివర్తి నాని, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, కుప్పం ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, రాష్ట్ర నేత గోపీనాథ్, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# గంగుల కమలాకర్‌కు ఫోన్ చేసి పరామర్శించిన సిఎం కెసిఆర్

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** రాష్ట్ర బీసీ సంక్షేమం, ఆహార పౌర సరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తండ్రి గంగుల మల్లయ్య మరణం పట్ల ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖరరావు సంతాపం వ్యక్తంచేశారు. కమలాకర్ తండ్రి బుధవారం కరీంనగర్‌లో వారి నివాసంలో మృతి చెందారు. మరణవార్త తెలుసుకున్న సిఎం కెసిఆర్ మంత్రి గంగులకు ఫోన్ చేసి పరామర్శించారు. విచారం వ్యక్తం చేశారు. తండ్రిని కోల్పోయిన బాధలో ఉన్న గంగులను సిఎం కెసిఆర్ ఓదార్చి,వారికి వారి కుటుంబసభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. భగవంతుడు గంగుల మల్లయ్య ఆత్మకు శాంతిని చేకూర్చాలని సిఎం కెసిఆర్ ప్రార్థించారు.

# చిరంజీవి కంటే ముందే ఆసుపత్రి నిర్మించాలనుకున్నాం

## సీనియర్ నటుడు ప్రభాకర్‌రెడ్డి కుమార్తె శైలజారెడ్డి

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్,జనవరి4:** సినీ పరిశ్రమ కార్మికుల కోసం నిర్మించిన చిత్రపురి కాలనీలో ఆసుపత్రి నిర్మాణం అంశంపై వివాదం చెలరేగింది. తాము చిత్రపురి కాలనీలో ఆసుపత్రి నిర్మాణానికి ఎప్పుడో నిర్ణయించామని కానీ కొందరు చిరంజీవి పేరు చెబుతూ తమకు అడ్డుతగులుతున్నారని సీనియర్ నటుడు డాక్టర్ ఎం ప్రభాకర్‌రెడ్డి కుమార్తె శైలజారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. చిరంజీవి ఇక్కడ ఆసుపత్రి నిర్మిస్తారంటూ ఆయన పేరు చెప్పి తమను వెనక్కి నెడుతున్నారని బుధవారం ఆమె మీడియాతో మాట్లాడుతూ ఆవేదన వ్యక్తం చేశారు. చిరంజీవి కంటే ముందే తాము ఆసుపత్రి నిర్మించాలని భావించామని తెలిపారు. చిత్రపురి కాలనీ వ్యవస్థాపకుడు తన తండ్రి ప్రభాకర్‌రెడ్డి అని, కానీ కాలనీ ప్రారంభోత్సవానికి తమ కుటుంబానికి ఎలాంటి ఆహ్వానం అందలేదని వెల్లడించారు. కమిటీకి ఫోన్ చేస్తే ఎవరూ స్పందించలేదని తెలిపారు.

# ఢిల్లీప్యారిస్ విమానం అత్యవసర ల్యాండింగ్

**న్యూఢిల్లీ, జనవరి 4:** ప్యారిస్ వెళుతున్న ఎయిర్ ఇండియా విమానం గగనతలంలో విపరీతంగా మంచు ఎదురుకావడంతో వెనక్కు తిరిగి వచ్చి ఢిల్లీ విమానాశ్రయంలో లాండ్ అయింది. ఈ విమానంలో 210 మంది ప్రయాణీకులు ఉన్నారు. విమానం సురక్షితంగా ల్యాండ్ అయిందన సంస్థ వెల్లడించింది. పౌరవిమానయానశాఖ సీనియర్ డైరెక్టరేట్ అధికారిఒకరు మాట్లాడుతూ ఎయిర్ ఇండియా బి787:800 ఎయిర్‌క్రాప్ట్ ఢిల్లీనుంచి ప్యారిస్‌కు వెళుతుండగా మార్గమధ్యంలో గాలిలో తేమ, మంచువిపరీతంగాకనిపించడంతో వెనక్కి మళ్లించాల్సి వచ్చిందని తెలిపారు. ఇందుకు సంబంధించి డిజిసిఎ విచారణఖు ఆదేశించింది. ఇందిరాగాంధీ విమానాశ్రయంలో అత్యవసర ల్యాండింగ్‌పై దర్యాప్తునివేదిక ఇవ్వాలని ఆదేశించింది. మధ్యాహ్నం 2.25 గంటలకు అత్యవసరంగా విమానం ల్యాండ్ అయింది. వాస్తవానికి ఈవిమానం మధ్యాహ్నం 1.28 గంటలకే బయలుదేరింది. 2.03 గంట లకు పూర్తిస్థాయిలో అత్యవసరపరిస్థితిని పైలట్ క్రూసిబ్బందిప్రకటించారు. వెనువెంటనే ఇందిరాగాంధీవిమానాశ్రయానికి తిరిగివచ్చేసింది. ప్రయాణీకులందరూ సురక్షితంగా ఉన్నట్లు ఎయిర్ ఇండియా ప్రకటించింది.

# మొబైల్ వాడకమే ఆ 89 మంది ప్రాణం తీసింది: రష్యా

**కీవ్, జనవరి 4:** కొత్త సంవత్సరం వేళ ఉక్రెయిన్ క్షిపణి దాడిలో పెద్ద సంఖ్యలో సైనికులు మరణించడంపై రష్యా స్పందించింది. ఈ దాడిలో ప్రాణనష్టం ఎక్కువగా ఉండడానికి ప్రధాన కారణం తమ సైనికులు మొబైల్ ఫోన్లు వాడడమేనని వివరించింది. ఈ మేరకు రష్యా రక్షణ మంత్రిత్వ శాఖ బుధవారం తెల్లవారు జామున ఓ విడియో ప్రకటన విడుదల చేసింది. ఉక్రెయిన్ బార్డర్‌కు దగ్గరగా ఉన్న రష్యా సైనిక శిబిరంపై ఉక్రెయిన్ క్షిపణులతో విరుచుకుపడింది. కొత్త సంవత్సరం తొలి రోజే ఈ దాడి జరిగింది. ఈ దాడిలో దాదాపు 100 మంది రష్యా సైనికులు చనిపోయారని ఉక్రెయిన్ చెప్పింది. అయితే చనిపోయిన సైనికులు 89 మంది అని రష్యా పేర్కొంది. బార్డర్‌కు దగ్గరగా ఉండడంతో మొబైల్ ఫోన్లు వాడొద్దని శిబిరంలోని సైనికులకు ఆదేశాలు జారీచేసినట్లు రష్యన్ ఆర్మీ ఉన్నతాధికారులు చెప్పారు. ఈ ఆదేశాలను ఉల్లంఘించిన సైనికులు, కొత్త యేడాది సందర్భంగా కుటుంబసభ్యులు, బంధువులతో ఫోన్లో మాట్లాడారని వివరించారు. ఈ మొబైల్ ఫోన్ల సిగ్నళ్లను ట్రాక్ చేసి, సైనికులు ఉన్న ప్రాంతాన్ని గుర్తించిన ఉక్రెయిన్, క్షిపణుల వర్షం కురిపించిందని తెలిపారు. కచ్చితత్వంతో జరిగిన ఈ దాడిలో రష్యా పెద్ద మొత్తంలో సైనికులను కోల్పోయినట్లు వివరించారు. ఈ దాడిలో చనిపోయిన వాళ్లలో ఎక్కువ మంది సైనికులు ఇటీవలే యుద్ధంలో చేరారని రష్యా లెఫ్టినెంట్ జనరల్ సెర్గీ సెవ్ర్యుకోవ్ వివరించారు. భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూస్తామని ఆయన తెలిపారు. నిబంధనలు ఉల్లంఘించిన సైనికులపై చర్యలు తప్పవని ఆ విడియో సందేశంలో సెర్గీ స్పష్టం చేశారు.

# సిబిఐతో విచారణకు హైకోర్టు నో

## అనంతబాబు డ్రైవర్ హత్యకేసు

విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి: వైకాంగ్రెస్ పార్టీకి చెందిన శాసనమండలి సభ్యుడు అనంతబాబు డ్రైవర్ హత్య కేసును సీబీఐకి అప్పగించేందుకు హైకోర్టు నిరాకరించింది.సీసీ ఫుటేజ్‌కు చెందిన ఎఫ్‌ఎస్‌ఎల్ నివేదికను 15 రోజుల్లో తీసుకోవాలని,కేసు పరిధిలో చేర్చాలని ఆదేశించింది.ఈ నివేదికను హైకోర్టుకు అందించాలని ధర్మాసనం అందించాలని స్పష్టం చేసింది.ఇక ఈ నివేదికను పరిశీలించి హత్యలో వ్యక్తుల పాత్ర నిర్ధారించాలని ఆదేశాలు జారీ చేసింది.దర్యాప్తులో గుర్తించిన అంశాలతో అభియోగపత్రం వేయాలని హైకోర్టు సూచించింది.మూడు నెలల్లోగా ఈ కేసుకు సంబంధించి తుది చార్జిషీట్ దాఖలు చేయాలని ఆదేశించింది.ఈ కేసులో నిందితుడిగా ఉన్న అధికార పార్టీ ఎంఎల్సీ అనంతబాబు తన డ్రైవరును హత్య చేసి,ఆ శవాన్ని స్వయంగా హతుని ఇంటి వద్ద వదిలేసారు.ఈ ఘటనను తొలుత ప్రమాదంగా చూపించే ప్రయత్నం చేసినా,అనంతబాబే అతన్ని హత్య చేసినట్లు విచారణలో తేలింది.హతుని కుటుంబసభ్యులు అనంతబాబుతో పాటు పలువురి ప్రమేయం ఈ కేసులో ఉన్నట్లు అభియోగిస్తున్నారు.ఈ కేసులో నిందితునిగా ఉన్న అనంతబాబు సుదీర్ఘకాలం బెయిల్ లభించలేదు.ప్రస్తుతం ఆంక్షలతో ఆయన బెయిల్‌పై బయట ఉన్నారు.ఈ కేసును సీబీఐతో విచారించాలన్న పిటిషన్‌ను హైకోర్టు తిరస్కరించింది.

# ఎపికి ప్రత్యేక హోదా ఇవ్వగలిగేది కాంగ్రెస్ మాత్రమే

## మాజీ ఎంపి చింతామోహన్

**విజయవాడ,జనవరి4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రానికి ప్రత్యేక హోదా ఇవ్వగలిగేది కాంగ్రెస్ మాత్రమేనని ఆ పార్టీకి చెందిన తిరుపతి మాజీ ఎంపీ చింతామోహన్ వ్యాఖ్యానించారు.రాష్ట్రంలో వైకాంగ్రెస్‌పార్టీ తిరిగి ఎన్నికల్లో గెలిచే అవకాశాల తక్కువగా ఉన్నాయని జోస్యం చెప్పారు. విజయవాడ ప్రెస్‌క్లబ్బులో బుధవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో చింతా మోహన్ బుధవారం మీడియా సమావేశంలో మాట్లాడుతూ 2024లో దేశంలోను,రాష్ట్రంలోను కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందన్నారు. వైకాంగ్రెస్ పార్టీ నేతలు గడప,గడపకు తిరిగామని, తాము మళ్ళీ అధికారంలోకి వస్తున్నామని గొప్పలు పోతున్నా రన్నారు. తాను గుడిసె. గుడిసె తిరిగానని ప్రజులు అధికార పార్టీని తిడుతున్నారన్నారు.ఫ్యాన్ తమలను మోసం చేసిందనే అక్కసుతో ఉనా ్నరన్నారు.ఆ పార్టీ పతనం ఖాయమన్నారు.2024 ఎన్నికల్లో ఎవరూ ఊహించని పరిణామాలు ఉంటాయన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తోం దన్నారు. చంద్రబాబు ఎప్పటికి ప్రతిపక్షం లోనే ఉంటారన్నారు. కాపులంతా కా ంగ్రెస్ పార్టీలో రావాలన్నారు.మిమ్మలను సీఎంను చేస్తా మన్నారు.వైకాంగ్రెస్‌పార్టీ విధానాల వలన ప్రతి పేదవాడు అప్పుల పాలయ్యారన్నారు.ఫ్యాన్ మమ్మ ల్ని మోసం చేసిందనే ఆక్రోశం ప్రజల్లో ఉందన్నారు.దేశంలో బిజెపి పతనం ప్రారంభమైందన్నారు. గుంటూరు ఘటనకు అధికార పార్టీ సిగు ్గపడాలన్నారు. ఉచితంగా ఇస్తామంటే రాని పేదవారు ఉండరన్నారు.3500 మందికి ఏర్పాటు చేస్తే వేలమంది తరలి వచ్చారన్నారు.

# ‘టైటానిక్’ నటి ప్రశంసలు...



మెగా పవర్‌స్టార్ రామ్‌చరణ్, యంగ్ టైగర్‌ఎన్టీఆర్ హీరోలుగా నటించిన చిత్రం ఆర్ఆర్ఆర్.గత ఏడాది మార్చి 24న భారీస్థాయిలో ప్రపంచ వ్యాప్తంగా విడుదలై అనూహ్య స్పందన అందుకోవటంతోపాటు బాక్సాఫీసు రికార్డులను బద్దలుకొట్టి కొత్త రికార్డులు సృష్టించింది. ఈ మూవీ పెద్ద సక్సెస్ అందుకోవటంతో హాలీవుడ్ సహా అనేక దేశాల ప్రేక్షకులు, సినీ ప్రముఖులు ప్రశంసలు కూడ అందుకుంది. అంతేకాకుండా ఆస్కార్ వంటి పలు ప్రతిష్టాత్మక ఇంటర్నేషనల్ అవార్డులకు సైతం నామినేట్ అవుతూ దూసుకెళ్తోంది.. కాగా ప్రముఖ హాలీవుడ్ నటి , ఫ్రాన్సెస్ ఫిషర్ తన ట్విట్టర్ వేదికగా ఈచిత్రంపై ప్రశంసల జల్లుకురిపించారు.. కొన్నేళ్ల తర్వాత రిలీజ్ అయి ప్రపంచ వ్యాప్తంగా అతిపెద్ద విజయం అందుకున్న ‘టైటానిక్’ మూవీలో హీరోయిన్ కేట్ విన్స్లెంట్‌కు తల్లిపాత్రలో ఫ్రాన్సెస్ ఫిషర్ నటించారు. తనకు ఆర్ఆర్ఆర్ మూవీలో రామ్‌చరణ్ నటన డ్యాన్స్ ముఖ్యంగా కీలక సీన్స్‌లో ఆయన పెర్ఫామెన్స్ బాగా నచ్చిందని పోస్ట్‌చేశారు. ప్రస్తుతం ఆమె పెట్టిన ట్విట్టర్ పోస్ట్ ట్రెండింగ్ మారి వైరల్ అవుతోంది.

# ‘ధూమ్ ధామ్’ ఫ్యాన్స్‌మీట్



టాలీవుడ్ నాచురల్‌స్టార్ నాని నటిస్తున్న తాజా చిత్రం ‘దసరా’.. ఈచిత్రంలో కీర్తి సురేష్ హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈ చిత్రాన్ని శ్రీకాంత్ ఓదెల తెరకెక్కిస్తున్నారు.. శ్రీలక్ష్మీ వెంకటేశ్వర సినిమాస్ బ్యానర్‌పై సుధాకర్ చెరుకూరి నిర్మిస్తున్నారు.. ఇప్పటికే ఈచిత్రం నుంచి రిలీజ్ అయినఫస్ట్‌లుక్‌తోపాటు ధూమ్ ధామ్ దోస్తాన్.. సాంగ్ యూట్యూబ్‌లో



మంచి స్పందన రాబట్టుకుంది.. శరవేగంగా షూటింగ్ జరుపుకుంటోంది. కాగా ఈమూవీని సమ్మర్ కానుకగా ఈ ఏడాది మార్చి 30న భారీ ఎత్తున రిలీజ్ చేయనున్నారు.. కాగా బుధవారం నాని తన ఫ్యాన్స్‌తో ‘ధూమ్ ధామ్ ఫ్యాన్స్ మీట్’ నిర్వహించారు. తనని కలవటానికి వచ్చిన ప్రతి ఒక్క అభిమానితో ఎంతో ఓపికగా ఫొటోలు దిగారు.. మరికొందరితో కాసేపు ముచ్చటించారు. దీంతో ఆయన అభిమానులుఎంతో ఆనందం వ్యక్తంచేశారు. దీనికి సంబంధించిన ఫొటోలు సోషల్‌మీడియాలో వైరల్ అవుతున్నాయి.

# పవర్‌ఫుల్ యాక్షన్ మూవీగా ‘వరిసు’



ఇళయదళపతి విజయ్ నటించిన తాజా చిత్రం ‘వరిసు’.. ఈచిత్రానికి వంశీపైడిపల్లి దర్శకత్వం వహిస్తున్నారు. ఈమూవీలో రష్మిక మందన్నా హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ బ్యానర్‌పై దిల్‌రాజు ఈచిత్రాన్ని భారీవ్యయంతో నిర్మిస్తున్నారు. తొలి నుంచి విజయ్ అభిమానులతోపాటు ప్రేక్షకుల్లో మంచి అంచనాలు న్నాయి.. తాజాగా రిలీజ్ చేసిన ఫస్ట్‌లుక్ పోస్టర్లు , సాంగ్స్ అన్నింటికీ మంచి స్పందన వస్తోంది.. ఇప్పటి వరకు మూవీపై ఉన్న అంచనాలను మరింతగా పెంచేశాయి.. కాగా బుధవారం ఈచిత్రం ట్రైలర్‌ను మేకర్స్ విడుదల చేశారు. ట్రైలర్‌లో విజయ్ పవర్‌ఫుల్ డైలాగులు, స్టైల్, యాక్టింగ్ ఎంతో బాగు న్నాయి. యాక్షన్ సీన్స్‌తో పాటు థమన్ సంగీతం, బ్యాగ్రౌండ్ స్కోర్ అదరిపోయేలా ఉన్నాయి. కార్తీక్ విజువల్స్ ఆకట్టుకున్నాయి.. యూట్యూబ్‌లో ఈ ట్రైలర్ భారీ వ్యూస్ తో దూసుకుపోతోంది.. ఈ మూవీ తెలుగు డబ్బింగ్ వెర్షన్ ‘వారసుడు’ ట్రైలర్‌ను బుధవారం రాత్రి విడుదల చేశారు. తెలుగు, తమిళ భాషల్లో సంక్రాంతి కానుకగా ఈనెల 12న ప్రేక్షకుల వద్దకు ఈచిత్రం రాబోతోంది.




న్యూ ఫొటో లుక్ జాన్వీకపూర్

# కింగ్ నాగార్జునచే ‘పాప్ కార్న్’ ట్రైలర్ రిలీజ్

ముఖ పరిచయం లేని అబ్బాయ, అమ్మాయి ఓ షాపింగ్ మాల్‌లోకి ఎంటర్ అవుతారు. అక్కడ షాపింగ్ పూర్తిచేసుకుంటారు. లిఫ్ట్ ఎక్కుతారు. ఎక్కగానే ఆ అమ్మాయి తాను లిఫ్ట్ నుంచి బయటకు వెళ్లిపోవాలనుకుంటుంది.. ఆ అబ్బాయి తనని లాగి పెట్టి ఒకటి కొడతాడు.. అడిగితే ఫ్రాంక్ చేశానంటాడు.. అలాంటి ఈజీ గోయింగ్ మైండ్ సెట్ ఉన్న అబ్బాయి తనొక మ్యూజీషియన్.. ఇక అమ్మాయి విషయానికొస్తే.. తనొక ఎద్ద అందగత్తెననే కాన్ఫిడెనన్స్‌తో ఉంటుంది. ఇలాంటి భిన్నమైన మనస్తత్వాలున్న వీరిద్దరు అనుకోకుండా షాపింగ్ మాల్‌లోని లిఫ్ట్‌లో ఇరుక్కుంటారు. ఆతర్వాత ఏం జరిగిందనేది తెలియాలంటే పాప్‌కార్న్ సినిమా చూడాల్సిందేనని మేకర్స్ అంటున్నారు.. అవికా గోర్, సాయి రోన్ జంటగా నటిస్తున్న చిత్రం పాప్ కార్న్... ఎంఎస్ చలపతి రాజుసమర్పణలో ఆచార్య క్రియేషన్స్, అవికా స్క్రీన్ క్రియేషన్స్ బ్యానర్లపై బోగేంద్ర గుప్తా ఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. మురళీ గంధం దర్శకత్వం వహిస్తున్నారు. బుధవారం ఈ మూవీ ట్రైలర్నుఉ కింగ్ నాగార్జున విడుదల చేశారు. సినిమా పెద్ద హిట్ కావాలని యూనిట్‌కు అభినందనలు తెలిపారు. రొటీన్‌కు భిన్నంగా దర్శకుడు మురళి గంధం పాప్‌కార్న్ మూవీని తెరకెక్కించినట్టు ట్రైలర్‌ను చూస్తుంటే తెలుస్తోంది. ఈ చిత్రం త్వరలోనే ప్రేక్షకుల ముందుకు రానుందని దర్శక, నిర్మాతలు తెలిపారు.




**ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ పతాకంపై నిర్మాతలు నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ‘నటసింహ’ నందమూరి బాలకృష్ణ -గోపీచంద్ మలినేని కాంబినేషన్‌లో ‘వీరసింహారెడ్డి’, మెగాస్టార్ చిరంజీవి-బాబి కొల్లి కాంబినేషన్‌లో ‘వాల్తేరు వీరయ్య’ చిత్రాలు సంక్రాంతి కానుకగా ప్రపంచ వ్యాప్తంగా విడుదల కానున్నాయి.. వీరసింహారెడ్డి ఈనెల 12న విడుదల కానుండగా, ఈనెల 13న ‘వాల్తేరు వీరయ్య’ ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఈరెండు చిత్రాల్లోని పాటలు ఇప్పటికే అనూహ్య స్పందన రాబట్టుకున్నాయి.. ఈ పాటలకు ప్రముఖ రచయిత రామజోగయ్యశాస్త్రి సాహిత్యం అందించారు. ఈసందర్భంగా రామజోగయ్యశాస్త్రితో ఇంటర్వ్యూ విశేషాలు మీకోసం..**

# ప్రతి పాటకు సవాల్ ఉంటుంది...



**‘నీకేమో అందమెక్కువ.. నాకేమో తొందరెక్కువ’.. పాట గురించి చెప్పండి?**
ఈ లిరిక్స్‌లో సౌండింగ్ సరదాగా అన్పించింది.. దేవిశ్రీ ప్రసాద్‌తో చెప్పాను.. దాని చుట్టూ ఒక కాన్సెప్ట్ అనుకుని ఒక ట్యూన్ ఇచ్చారు. పాట చాలా అద్భుతంగా వచ్చింది.

**ఈ రెండు సినిమాల్లో యాక్టర్‌గా ఎక్కడైనా మెరిశారా?**
‘వీరసింహారెడ్డి’ మా భావ మనోభావాలు పాటలో ఓ చోట కన్పిస్తా.

**సంక్రాంతి సినిమాలన్నిటికీ లిరిక్స్ రాశారు కదా.. ఈ సంక్రాంతి మీదే అన్పిస్తోంది?**
అనుకుంటే జరగదు. అలా కుదిరిందంతే.

**చాలా పాటలు రాస్తూనే ఉంటారు కదా.. ఎక్కడైనా రైటర్స్ బ్లాక్ ఉంటుందా?**
అలా ఏమీ ఉండదు.. ఇన్నాళ్ల అనుభవంతో టెక్నిక్, అలవాటు ప్రకారం కంటెంట్ ఇవ్వటం జరిగిపోతుంది.. అయితే గొప్ప పాట రావాలి.. నెక్ట్స్ లెవల్ కంటెంట్ కావాలంటే మాత్రం కొంత సమయం పడుతుంది.

**‘వీరసింహారెడ్డి’,‘వాల్తేరు వీరయ్య’లో అలా నెక్స్ట్‌లెవల్ కంటెంట్ అనుకునే పాటలు ఏంటి?**
వీరసింహారెడ్డి వాల్తేరు వీరయ్య చిత్రాల్లో అన్ని పాటలు నెక్ట్స్ లెవల్‌లో ఉంటాయి.. ఏ పాటకు ఆ పాటే ప్రత్యేకంగా ఉంటుంది.. పెద్ద సినిమాలకు వచ్చేసరికి కావాల్సిన సమయం ఇస్తారు. పైగా అఖండ సినిమాకు రాయలేదు.. ఆ పట్టుదల ఉంటుంది.. క్రాక్ తర్వాత గోపీచంద్‌తో మళ్లీ కలిసి పనిచేస్తున్నాను.. వీరసింహారెడ్డి సింగిల్ కార్డ్ రాశాను.. మొదటి నుంచి కథ చెప్పారు. కథ చెప్పిన తర్వాత బలంగా రాసే అవకాశం ఉంటుంది. తమన్‌తో కలిసి అన్ని పాటలు అద్భుతంగా చేశాం.. విడుదలైన మూడు పాలు సూపర్‌హిట్ అయ్యాయి.. నాలుగోపాట కూడ అంతకు మించి ఉంటుంది.

**సింగిల్ కార్డ్ రాస్తున్నపుడు మీపై ఒత్తిడి ఉంటుందా?**
సింగిల్ కార్డ్ అయినా, ఒక్క పాట అయినా, దర్శ:కుడి కల కోసమే గేయరచయిత పనిచేస్తాడు.. దర్శకుడు విజన్‌కితగ్గట్టు అడుగులు వేయటంలోనే గేయ రచయిత గొప్పదనం ఉంటుంది.. అయితే సింగిల్ కార్డ్ రాయటంలో ఒక సౌలభ్యం ఉంటుంది.. పాటలన్నీ ఒకరే రాస్తారు కాబట్టి ఏ పాటలోఎలాంటి మాట వాడాం.. ఏభావం చెప్పాం.. ఫ్లో సరిగా ఉందోలేదో చెక్ చేసుకునే అవకాశం ఉంటుంది. ఆరు పాటలు ఆరుగురు రాస్తే మాత్రం ఈ కోఆర్డినేషన్ పని దర్శకుడు చూసుకోవాల్సి వస్తుంది.

**పెద్ద హీరోల సినిమాలకు రాస్తున్నపుడు అభిమానుల అంచనాలు అందుకోవటం సవాల్‌గా ఉంటుందా?**
ప్రతి పాటకు సవాల్ ఉంటుందండీ.. ఉదాహరణకు ఒక ప్రేమ పాటే రాస్తున్నాం అనుకోండి.. మనమే ఇప్పటికి బోలెడు ప్రేమ పాటలు రాసుంటాం.. ఈ పాటలో ఏం కొత్తగా చెప్పాలనే ఒత్తిడి కచ్చితంగా ఉంటుంది. బాలయ్యగారికి ఇదివరకే కొన్ని పాటలు రాశాం.. ఈ సారి ఏం కొత్తగా చెప్పాలనే ఒత్తిడి, సవాల్ ఉంటుంది..

**మా బావ మనోభావాలు.. ఐడియా ఎవరిది?**
మా బావ మనోభావాలు ఐడియా నాదే.. ఒకసారి తమన్‌తో చెబితే దాచిపెట్టమని చెప్పాడు.. తర్వాత దర్శకుడు గోపీచంద్‌కు చెప్పటం పాట చేయటం జరిగింది. మనోభావాలు అందరూ సమకాలీనంగా వాడే మాటే.

**మాస్ మొగుడు..పాట గురించి?** మాస్ మొగుడు పాట మంచి ఊపుతో ఉంటుంది. క్లైమాక్స్‌కి తగ్గట్టుగా ఉంటుంది.

**వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య ఈరెండు చిత్రాలు ఎలా ఉండబోతున్నాయి?**
వీరసింహారెడ్డి, వాల్తేరు వీరయ్య రెండు సినిమాలు ప్రేక్షకులకు విజువల్ ఫీస్ట్‌తో పాటు మంచి మ్యూజికల్ ట్రీట్ ఇస్తాయి. ఈ రెండు చిత్రాలు బూమ్ బద్దలు రికార్డులు సృష్టిస్తాయి.



‘వీరసింహారెడ్డి’, ‘వాల్తేరు వీరయ్య’ బూమ్ బద్దలు రికార్డులు సృష్టిస్తాయి..

**బాలకృష్ణ, చిరంజీవి చిత్రాలకు పాటలు రాస్తుననపుడు ప్రత్యేకంగా ఎలాంటి శ్రద్ధ తీసుకుంటారు? వాళ్ల నుంచి మీరు అందుకున్న కాంప్లిమెంట్స్?**
బాలకృష్ణ, చిరంజీవి గార్ల ఇమేజ్ పాట రాయటానికి ఒక ఊతమిస్తుంది.. కొన్ని మాటలు వాళ్ల ఇమేజ్‌కే రాయగలం.. చిరంజీవిగారికి రాసిన పాట విని చాలా బావుందని అన్నారు. అలాగే మనోభావాలు పాట షూటింగ్ జరిగినపుడు సెట్‌కి వెళ్లాను. బాలకృష్ణగారు కూడ బావుందని అభినందించారు. మనోభావాలు పాట విజువల్‌గా కూడ చాలా కిక్ ఇచ్చింది.

**ట్యూన్‌కి లిరిక్స్ రాస్తారా? లిరిక్స్‌కి ట్యూన్ చేస్తారా?**
సంగీత దర్శకుడికి, లిరిక్ రైటర్‌కి కేంద్ర బిందువు దర్శకుడు.. ఆయన కథ, సందర్భం, విజన్‌కి తగ్గట్టు పనిచేయాల్సి ఉంటుంది.. ఎక్కువ సమయాల్లో ట్యూన్‌కే లిరిక్స్ రాస్తాను.

**యువ గేయరచయితలకు మీరిచ్చే సలహా?**
మనలో ఆసక్తి, పాటకు రాసే లక్షణం ఉందో లేదో చూసుకోవాలి.. కొందరు చాలా మంచి కవిత్వం రాసే ప్రతిభ కలిగి ఉంటారు. కానీ ఇక్కడ ట్యూన్‌కి రాయటం ప్రధానం.. అలాగే కొన్ని సార్లు ట్యూన్ లేకుండా కూడ రాయాలి.. ఎంతగొప్పగా రాసినా సింపుల్‌గా రాయటం ఇక్కడ ప్రధానం.. బాగా చదవాలి.. అన్నికంటే ముఖ్యంగా ఓర్పు, పట్టుదల, సహనం ఉండాలి

# నేటి కాలంలో సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవాలి

## ‘ఏ జర్నీ టు కాశీ’ రిలీజ్ డేట్

వారణాసి క్రియేషన్స్ పతాకంపై చైతన్య రావు, అలెగ్జాండర్ సాల్ని కోవ్, ప్రియా పాల్వాయి, కేటలిన్ గౌడ ముఖ్య తారాగణంగా ముని కృష్ణ దర్శ కత్వంలో కెపి లోకనాథ్, దొండ్ల బాలాజీ, శ్రీధర్ వారణాసి సంయుక్తంగా నిర్మించిన చిత్రం ఏజర్నీ టు కాశీ... ఈచిత్రం జనవరి 6న విడుదల అవుతున్న సందర్భంగా చిత్ర యూనిట్ ప్రీరిలీజ్ ఈవెంట్‌ను నిర్వహించింది.. ప్రముఖ దర్శకుడు శేఖర్ సూరి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు,. టైటిల్ చాలా బాగుంద`న్నారు.. కాశీతో నాకు మంచి అనుబంధం ఉందన్నారు. 2014 లో షూటింగ్ కోసం నేను కాశీలో 60 రోజులు ఉన్నానని, ట్రైలర్ చూశానని అన్నారు. బాగా బాగుందన్నారు. దర్శకుడి ఉద్దేశ్యం అద్భుతంగా ఉంద న్నారు.. నేటి కాలంలో మన సనాతన ధర్మాన్ని మనం కాపాడుకోవా లన్నారు. ఇలాంటి మంచి కథ తీసిన దర్శకుడు, నిర్మాతలకు నా కృతజ్ఞతలు అని తెలిపారు. ప్రేక్షకులు ఇలాంటి సినిమాలు చూడాలన్నారు. జనవరి 6న విడుదల అవుతుందన్నారు. అందరూ తప్పకుండా చూడాలన్నారు. దర్శ కుడు ముని కృష్ణ మాట్లాడుతూ, ఈచిత్రం కాశీ యాత్రకు సంబంధించిన కథ అన్నారు. కాశీ బ్యాక్‌డ్రాప్‌లో ఒక కుటుంబ కథ అన్నారు. మేం ఈచిత్రాన్ని చాలా ఎంటర్‌టైన్‌మెంట్‌గా



తీర్చిదిద్దామన్నారు. ఎమోషనల్ ఫ్యామిలీ డ్రామా కథగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో దొరడ్ల బాలాజీ, సింగర్ గోమతి అయ్యర్. సంగీత దర్శకుడు ఫణికళ్యాణ్, హీరోయిన్ కేటలిన్ గౌడ తదితరులు మాట్లాడారు.

# ప్రేక్షకులకు ధన్యవాదాలు: ‘జగమే మాయ’ యూనిట్

ధన్య బాలకృష్ణ, చైతన్యరావు, తేజ ఐనంపూడి ప్రధాన పాత్రల్లో రూపొందిన చిత్రం ‘జగమే మాయ’.. సునీల్ పుప్పాల దర్శకత్వం వహించారు. ఈచిత్రాన్ని జ్యాపి స్టూడియోస్ బ్యానర్‌పై ఉదయ్ కోలా, శేఖర్ అన్నె నిర్మించారు. ఇటీవల విడుదలైన ఈచిత్రం ఘన విజయం సాధించింది.. తెలుగు, తమిళ, హిందీ, అన్ని




భాషల్లో ప్రేక్షకులను అలరించింది ఈ నేపథ్యంలో యూనిట్ మీడియాతో మాట్లాడింది.. ఉదయ్ కోలా మాట్లాడుతూ, తెలుగుతో పాటు హిందీ, మలయాళ, కన్నడ, తమిళ భాషల్లో విడుదల చేశామన్నారు. అన్ని భాషల్లో టాప్ ట్రెండింగ్‌లోఉందన్నారు. హాట్‌స్టార్ టీంకు కృతజ్ఞతలు అని తెలిపారు. సునీల్ అద్భుత స్క్రిప్టుతో వచ్చాడని, చాలా హార్డ్‌వర్క్‌చేశాడన్నారు. ధన్య బాలకృష్ణ, చైతన్యరావు, తేజ అందరూ వండర్‌ఫుల్‌గా నటించారన్నారు. వంశీ శేఖర్‌గారు, హాస్‌టాగ్ మీడియా ఎంతో సపోర్ట్‌చేసిందన్నారు. అందరికీ ధన్యవాదాలు అన్నారు. సునీల్ పుప్పాల మాట్లాడుతూ నిర్మాతగారు నాపై నమ్మకంతో ఉన్నారని, ప్రేక్షకుల నుంచి వస్తున్న ఆదరణ గొప్ప ఆనందాన్ని ఇస్తోందన్నారు. కార్యక్రమంలో చైతన్యరావు, తేజ ఐనంపూడి తదితరులు మాట్లాడారు.

# కొత్త వెబ్ సిరీస్ టైటిల్

అందాల భామ రెజీనా కసాంద్రా ఇటీవల ‘శాకిని డాకిని’ చిత్రంలో నటించిన సంగతి తెలిసిందే.. ఈ సినిమాలో ఆమె ట్రైనీ పోలీసు పాత్రలో మెప్పించారు.. ఇపుడు ఆమె ‘జాన్‌బాజ్ హిందుస్తాన్ కే’ అనే



వెబ్‌సిరీస్‌లో పవర్‌ఫుల్ ఐపిఎస్ అధి కారిణిగా కన్పిం చనున్నారు. ప్రముఖ ఓటిటి ఫ్లాట్‌ఫామ్ జీ5 ఈ ఎడ్జ్ ఆఫ్ ది సీట్ థ్రిల్లర్‌ను ప్రకటించింది.. ఈ వెబ్‌సిరీస్‌లో రెజీనా కసాంద్ర హీరోయిన్‌గా నటిస్తోంది.. ఈసిరీస్ సంబంధించిన ప్రకటన వీడియో ఆన్‌లైన్‌లో విడుద లైంది.. శ్రీజిత్ ముఖర్జీ దీనికి దర్శకత్వం వహిస్తు న్నారు. ఇందులో బరున్ సోబ్తి, మితా వశిష్ట్ , సుమిత్ వ్యాస్ కీలకపాత్రల్లో నటిస్తున్నారు. హిందీ, తెలుగు, తమిళ భాషల్లో ఈసిరీస్ అందుబా టులోకి రానుంది. ప్రీమియర్ తేదీని త్వరలో ప్రకటిస్తామని వెల్లడించారు.



# కష్టపడే మనసత్తత్వం ఉంటే చాలు..

**శాస్త్రా సాంకేతిక రంగాలు మగవాళ్లకే అన్న అభిప్రాయం ఉంటుంది చాలామందిలో! అందుకే అమ్మాయిలు ఆ రంగంలోకి ప్రవేశించడానికి వెనకాడుతుంటారు. కానీ కష్టపడే మనసత్తత్వం ఉంటే చాలు.. దీనిలోనూ రాణించొచ్చు అంటున్నారు తేన్మొళి సెల్వి. ఇస్రో తాజాగా ఒకే రాకెట్ ద్వారా 9 ఉపగ్రహాలను వేర్వేరు కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. వీటిలో మన దేశానికి చెందిన ఓషన్ శాట్-3 ఒకటి. ఈ ఉపగ్రహ రూపకర్త గూర్చి తెలుసుకుందాం.**

ఏదైనా కొత్త సాంకేతికతను అభివృద్ధి చేసి, దాన్నుంచి సత్ఫలితాలు సాధించినప్పుడు ఆ ఆనందమే వేరు తమిళనాడులోని కరిసెరి అనే పల్లెటూరు మాది. అమ్మా మీణమ్మాల్ రైతు. నాన్నకల్లిప్పన్ బిఎస్ఎస్ఎల్‌లో లైన్‌మెన్. ఆయన ఉద్యోగరాత్యా శివకాశిలో స్థిరపడ్డాం. చిన్నతనం నుంచీ తరగతిలో నేను ఫస్ట్. నాన్నకి సాంకేతికత అన్నా, రాకెట్లు, శాటిలైట్లు అన్నా ఆసక్తి. పత్రికల్లో వాటి గురించి వార్తలొస్తే ఉత్సాహంగా చదివి వినిపించేవారు. ఆయన్ని చూసే నాకూ వీటిపై ఆసక్తి కలిగింది. అది పెరిగి పెద్దదై అంతరాక్షపరిశోధనల్లోకి వెళ్లాలనేంతగా ఇష్టం పెరిగింది. అందుకే ఇంజినీరింగ్‌లో మాస్టర్స్ చేశా. అప్పుడే ఇస్రో నోటిఫికేషన్ విడుదలైంది. వెంటనే దరఖాస్తు చేశా. మొదటి ప్రయత్నంలోనే ఎంపికయ్యా. బెంగళూరులోని యూఆర్ రావు శాటిలైట్ సెంటర్‌లో ఉద్యోగంలో చేరా. ఈ పాతికేళ్లలో ఎన్నో హోదాల్లో పనిచేశా. ఎన్నో ఉపగ్రహాలను డిజైన్ ఏశా, హై రెజల్యూషన్ కార్టోగ్రాఫిక్ ఎర్త్ అబ్జర్వేషన్ శాటిలైట్‌కు అసోసియేట్ ప్రాజెక్ట్ డైరెక్టర్‌గా పనిచేశా. కార్టో-2ఇ, కార్టో-2ఎఫ్, కార్టో-3 వంటి ఎన్నింటినో విజయవంతంగా పూర్తి చేశాం. ప్రస్తుతం ఓషన్‌శాట్-3, 3 ఎలకు డైరెక్టర్‌ని. కొత్త సాంకేతికతలను అభివృద్ధి చేసి, వాటిని ఎన్నో దశల్లో పరీక్షించాకే ప్రయోగానికి సిద్ధమవుతాం. ఉపగ్రహాలను కక్ష్యలోకి పంపాక, పరీక్ష తర్వాత ఫలితాల కోసం ఎదురుచూసే విద్యార్థిలా ఉంటుంది మా పరిస్థితి. అది విజయవంతమైనట్లు సమాచారం మానిటర్‌తెరపై కనిస్తే.. అదే మా జీవితాల్లో అత్యుత్తమ క్షణం. ఆ స్ఫూర్తితో మరిన్ని సవాళ్లకు సిద్ధమై పోతుంటాం. ఓషన్‌శాట్-3 తయారీకి రేయింబవళ్లు శ్రమించాం. అంతరిక్షంలోకి రాకెట్‌ను పంపిన 17 నిమిషాల తర్వాత నిర్ణీత కక్ష్యలోకి ఉపగ్రహం ప్రవేశించినట్లు సంకేతాలు అందాయి. ఆ క్షణంలో నా ఆనందానికి అవధుల్లేవు. అందరి నుంచీ ఎన్నో ప్రశంసలు! ఇస్రో అధిపతి నన్ను పిలిచి ఆ ఉపగ్రహ తయారీ గురించి మాట్లాడమన్నారు. 25 ఏళ్ల వృత్తి జీవితంలో ఇదో కొత్త అనుభవం. మావారు యుఎ నటరాజన్. ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీ లిమిటెడ్‌లో చేసేవారు 2001లో చనిపోయారు. ఆయన లేని బాధను దిగమింగుకుంటూ పనిలో నిమగ్నమయ్యా. పనినీ, కుటుంబ బాధ్యతల్ని సమన్వయం చేస్తూ వచ్చా. మాకో అమ్మాయి. స్వీడన్‌లో పిహెచ్‌డి చేస్తోంది. ఇల్లు, పని ఇవే నా వ్యాపకాలు. మొదట్నుంచీ ఇస్రోపై వల్లమాలిన అభిమానం. అందుకే ప్రతిరోజునీ ఆస్వాదిస్తా. బృందానికి ఎప్పుడూ అందుబాటులో ఉండటం, ముందుండి నడిపించడం, సమన్వయం చేయడంలో తెలియని ఆనందం, సంతృప్తి, పైగా ఇక్కడ ఆడా, మగా తేడా ఉండదు. వివక్షకు తావుండదు. ప్రతిభ ఉంటే చాలు.. కావాల్సినంత ప్రోత్సాహం ఉంటుంది. అమ్మాయిలు అన్ని రంగాల్లో పోటీపడుతున్నారు. కుటుంబాన్ని చూసుకుంటూనే ఉద్యోగాల్లోనూ రాణిస్తున్నారు. అయితే సాంకేతికత వైపు దృష్టిసారిస్తున్న వారి సంఖ్య ఇప్పటికీ తక్కువే రాణించలేమేమో అన్న భయమే ఇందుకు కారణం. నా సలహా ఒక్కటే శ్రమించే స్వభావం ఉంటే చాలు దీనిలోనూ రాణించగలరు. కష్టమనుకోకుండా, ధైర్యం చేసి ప్రయత్నించి చూడండి చాలు. ❐



# 21వ పాశురం

**ఏత్తకలంగళ్ ఎదిర్ పొంగి మీదళిప్ప**
**మాత్తాదే పాల్ శోరియుం పళ్లల్ పెరుం బశుక్కళ్**
**ఆత్తప్పడైత్తాన్ మగనే అఱివురాయ్**
**ఊత్తముడై యాయ్ పెరియాయ్, ఉలగినిల్**
**తోత్తమాయ్ నిన్ఱ శుడరే తుయిలెళాయ్**
**మాత్తారునక్కు వలితులైన్దున్ వాశఱ్కణ్**
**ఆత్తాతు వన్దున్న డిపణియు మాపోలే**
**పోత్తియాం వన్దోం పుగళ్న్దేలో రెమ్బావాయ్॥**

**ఇరవై ఒకటవ పాట**

**పిండకుండగనె పెనుకుండలందు**



## తిరుప్పావై

**కుంభవృష్టిగ పాలు కురిసి కురిసి**
**అవని అంతయు తడసి ఆకశంబున కెగసి**
**పాల సముద్రము ముంచి పలుదెసల పరుగుతీసి**
**అద్భుతంబుగ తోచు పాడి పశువులున్న**
**ఆనందగోపుని గారాలపుత్రలెమ్మ**
**ఆశ్రితుల రక్షకై అవతరించినవాడ**
**దేదీప్యమానమై వెలుగువాడ**
**నాల్గువేదాలు చదివి నిన్నరయలేరు**
**వేదవేదాంగులైన నిన్ ఎరుగలేరు**
**తామసాదులు వచ్చి నీ పాదములజొచ్చి**
**శరణు శరణంచు వేడిరి బిక్కచచ్చి**
**మేల్కొనుము మేల్కొనుము మేల్కొనగరాదా!**
**నీకు మంగళం మంగళం పాడవచ్చితిమి**
**ఇహాపరంబెరుగమని వేడవచ్చితిమి.**

**భావం:** నందగోపాలుని వద్ద మంచి స్వభావము గల పెద్ద ఆవులు ఎన్నో కలవు. అవి పుష్కలంగా పాలిస్తాయి. అటువంటి నందగోపాలుని కుమారుడా మేలుకో! "అప్రమేయా, తేజస్వరూపా, నీ శత్రువులు బలముడిగి నీ వాకిట నీ పాదములను స్తుతిస్తున్నారు. మేము కూడా నీకు మంగళం పాడుటకు వచ్చియున్నాము. మేలుకో!" అని వెలుపలి గోపికలు కృష్ణుణ్ణి కోరుతున్నారు. **ఫలం:** వేదార్థ జ్ఞానం. ❐







# చక్కని రామపరివారం నగలు

అందాల సీతమ్మ.. చూడచక్కని రామయ్య! వీరి వెంటే సోదరుడు లక్ష్మణుడు, తోడుగా.. రామబంటు హనుమ. ఇదీ రామయ్య పరివారం. వీరంతా మన ఇంటికి వస్తే? అదేనండీ నగల రూపంలో! రామ్ పరివార్ పేరుతో చూడచక్కని హారాలే కాదు.. అందమైన వడ్డాణాలు, వంకీలు, ఉంగరాలు, చెవిపోగులు, పాపిటబిళ్లలు కూడా వస్తున్నాయి. ఓసారి మీరూ చూసేయండి..









# పెసర పప్పు పొంగలి

**కావలసిన :** బియ్యం ఒక కప్పు, పెసరపప్పు-ఒక కప్పు, బెల్లం 2 కప్పులు, నీళ్లు:నాలుగున్నర కప్పులు, జీడిపప్పులు-10, కిస్‌మిస్-10, ఎండుకొబ్బరి ముక్కలు, అరకప్పు, ఏలకుల పొడి, అరకప్పు, నెయ్యి అర కప్పు. **తయారు చేయువిధానం :** - ముందుగా స్టౌ మీద పాన్ పెట్టి దానిలో నెయ్యి వేసి కరిగాక, ఎండుకొబ్బరి ముక్కలు వేసి కొంచెం ఎర్రగా వేగి, సువాసన వచ్చే వరకు వేయించాక, జీడిపప్పు, కిస్‌మిస్ కూడా వేసి వేయించిన పక్కన పెట్టుకోవాలి. ◗ అడుగు మందంగా ఉన్న గిన్నె తీసుకొని బియ్యం, పెసరపప్పు కలిపి కడిగి నాలుగున్నర కప్పుల నీరు పోసి స్టౌమీద పెట్టుకోవాలి. ◗ అన్న వండినట్లుగానే ఉడికించుకుంటూ (అన్నం మొత్తం పలుకు లేకుండా ఉడకాలి) ◗ అన్నం మొత్తం ఉడికిన తరువాత ఎసరు లేకపోతే కొంచెం నీరు పోసుకోవచ్చు) కొంచెం నీరు ఉన్నప్పుడే దానిలో బెల్లం తురుము వేసి కరిగే దాకా మధ్యమధ్యలో కలుపుతూ అడుగు అంకుండా చూసు కోవాలి.◗ బెల్లం మొత్తం కరిగిన



తరువాత, ముందుగా వేయించి పెట్టుకున్న కొబ్బరి ముక్కలు, జీడిపప్పు, కిస్‌మిస్‌లతో పాటుగా నెఇయ్య కూడా వేసి బాగా కలిపాలి. ◗ అంతే... ఎంతో రుచికరమైన తియ్యటి పెసర పప్పు పొంగలి సిద్ధమైనట్లే. నవరాత్రి సందర్భంగా కేరళ, తమిళ నాడు రాష్ట్రాలలో ఈ వంటకాన్ని ప్రత్య కంగా తయారు చేస్తారు. ❑

**అందంగా కనిపించేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తుంటాం. ఇందుకోసం బ్యూటీ పార్లర్లకీ వెళ్తుంటాం. దీనికి బదులుగా ఈ సారి ఈ వంటింటి పదార్థాలనూ ఉపయోగించి చూడండి. మార్పు మీకే కనిపిస్తుంది.**

# ఈ పదార్థాలతో నిగారింపు !

◗ నిమ్మరసంలో చిటికెడు పసుపు వేసి ముఖానికి రాస్తే సరి జిడ్డుతత్వం తగ్గి చర్మం నిగారింపుగా కనిపిస్తుంది. ◗ రెండు కప్పుల ఉసిరిపొడిలో కప్పు పెరుగు, అరచెక్క నిమ్మరసం కలిపి తలకు ప్యాక్ వేస్తే వెంట్రుకలు మృదువుగా మారతాయి. దాంతోపాటు చుండ్రు సమస్య తగ్గుతుంది. ◗ అరకప్పు నువ్వుల నూనెలో గుప్పెడు గులాబీ రేకలు, చెంచా మెంతులు వేసి మరిగించండి. ఈ మిశ్రమాన్ని ఒంటికి నలుగులూ రాసి రుర్దన చేస్తే చేరి ఇలా రోజు చేస్తుంటే చర్మ ఛాయ మెరుగుపడుతుంది. ◗ పావు కప్పు బాదం ముద్దకు కొద్ది వట్టివేళ్లపొడి, చెంచా కస్తూరి పసుపు రెండు చెంచాల ఆముదం కలిపి పేస్ట్‌లా చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని మెడ, చేతులు, ముఖానికి రాసి చేతుల్ని నీళ్లతో తడుపుతూ మృదువుగా మర్దన చేయాలి. ఇలా చూస్తే మృతకణాలు తొలగి చర్మం నునుపుగా మారుతుంది. ◗ కోడిగుడ్డు తెల్లసొనలో కాస్త ఆలివ్ నూనె, చెంచా నిమ్మరసం వేసి బాగా గిలకొట్టాలి. దాన్ని జుట్టు కుదుళ్ల నుంచి చివర్ల వరకూ పట్టించి అరగొంటయ్యాక కడిగేస్తే చాలు. పోషణ అందుతుంది. వెంట్రుకలు రాలే సమస్య తగ్గుతుంది. ◗ బయట ఎక్కువగా తిరిగే వారు ఇంటికి వచ్చాక బొప్పాయి గుజ్జుల్లో కొన్ని పాలు కలిపి ముఖానికిప్యాక్ వేసుకుంటే. చర్మానికి ఉపశమనం కలుగుతుంది. ముడతలురావు. ❑

## చెలి చిట్కా

నిమ్మపండ్లు ఎక్కువ రోజులు నిల్వ ఉండాలంటే అవి ఉంచిన కవర్లో తొడిమ తీసిన పచ్చిమిర్చి ఒకటి వేసి ఫ్రిడ్జ్‌లో పెట్టండి. ❑

# చికిత్సతో మార్చవచ్చు



డాక్టర్ ఎన్.బి.సుధాకర్‌రెడ్డి,
సైకాలజిస్టు

**ప్రశ్న:** మా అక్క లేని పోని భయాలను ఊహించుకుని బాధపడు తున్నది. నిద్ర, ఆహారం, సుఖం, సంతోషాలకు దూరం అవుతున్నది. ఆమె చెప్పే మాటలు నమ్మదగినవి కావని చెపితే మాపై మండిపడుతున్నది. తన ఇంటివెనుక కాపురం ఉన్నవారు కెమెరాలు అమర్చి రహస్యంగా తన వ్యవహారాలను గమనిస్తున్నారని చెపుతున్నది. వారు తనను గురించి మాట్లాడుకునే మాటలు వినిపిస్తున్నాయని, బయటికి వెళ్లి చూసేటప్పటికి తప్పించుకుంటున్నారని చెపుతున్నది. తన బంగారు గాజులు కూడా వారే దొంగతనం చేశారని నిందిస్తున్నది. మా బావ, పిల్లలకు కూడా వారు ద్రోహం తలపెట్టారని అంటున్నది. ఒకటి రెండుసార్లు వారింటికి వెళ్లి గొడవ కూడా చేసింది. వారు మంచి వ్యక్తులు కావడంతో మా అక్క ఏదో మానసిక సమస్యతో బాధపడుతున్నదని గ్రహించి సర్దుకున్నారు. అయితే మా బావను పిలిచి వివరించి, డాక్టరుకు చూపమని సలహా ఇచ్చారు. అయితే మా బావగారి తల్లిదండ్రులు డాక్టరుకు చూపడంకంటే మంత్రాలు వేయించడం మంచిదని, ఆ ప్రయత్నాలలో ఉన్నారు. గత ఆరు నెలలుగా పలువురు మంత్రగాళ్ల వద్దకు తిరిగి తాయెత్తులు కూడా కట్టించారు. అయినా ఆమెలో ఎలాంటి మార్పు రావడం లేదు. నేను చదువుకున్నదానిని కాబట్టి మా అక్క మానసిక సమస్యతో బాధపడుతున్నదని భావిస్తున్నాను. మీకు అర్థం కావడం కోసం వివరాలు తెలియజేస్తున్నాను. ఆమె వయస్సు 39 సంవత్సరాలు. పదవ తరగతి వరకు చదువుకున్నది. మా బావ ఇంటర్ వరకు చదువుకుని ఉన్న కొద్ది పొలం సాగు చేసుకుంటున్నారు. వారికి ఇద్దరు ఆడపిల్లలు ఉన్నారు. మా బావ పొలంలో బోరుబావులు తవ్వించడానికి, పాడిఆవులు కొనడం కోసం కొంత ఎక్కువగానే అప్పులు చేశారు. దురదృష్టం వెంటాడటంతో అప్పులు తీర్చడం కష్టమైంది. దాంతో మా అక్కను బలవంతంగా ఒప్పించి ఆమె చేతిగాజులు బంగారు గొలుసు అమ్మేశారు. దీనికితోడు ఏడాది క్రితం మా బావకు కరోనా సోకి కొంత ఇబ్బంది పడ్డారు. ఈ సమస్యల వల్ల మా అక్క బాగా దిగులు పడింది. తీవ్రమైన ఒత్తిడికి గురై కుంగిపోయింది. తమకే ఈ సమస్యలు ఎందుకు వచ్చాయి, తాము ఎవరికి ద్రోహం చేసాం, ఏం పాపం చేసాం? అంటూ బాధపడేది, రాను రాను ఆమె ప్రవర్తన మారిపోయింది. తనను ఎవరో రహస్యంగా గమనిస్తున్నారు, హాని తలపెట్టారు, వారి మాటలు వినిపిస్తున్నాయి.. లాంటి ఆరోపణలు చేస్తున్నది. "మాకెవరికీ కనిపించని కెమెరాలు నీకు ఎలా కనిపిస్తున్నాయి, మాటలు ఎలా వినిపిస్తున్నాయని" ప్రశ్నిస్తే "వారు జాగ్రత్త పడుతున్నారని" చెపుతున్నది. తనకు కనిపిస్తున్నాయి, మాటలు ఎలా వినిపిస్తున్నాయని ప్రశ్నిస్తే వారు జాగ్రత్త పడుతున్నారని చెపుతున్నది. తనకు కనిపిస్తున్నాయి, వినిపిస్తున్నాయంటే ఎందుకు నమ్మడం లేదని ఎదురు ప్రశ్నిస్తోంది. ఈ పరిస్థితులలో ఆమెను బాగు చేయడం ఎలాగో చెప్పండి.

**- ఒక సోదరి, అనంతపురం**

**జవాబు:** అమ్మా, మీ అక్క భ్రమలు, భ్రాంతులకు గురవుతున్నదని చెప్పక తప్పదు. కొంత మందిని ఇలాంటి సమస్యలు వెంటాడుతుంటాయి. ఈ సమస్యలను మానసిక రుగ్మతగానే చూడాలి. కొన్ని తీవ్రమైన రుగ్మతలు ఉన్నవారిలోను ఈ లక్షణాలు కనిపిస్తుంటాయి. సాధారణంగా స్కిజోఫ్రినియా, బైపోలార్ డిజార్డర్, బార్డర్‌లైన్ డిజార్డర్, పర్సనాలిటీ డిజార్డర్, పోస్ట్ ట్రామాటిక్ డిజార్డర్‌తో బాధపడేవారిలో ఇలాంటి భ్రమలు, భ్రాంతులు కలుగుతుంటాయి. ఎవరికీ వినిపించని మాటలు వారికి వినిపించడం, కనిపించనివి కనిపించడం, వాసన, రుచి అనిపించడం లాంటివి జరుగుతుంటాయి. కొందరికి ఆత్మలు, దేవుళ్ల కనిపిస్తుంటారు, మాట్లాడుతుంటారు. పై రుగ్మతలతో పాటు తాగుబోతులు, మాదకద్రవ్యాల వ్యసనపరుల్లోను భ్రమలు, భ్రాంతులు తలెత్తుతుంటాయి. అలాగే తీవ్రమైన మానసిక వ్యాకులత, ఆందోళన, ఒత్తిడి, డిప్రెషన్‌కు గురైన సందర్భంలోను భ్రమలు కలుగుతుంటాయి. వృద్ధాప్యంలో ఎదురయ్యే అల్జీమర్స్, పార్కిన్‌సన్స్ లాంటి రుగ్మతల వల్ల కూడా కొందరు భ్రమలకు గురవుతుంటారు. ఇవన్నీ అవగాహన కోసం చెపుతున్నాను తప్ప ఇవన్నీ మీ అక్కకు ఉన్నాయని కాదు. మీ అక్క పరిస్థితి విశ్లేషిస్తే ఆమె తీవ్రమైన ఒత్తిడికి గురై నిద్రలేమితో బాధపడి, డిప్రెషన్‌కు గురవుతున్నట్టు



బావించాలి. అప్పులు ఎక్కువ కావడం, నగలు అమ్మి అప్పులు కట్టవలసి రావడం, మీ బావకు కరోనా సోకడం వల్ల ఆమె తీవ్రంగా కలత చెంది ఉంటుంది. అయితే సైకియాట్రిస్టు పర్యవేక్షణలో పూర్తి స్థాయి పరీక్షలు చేస్తే తప్ప సమస్య పట్ల స్పష్టత రాదు. కాబట్టి వెంటనే మానసిక వైద్యుణ్ణి కలసి చికిత్స చేయించడం మంచిది. కాగా కుటుంబ సభ్యులు విసుక్కోకుండా ఆమె సమస్యను అర్థం చేసుకుని సహించాలి. సహనంతో ఆమెను మార్చడానికి ప్రయత్నించాలి. ఆమె చెప్పేవన్నీ ఓపిగ్గా విని, సున్నితంగా వివరించడం మంచిది. అలాగే అలాంటి సమస్యలు ఉన్నవారితో కలసి చర్చించే విధంగా అవకాశం కల్పించాలి. దీనివల్ల ఆమెకు సమస్య అర్థం అవడమే కాకుండా ధైర్యం, ఆత్మవిశ్వాసం కలుగుతుంది. వీలైనంతవరకు ఆమెతో సరదాగా ఉండటం, సంతోషం కలిగించడానికి ప్రయత్నించండి. దీనితోపాటు రోజూ చక్కని వ్యాయామాలు, యోగ, ధ్యానం చేయించడం ఉపయుక్తంగా ఉంటుంది. శరీరం అలసటకు గురైతే నిద్ర బాగా పడుతుంది. నిద్ర కూడా ఔషధంలా పని చేస్తుంది, ఒత్తిడి తగ్గడానికి ఉపకరిస్తుంది. దీంతోపాటు ఆమెకు మంచి వ్యాపకం, అభిరుచులను అలవర్చండి. చిన్న చిన్న లక్ష్యాలను ఏర్పరచి వాటిపై దృష్టి పెట్టేలా చూడండి. వీలైతే సైకియాట్రిస్టు చికిత్సతో పాటు సైకాలజిస్టు ద్వారా కౌన్సెలింగ్ చేయించండి. అన్ని జాగ్రత్తలు తీసుకుంటే ఆమెలో తప్పకుండా ఆశించిన మార్పు వస్తుంది. ❐

వ్యధ

# ముత్యాల ముగ్గు



దొంతోజు సూర్యకుమారి
వేగేశ్వరపురం
తూర్పు గోదావరి



19 చుక్కలు
మధ్య చుక్కలు
7 వచ్చేవరకు

22 చుక్కలు 22 వరుసలు
సరి చుక్కలు



టి.యమ్.దమయంతి. సనత్‌నగర్

## ముగ్గులకు ఆహ్వానం

మా చిరునామా: ఎడిటర్,
వార్త (చెలిడెస్క్), 396, డిబిఆర్
మిల్స్‌రోడ్, లోయర్‌ట్యాంక్‌బండ్
, హైదరాబాద్- 500080.
మెయిల్: cheli@vaartha.com

## మ్యాచ్ మధ్యలో లైటర్ కావాలన్న లబుషేన్



**సిడ్నీ:** ఆస్ట్రేలియా దక్షిణాఫ్రికా జట్లమధ్య సిడ్నీవేదికగా జరుగుతున్న మూడో టెస్ట్ తొలిరోజు ఆసక్తికరమైన సన్నివేశం కనిపించింది. ప్రపంచనంబర్‌వన్ టెస్ట్‌ప్లేయర్ మార్నస్ లబుషేన్ సిగరెట్ లైటర్ కావాలంటూ డ్రెస్సింగ్‌రూమ్‌వైపు సైగచేసాడు. ఊహించని ఈ హఠాత్పరిణామంతో మైదానంలో ఉన్నవారితోసహా వ్యాఖ్యాతలు సైతం విస్తుపోయారు. ఎందుకు లైటర్ అడుగుతున్నాడో తెలియక ఆసీస్ డ్రెస్సింగ్‌రూమ్‌లో ఉన్నవారు కాసేపు తలలు పట్టుకున్నారు. కామెంటేటర్ ఇషాగుహా అయితే లబుషేన్ సిగరెట్ కాల్చాలని అనుకుంటున్నాడేమో అంటూ సహచరులతో చర్చించాడు. మయొత్తానికి లబుషేన్ చేసిన ఈసంజ్ఞ తొలిరోజు ఆటకు హైలైట్‌గా నిలిచింది. అప్పటికే చాలాసేపు హెల్మెట్‌తో సమస్యగా ఉన్న లబుషేన్ పలుసార్లు తీస్తూ వేసుకున్న లబుషేన్ దాన్ని రిపేర్‌చేసేందుకుగాను సిగరెట్‌లైటర్ తేవాలని డ్రెస్సింగ్‌రూమ్‌కు మెసేజ్‌చేసాడు. లబుషేన్ సైగచేసిన తర్వాత డ్రెస్సింగ్‌రూమ్ సిబ్బందికి అతనెందుకు లైటర్ అడుగుతున్నాడో అర్థంకాలేదు. కాసేపటికి సమాచారం తెలిసి వారు లైటర్‌ను తీసుకెళ్లి లబుషేన్ సమస్య పరిష్కరించారు. ఈలైటర్‌తో లబుషేన్ హెల్మట్ లోపలిభాగంలో కాలుస్తూ రిపేర్‌చేసాడు.



# శ్రీలంకతో భారత్ అమీతుమీ!

### నేడు పుణేలో రెండో టి20

**ముంబయి:** కొత్త ఏడాదిని థ్రిల్లింగ్ విక్టరీతో ప్రారంభించిన టీమిండియా మరో ఆసక్తికరపోరుకు సిద్ధంగా ఉంది. ఎలంకతోమూడు టి20ల సిరీస్‌లోభాగంగా గురువారం పుణె వేదికగా జరిగే రెండో టి20లో అమీ తుమీ తేల్చుకోనుంది. తొలిమ్యాచ్‌విజయంతో ఉత్సాహంగా ఉన్న టీమిండియా అదేజోరులో రెండో టి20ని కూడా గెలిచి మరో మ్యాచ్ మిగిలిఉండగానే 2:0తో సిరీస్ కైవసంచేసుకోవాలనుకుంటున్నది. తద్వారా మూడో టి20ని ప్రయోగాలకు వాడుకోవచ్చని, బెంచ్‌బలాన్ని పరీక్షించుకోవచ్చని భావిస్తోంది. గెలవాల్సిన మ్యాచ్‌లో ఓడిన శ్రీలంకజట్టు రెండో టి20 గెలుపే లక్ష్యంగా బరిలోకి వస్తోంది. సిరీస్‌రేసులో రెండో మ్యాచ్ గెలిచి నిలవాలన్న పట్టుదలతో ఉంది. తొలిమ్యాచ్‌లో అనూహ్యకాంబినేషన్‌తో దిగిన టీమిండియా ఆశించిన ఫలితాన్ని రాబట్టింది. టీమ్‌కాంబినేషన్‌లో పెద్దగా మార్పులు లేకుండానే బరిలోకి దిగే అవకాశం ఉంది. పూణె పిచ్‌స్లోగా ఉన్న నేపథ్యంలో టీమిండియా స్పెషలిస్ట్ స్పిన్నర్‌తో బరిలోకి దిగాల్సిన అవసరం ఉంది. దీపక్‌హుటా, అక్షర్‌పటేల్, యుజ్వేంద్ర చాహల్‌రూపంలోముగ్గురు స్పిన్నర్లున్నా నాలుగో స్పిన్నర్‌గా కుల్దీప్‌యాదవ్ లేదా వాషింగ్టన్ సుందర్‌ను తీసుకునే అవకాశం ఉంది. అదే జరిగితే హర్షల్ పటేల్ బెంచ్‌కు పరిమితం కానున్నాడు. ముగ్గురు స్పిన్నర్లతో సరిపెట్టుకుంటామని భావిస్తే మాత్రం టీమ్ కాంబినేషన్‌లో ఎలాంటి మార్పు ఉండదు. పిచ్‌కండిషన్స్ బట్టి తుదిజట్టును ఎంపికచేస్తారు. ఇక స్టార్ బ్యాటర్ సంజుశాంసన్ రెండో టి20 ఆడటంపై సందేహాలే. మోకాలి గాయంతో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. తొలిటి20లో క్యాచ్ అందుకునేందుకు డైవ్‌చేసినపుడు సంజు మోకాలికి గాయం అయింది. ప్రస్తుతంముంబయిలోనే ఉన్న ఆతడు వైద్యపరీక్షల్లో ఉన్నాడు. సంజూ దూరమైతే రాహుల్‌త్రిపాఠికి ఛాన్స్‌వస్తుంది. లేదంటే సుందర్ ఆడతాడు. ఓపెనర్లుగా ఇషాన్‌కిషన్, శుభమన్‌గిల్‌లు కొనసాగుతారు. ఫస్ట్‌డౌన్‌లో సూర్యకుమార్‌యాదవ్ బరిలోకి వస్తాడు. నాలుగోస్థానంలో సంజూశాంసన్, ఐదోస్థానంలో హార్ధిక్‌పాండ్యా, ఆరోస్థానంలో దీపక్‌హుడా బరిలోకి దిగనున్నాడు. దీపక్ హుడా తొలిమ్యాచ్‌లో దుమ్ములేపాడు. ఇక జట్టులో పేసర్లుగా శివమ్‌మావి, ఉమ్రాన్ మాల్లిక్‌లుంటారు.ఇక తుదిజట్టులో ఇషాన్‌కిషన్, శుభమన్‌గిల్ సూర్యకుమార్ యాదవ్, సంజూ శాంసన్/ రాహుల్ త్రిపాఠి, హార్ధిక్ పాండ్య దీపక్‌హుడా, అక్షర్‌పటేల్, అర్ష్‌దీప్‌సింగ్, ఉమ్రాన్ మాలిక్, హర్షల్ పటేల్/ కుల్దీప్ యాదవ్/ వాషింగ్టన్ సుందర్, శివంమావిలు ఉంటారని అంచనా.

## వైడ్ ఇవ్వలేదని అంపైర్‌పై తిట్లపురాణం!

**ముంబై:** శ్రీలంకతో జరిగే తొలి టి20లో మ్యాచ్ విన్నింగ్ పర్‌ఫార్మింగ్‌చేసిన టీమిండియా ఆల్‌రౌండర్ దీపక్ హుడాపై నెటిజన్లు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నారు. ఈ మ్యాచ్‌లో సహనం కోల్పోయిన దీపక్‌హుడా అంపైర్‌పై నోరుపారేసుకున్నాడు. అసభ్యపదజాలం ఉపయోగించాడు. దీనికి సంబంధించిన విడియోనెట్టింటవైరల్‌కాగా దీపక్‌పై నెటిజన్లు మండిపడుతున్నారు. అంపైర్లను గౌరవించడంనేర్చుకోవాలని హితవు చెపుతున్నారు. అంపైర్ల తప్పిదంతో సహనం కోల్పోవడం సహజమే అయినా అసభ్యపదజాలం ఉపయోగించడం సరికాదని క్రికెట్‌మ్యాచ్‌లను కోట్లమంది వీక్షిస్తారన్న ఇంగితం ఉండాలని మండిపడుతున్నారు. భారత్ ఇన్నింగ్‌స 18వ ఓవర్‌లో ఈఘటన జరిగింది. కసున్‌రజితా వేసిన ఈ ఓవర్‌ఐదో బంతిని ఔట్‌సైడ్ ఆఫ్ స్టంప్ దిశగా వేయగా వైడ్‌గా వెళ్లింది. అయితే దీపక్‌హుడా ఆఫ్‌స్టంప్‌వైపు కదలడంతో అంపైర్ అనంతపద్మనాభన్ వైడ్ ఇవ్వలేదు. దీనితో అసహనంతో దీపక్ హుడా నీ అక్క..అంటూ హిందీలో రాయలేని బూతుపదం ఉపయోగించాడు. ఇదికాస్తా స్టంప్‌మైక్‌లో రికార్డయింది. తర్వాత బంతిని సింగిల్‌తీసిన దీపక్‌హుడా వైడ్‌కోసం అంపైర్‌తో వాగ్వాదానికి కూడా దిగాడు.





## బాబానీమ్‌కరోలి ఆశీస్సులుపొందిన కోహ్లీ కపుల్!

**ముంబయి:** టీమిండియా స్టార్‌క్రికెటర్ విరాట్‌కోహ్లీ దంపతులు బృందావనంలోని బాబానీమ్ కరోలి ఆశ్రమాన్ని సందర్శించారు. బుధవారం ఆశ్రమంలోని బాబా నీమ్‌కరోలి సమాధిస్థల్‌ను దర్శించిన కోహ్లీ, అనుష్కలు బాబా ఆసీస్సులుపొందారు. ఎంతోపేరొందినీ ఆశ్రమానికి పెద్దసంఖ్యలోజనం వస్తారు. ఉత్తరప్రదేశ్‌లోని బృందావనంలో ఉన్న ఈ ఆలయాన్ని 1967లో ప్రారంబించారు. ఆశ్రమంలోనే నీమ్‌కరోలిబాబా మహాసమాధి మందిర్‌ను నిర్మించారు. ఇక్కడ సీతారామ లక్ష్మణ, హనుమాన్ మందిరంతోపాటు రూమ్‌లను సైతం నిర్మించారు. యుపిలోని ఫిరోజాబాస్‌లోని అక్బర్‌పూర్‌లో ఒక బ్రాహ్మణకుటుంబంలో కరోలిజన్మించారు. ఇక కోహ్లీపరంగాచూసేన టి20 ప్రపంచకప్ ఆడిన తర్వాత భారత్ తిరిగొచ్చిన విరాట్ న్యూఇయర్ సెలబ్రేట్‌కోసం భార్య అనుష్కతోకలిసియుఎఇ వెళ్లాడు.అక్కడినుంచి రాగానే కోహ్లీ దంపతులు బృందావనం వెళ్లి బాబా నీమ్‌కరోలి ఆశ్రమాన్ని సందర్శించారు. విరాట్ దంపతులు బాబా నీమ్‌కరోలి అనుచరులు. వీరిద్దరూ 2022 నవంబరులో ఉత్తరాఖండ్‌లోని ఆయన ఆశ్రమాన్ని కూడా సందర్శించారు. ఆశ్రమంలో ఆలివ్‌జాకెట్, బ్లాక్‌టీషర్ట్‌తో విరాట్, బ్లాక్‌క్యాప్ ధరించగా బ్లాక్‌స్వెట్టర్‌తో అనుష్కశర్మ మాస్క్‌తో తనముఖాన్ని కవర్‌చేసింది. వీరిద్దరిఫోటోలు ఇపుడు నెట్టింట వైరల్ అయ్యాయి.




## బుల్లెట్‌వేగంతో ఉమ్రాన్‌మాలిక్ బౌలింగ్

### శ్రీలంక కెప్టెన్‌ను ఔట్‌చేసిన కాశ్మీరీ పేసర్

**వాంఖడే:** ముంబయిలోని వాంఖడే స్టేడియంలో శ్రీలంకతో జరిగిన తొలివన్డేలో భారత్‌రెండుపరుగులతేడాతో గెలిచిన సంగతి తెలిసిందే. కీలకదశలో లంక కెప్టెన్ షనక వికెట్‌తీసిన ఉమ్రాన్‌మాలిక్ మ్యాచ్‌ను మలుపు తిప్పాడు. షనకనౌట్‌చేసిన బంతిని ఉమ్రాన్ గంటకు 155 కిలోమీటర్ల వేగంతో సంధించాడు. భారత బౌలర్ విసిరిన ఫాస్ట్ బాల్ రికార్డులు నమోదుచేసింది. అంతకుముందు ఈరికార్డు జస్‌ప్రీత్ బుమ్రా పేరిట ఉంది. 153.36 కిలోమీటర్ల వేగంతో బుమ్రా సంధించాడు. ఇన్నింగ్స్ 17వ ఓవర్ బౌలింగ్‌చేసిన ఉమ్రాన్ మాలిక్ బుల్లెట్ లాంటి బంతితో షనకనుపెవిలియన్‌చేర్చాడు. బౌండరీకోసం యత్నించిన షనక ఎక్స్‌ట్రాకవర్‌లో ఉన్న చాహల్‌కు క్యాచ్‌ఇచ్చి ఔట్ అయ్యాడు. షనకను ఔట్‌చేసిన బంతిని ఉమ్రాన్ మాలిక్ గంటకు 155 కిలోమీటర్ల వేగంతో బౌలింగ్‌చేసాడు. 2018:19లో జరిగిన బోర్డర్‌గవాస్కర్‌ట్రోఫీలో అడిలైడ్ వేదికగా జరిగిన తొలిటెస్టులో బుమ్రా గంటకు 153.36 కిలోమీటర్లవేగంతో బంతిని విసిరాడు. తర్వాతస్థానంలో మహ్మద్‌షమీ 153.3 కిలోమీటర్లవేగంతో సంధిస్తే నవదీప్‌సైనీ 152.85 కిలోమీటర్లవేగంతో బంతులు సంధించారు. ఈ మ్యాచ్‌లో దసున్‌షనకను ఔట్‌చేయడంద్వారా మాలిక్ మ్యాచ్‌ను మలుపుతిప్పాడు. ఈమ్యాచ్‌లో ఉమ్రాన్ నాలుగు ఓవర్లలో 27 పరుగులిచ్చి రెండు వికెట్లుతీయగా అంతర్జాతీయ టి20ల్లోకి ఎంట్రీ ఇచ్చిన శివమ్‌మావి నాలుగు వికెట్లుతీసి అందరినీ ఆకట్టుకున్నాడు.

## ఐపిఎల్‌కంటే వన్డే వరల్డ్‌టోర్నీ ముఖ్యం

### మాజీ క్రికెటర్ గౌతమ్ గంభీర్

**న్యూఢిల్లీ:** ఐపిఎల్ 2023సీజన్‌కంటే వన్డేప్రపంచకప్‌కే ప్రాధాన్యతనివ్వాలని టీమిండియా మాజీఓపెనర్ గౌతమ్ గంభీర్ అనానడు. ఐపిఎల్ కంటే ప్రపంచకప్ గెలవడం ముఖ్యమన్నాడు. ఈ ఏడాది భారత్ వేదికగా జరిగే వన్డేప్రపంచకప్‌కోసం టీమిండియా పకడ్బందీగా సిద్ధంకావాలనిసూచించాడు. అవసరమైతే ఈ మెగా టోర్నీకోసం ఐపిఎల్ 2023సీజన్ ఆడకుండా ఆటగాళ్లను పక్కనపెట్టాలనికూడా తెలిపాడు. సుమారు రెండున్నరనెలలపాటు ఐపిఎల్‌జరుగుతుందని, ఆటగాళ్లపై పని ఒత్తిడిభారం కాకుండా బిసిసిఐ ప్రణాళికలు వేయాలనిగంభీర్‌సూచించాడు. అందుకోసం ఫ్రాంచైజీలతో సంప్రదింపులు జరపాలని కోరాడు. ప్రపంచకప్‌కోసం కీలక ఆటగాళ్లను ఐపిఎల్‌లో ఆడించకపోయినా ఫ్రాంచైజీలు బాధపడకూడదని చెప్పాడు. ప్రపంచకప్ కంటే ఏదీ ముఖ్యమైందికాదని సూచించాడు. ఐసిసి వన్డేప్రపంచకప్ 2023ను దృష్టిలోపెట్టుకుని భారత భవిష్యత్తుపర్యటనల ప్రణాళిక ఉంది. ఐపిఎల్ 2023 సీజన్‌లో పాల్గొనే టాప్ ఆటగాళ్ల ఫిట్‌నెస్ ఫామ్‌పై ఎప్పటికప్పుడు ఫ్రాంచైజీలతో కలిసి ఎన్‌సిఎ పర్యవేక్షించాలనిసూచించాడు. 2023 ప్రధాన లక్ష్యం వన్డే ప్రపంచకప్ టోర్నీయే కావాలని అన్నాడు. పెద్దప్లేయర్ ఐపిఎల్ మిస్ అయినా పెద్దనష్టమేం లేదన్నాడు. ఐపిఎల్‌ప్రతి ఏడాద ఇజరుగుతుందని వరల్డ్‌కప్ నాలుగేళ్లకోసారి మాత్రమే వస్తుందని, తనవరకూ తాను ఐపిఎల్ నెగ్గడం కంటే ప్రపంచకప్ సాధించడమే ముఖ్యమని గంభీర్ స్పష్టంచేసాడు.

# లాభాల్లో ప్రభుత్వ రంగ సంస్థలు

**న్యూఢిల్లీ, జనవరి 4:** ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం గడచిన ఆర్థిక సంవత్స రంలో (2021-22) 51శాతం పెరిగి రూ.2.49 లక్షల కోట్లుగా ఉంది. ఒఎన్‌జిసి,ఇండియన్‌ఆయిల్, పవర్‌గ్రిడ్, ఎన్‌టిపిసి, సెయిల్ అత్యధిక లాభాలను తెచ్చి పెడు తున్నా యి. 2020-21లో ప్రభుత్వ రంగ సంస్థల నికర లాభం రూ.1.65 లక్షల కోట్లుగా ఉంది. ఇక నష్టాలతో నడుస్తున్న ప్రభుత్వ రంగ సంస్థల నష్టం అంతకుముందు ఆర్థిక సంవ త్సరంలో ఉన్న రూ.23వేల కోట్ల నుంచి రూ.15వేల కోట్లకు తగ్గింది. అంటే నష్టాన్ని 38శాతం తగ్గించుకున్నట్లు తెలుస్తోం ది. బిఎస్‌ఎన్‌ఎల్, ఎంటిఎన్‌ఎల్, ఎయిర్ ఇండియా అస్సెట్ హోల్డింగ్స్, ఈస్టర్న్‌కోల్‌ఫీల్డ్స్ లిమిటెడ్, అలయన్స్ ఎయిర్ ఏవియేషన్ ఎక్కువనష్టాలతో నడుస్తున్నాయి. ప్రభుత్వ రంగ సంస్థల స్థూల ఆదాయం 2021-22లో రూ.31.95 లక్షల కోట్లుగా ఉంది. ఇది అంతకుముందు ఆర్థికసంవత్సరంలో రూ.24.08 లక్షల కోట్లుగా ఉంది. అంటే యేడాదిలో 33శాతం వృద్ధి చెం దింది. ముఖ్యం గా పెట్రో లియం రిఫైనరీ మార్కెటింగ్, ట్రేడింగ్ అండ్ మార్కె టింగ్, పవర్ జనరేషన్ కంపెనీలే ఆదాయంలో 69శాతం వాటా సమకూరుస్తున్నాయి. దీంతో ప్రభుత్వానికి కూడా ఆదాయం సమకూరినట్లయింది. 2021-22 సంవత్సరానికి ప్రభు త్వ రంగ సంస్థలు ప్రకటించిన డివిడెండ్ రూ.1.15 లక్షల కోట్లుగా ఉంది. అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో డివిడెండ్ రూ.73 వేల కోట్లు గానే ఉంది. ఇక ప్రభుత్వరంగ సంస్థలు ఎక్సైజ్ డ్యూటీ, కస్టమ్ డ్యూటీ జిఎస్‌టి, కార్పొరేట్ పన్ను, కేంద్ర ప్రభుత్వ రుణాలపై వడ్డీ చెల్లింపులు, డివిడెండ్, ఇతర సుంకాల రూపంలో కేంద్ర ప్రభుత్వ ఖజానాకు 2021-22లో రూ.5.07 లక్షల కోట్ల భారీ ఆదాయాన్ని తెచ్చిపెట్టాయి. ఇది అంతకు ముందు ఆర్థిక సంవత్సరంలో రూ.4.97 లక్షల కోట్లుగా ఉంది.

## నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు

**ముంబై, జనవరి 4:** దేశీయ స్టాక్ మార్కెట్లు రెండు రోజుల లాభాలకు బ్రేక్ పడింది. బుధవారం నష్టాల్లో ముగిసాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల సంకేతాలు సూచీలను కలవరపెట్టాయి. అమెరికా ఫెడరల్ రిజర్వ్ డిసెంబరు సమావేశ మినిట్స్ బుధవారం రాత్రి వెలువడనున్న నేపథ్యంలో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. సెన్సెక్స్ చివరికి 636.75 పాయింట్లు క్షీణించి 60,657.45 పాయింట్ల వద్ద నిలిచింది. నిఫ్టీ కూడా 189.60 పాయింట్లు నష్టపోయి 18,042.95 పాయింట్ల వద్ద నిలిచింది. మారుతీ సుజుకీ, టిసిఎస్ ఈ రెండు షేర్లు మాత్రమే లాభపడ్డాయి. టాటా



స్టీల్, టాటా మోటార్స్, విప్రో, పవర్‌గ్రిడ్ కార్పొరేషన్, ఇన్ఫోసిస్, హెచ్‌డిఎఫ్‌సి బ్యాంకు, రిలయన్స్, హెచ్‌డిఎఫ్‌సి, ఇండస్ ఇండ్ బ్యాంకు, ఐటిసి, నెస్లే ఇండియా, భారతీ ఎయిర్‌టెల్ వంటి షేర్లు నష్టాల్లో ముగిసాయి. డాలరుతో మారకంలో రూపాయి విలువ రూ.82.78 వద్ద నిలిచింది. రేడియంట్ క్యాష్ మేనేజ్‌మెంట్ సర్వీసెస్ షేర్లు బుధవారం మార్కెట్లో లిస్టయ్యాయి. ఇష్యూ ధర 94రూపాయలతో పోలిస్తే షేరు 10శాతం పెరిగి 103 రూపాయల వద్ద నమోదైంది. ఢిఫెన్స్ కంపెనీ అపోలో మైక్రోసిస్టమ్స్ షేరు గత ఆరు నెలల్లో 161 శాతం లాభాలను అందించింది. బుధవారం ఇంట్రాడేలో 5శాతం పెరిగింది. చివరికి 3.46 శాతం లాభపడి రూ.317.30 వద్ద నిలిచింది. టివిఎస్ ఎలక్ట్రానిక్స్ షేర్లు 20శాతం పెరిగి 352.35 రూపాయల వద్ద అప్పర్‌సర్క్యూట్‌కి చేరింది.

## కొత్త యేడాదిలో అంబానీ ఫస్ట్ డీల్..


**ముంబై, జనవరి 4:** ప్రపంచ కుబేరుల్లో ఒకరిగా కొనసాగుతూ వస్తున్న ముఖేష్ అంబానీ కొత్త యేడాదిలో నయా డీల్‌కు తెర తీశారు. ఈయనకు చెందిన రిలయన్స్ రిటైల్ ముఖ్యమైన ప్రకటన చేసింది. రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ కంపెనీ గుజరాత్‌కు చెందిన సోస్యో హుజూరి బేవరేజెస్‌లో 50శాతం వాటాను కొనుగోలు చేస్తున్నట్లు ప్రకటించింది. ఇది కూల్ డ్రింక్స్ తయారు చేసే కంపెనీలు. సోస్యో బ్రాండ్ కింద కూల్ డ్రింక్స్ తయారు చేసి విక్రయిస్తోంది. ఇప్పుడు రిల యన్స్ రిటైల్‌కు చెందిన రిలయన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్ ఈ బ్రాండ్‌ను సొంతం చేసుకుంది. కొత్త డీల్ ప్రకారం చూస్తే, సోస్యో హజూరి బేవరేజెస్‌లో అంబానీలకు 50శాతం వాటా, మిగిలిన సగం వాటా హజూరి కుటుం బానికి ఉంటుంది. సోస్యో హజూరి బేవరేజెస్ కంపెనీ 100 యేళ్ల నుంచి కార్యకలాపాలు నిర్వహిస్తూ రావడం విశేషం. భారత స్వాతంత్ర్య పోరాటంలో స్వదేశీ ఉద్య మం ఉత్పత్తి సోస్యోను 1923ఓ అబ్బాస్ అబ్దుల్ రహీం హజూరి స్థాపించారు. దేశీయ సాఫ్ట్ డ్రింక్స్ మార్కెట్లో కార్యకలాపాలు అందిస్తున్న ప్రముఖ కంపెనీల్లో సోస్యో హజూరి బేవరేజెస్ కూడా ఒకటిగా కొనసాగుతోంది. రిలయన్స్ రిటైల్ తాజా జాయింట్ వెంచర్‌తో బేవరేజెస్ విభాగంలో తన స్థానాన్ని మరింత బలోపేతం చేసుకో నుంది.




రిలయన్స్ రిటైల్ ఇప్పటికే చంపా బ్రాండ్‌ను కూడా కొనుగోలు చేసిన విషయం విదితమే. సోస్యో ఫార్ములేషన్ అనుభవంతో కస్టమర్లకు ఇంకా వినూత్న మైన ప్రొడక్టులను కూడా అందుబాటులోకి తెచ్చే అవకా శం ఉంటుంది. ఆర్‌ఆర్‌వి ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఇషా అంబానీ మాట్లాడు తూ, వంద యేళ్ల నాటి చరిత్ర కలిగిన స్వదేశీ బేవరేజెస్ బ్రాండ్ సోస్యోను తమ కన్స్యూమర్ బ్రాండ్ పోర్ట్‌ఫోలియోలోకి ఆహ్వానిస్తున్నామ న్నారు. తమ బల మైన నెట్‌వర్క్, పరిజ్ఞానం, వినియోగదారులవల్ల సోస్యో బ్రాండ్ ఎదుగుదలకు మరింత దోహదపడతామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే రిల యన్స్ కన్స్యూమర్ ప్రొడక్ట్స్‌తో భాగస్వామ్యం కుదుర్చు కోవడం ఆనందంగా ఉందని సోస్యో హజూరి బేవరేజెస్ చైర్మన్ అబ్బాస్ హజూరి తెలిపారు. తమకు బలమైన, సుముఖమైన భాగస్వామి లభించిందని, దీనివల్ల సోస్యో వేగంగా అభివృద్ధి చెందుతుందని విశ్వాసం వ్యక్తంచేశారు.

## 'బికె మోడీ' రియాల్టీలో వేల కోట్ల పెట్టుబడులు

**న్యూఢిల్లీ, జనవరి 4:** రానున్న ఐదేళ్లలో దేశీయంగా రియాల్టీ, వెల్‌నెస్ విభాగాలలో కార్యకలాపాల విస్తరణపై దృష్టిపెట్టినట్లు బికె మోడీ గ్రూప్ తాజాగా పేర్కొంది. భారీ వృద్ధి అవకాశాలున్న ఈ రెండు రంగాలలో బిలియన్ డాలర్లు ఇన్వెస్ట్ చేసే ప్రణాళికల్లో ఉన్నట్లు వెల్లడించింది. రియాల్టీ, వెల్‌నెస్ విభాగాలలో కొత్త టెక్నాలజీలకు వీలున్నట్లు గ్రూప్ వ్యవస్థాపకులు బికె మోడీ ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ప్రతిపాదిత ప్రాజెక్టులలో విదేశీ ఇన్వెస్టర్లను భాగస్వాములు చేయనున్నట్లు తెలియచేశారు. ఒక డెవలపర్‌తో కలిసి ఇప్పటికే ముంబైలో వాణిజ్య రియాల్టీ ప్రాజెక్టు నిర్మాణాన్ని ప్రారంభించినట్లు వెల్లడించారు. ప్రస్తుతం ఈ బిజినెస్‌ను మరింత విస్తరించాలని ఆశిస్తున్నట్లు చెప్పారు. ప్రైవేట్ స్మార్ట్ సిటీ ఆలోచనపై స్పందిస్తూ యుపిలోని రామ్‌పూర్‌లో మిక్స్‌డ్ వినియోగానికి వీలైన ప్రాజెక్టును అభివృద్ధి చేయనున్నట్లు మోడీ తెలియచేశారు.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.